24-05Pg1exHMNWJQE 1 ONG_24-05Pg1exHMNWJQE.qxd 24/May/26 12:00 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఒంగోలు : fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

24-5-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 113 పేజీలు: 12 వెల: 8.00

ఇరాన్‌పై మళ్లీ అమెరికా దాడి! 9లో

నల్లకోటు న్యాయవాదుల్లో 40% నకిలీలే!

గొడ్డలి పార్టీ డ్రామాలు చెల్లవు

కోడికత్తి, గులకరాయితో ప్రజలను మోసం చేయలేరు..

వివేకా హత్యలో లబ్ధిదారు ఎవరో ప్రజలకు తెలుసు

దళిత డ్రైవర్‌ను హత్య చేసిన నిందితునికి వైకాపా రక్షణ

మాజీ సిఎం జగన్‌పై సిఎం చంద్రబాబు నిశిత వ్యాఖ్యలు



శనివారం 14 కండ్రిగ సభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

చిత్తూరు, మే 23 ప్రభాతవార్త: రాష్ట్రంను అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు తీసుకెళ్తుండటంతో గొడ్డలి పార్టీ ఫ్రస్టేషన్‌తో తట్టుకోలేక పోతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. చిత్తూరు జిల్లా యాదమరి మండలం 14 కండ్రిగ గ్రామ సమీపంలో శనివారం జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గొడ్డలి పార్టీనే అని వాఖ్యలు చేశారు. రాష్ట్రంను ఐదేళ్ళ పాటు పరిపాలించిన వైకాపా పార్టీ అకృత్యాలను వివరిస్తూ అదే గొడ్డలి పార్టీ నైజం అని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నోరు తెరిస్తే అపద్దాలు చెప్తున్నాడని, రెండు రోజుల క్రితం మీడియా ముందు వచ్చిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాయ నాటకాలు వేసి వెళ్ళారని ఆరోపించారు. తాను 48 సంవత్సరాలుగా రాజకీయాల్లో వున్నానని, తనపై నక్సలైట్లు తిరుపతి వద్ద 23 క్లైమోర్ మైన్స్ పెట్టి దాడి చేశారని, వెంకటేశ్వరస్వామి తనకు పునర్జన్మ ఇచ్చారన్నారు. ప్రజాస్వామ్యంలో గొడ్డలి పార్టీలకు చోటు లేదని, సమాజానికి గొడ్డలి పార్టీ హానికరం అన్నారు. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్ అంటూ సిఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరిగిన వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు సంబంధించి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాటకాలు ఆడుతున్నారని, ఈ హత్యకు సంబంధించి అంతిమ లబ్దిదారులు ఎవరనే విషయం అందరికి తెలు సునన్నారు. వైఎస్ వివేకానందరెడ్డిని తాను హత్య చేసినట్లు ఇప్పుడు వచ్చి వైఎస్ జగన్ నంగనాచి మాటలు మాట్లా డుతున్నారని విమర్శించారు. అలాగే కోడికత్తి, గులకరాయి డ్రామాలు ఆడుతూ ప్రజలను మోసం చేసే ఎత్తుగడను వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అవలంభించారన్నారు. రాష్ట్రంలో వైకాపా అధికారంలో వున్న సమయంలో దళిత డ్రైవర్ సుబ్రమణ్యంను హత్య చేసి డోర్ డెలవరీ చేశారని, డ్రైవర్‌ను హత్య చేసిన నిందిదుడికి వైకాపా అండగా నిలిచిందన్నారు. అలాగే కరోనా సమయంలో మాస్క్ అడిగిన పాపానికి ఓ దళిత డాక్టర్‌పై దాడి చేసి ఆపై వైకాపా ప్రభుత్వం ఆ డాక్టర్‌ను వేధించి ప్రాణాలు తీసిందని ధ్వజమెత్తారు. మరోవైపు కుటుంబ బంధాలపై సైతం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గొడ్డలి వేటు వేశారని, తల్లికి, చెల్లికి ఆస్తి ఇవ్వకుండా వేధిస్తున్నారని, తల్లికి తిండి పెట్టని వాడు పిన్నమ్మకు బంగారు గాజులు ఇస్తాడంట! అని ఎద్దేవా చేశారు. తల్లి, చెల్లిని చూడని వారు ప్రజలను ఎలా చూస్తారో చెప్పాలని ఆయన ప్రజలను ప్రశ్నించారు. అలాగే హిందూ దేవాలయాలపై దాడులు, అపవిత్ర కార్యక్రమాలు చేపట్టి ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్నారు. మరోవైపు పోలవరం, అమరావతి, పెట్టుబడులు, అభివృద్ధిపై గొడ్డలి పార్టీ అసత్య ప్రచారాలు చేస్తోందని ధ్వజమెత్తారు. వైకాపా అధికారంలో వున్న సమయంలో రాష్ట్రంలో నడి రోడ్డుపై పలువురి పీకలు కోసి వైకాపా నాయకులు వారి రక్తదాహం తీర్చుకున్నారని ఆరోపించారు. మరోవైపు రాష్ట్రంలో గంజాయి బ్యాచ్‌ను ప్రోత్సహించి రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా లభ్యం అయ్యేలా చేశారని, జంతు రక్తంతో కటౌట్‌లకు అభిషేకాలు చేసి రప్పా.. రప్పా.. అంటూ రంకెలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. అలాగే వైకాపా నాయకులు కారు కింద సొంత పార్టీ కార్యకర్త సింగయ్యను తొక్కించారని, కడపలో వైఎస్ వివేకానందరెడ్డి హత్య వ్యవహారంలో కీలకమైన పెద్ద దస్తగిరిని హత్య చేశారని ఆరోపించారు. మరోవైపు కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి వైకాపా >>2

బిజెపికి రాజ్యసభ టిక్కెట్టు ఇవ్వలేం

తేల్చిచెప్పిన సిఎం చంద్రబాబు

విజయవాడ,మే 23,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీలో త్వరలో జరుగనున్న రాజ్యసభ స్థానాల ఎన్నికల్లో తమకు ఒక సీటు కేటాయించాలన్న బిజెపి అభ్యర్ధనకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నో చెప్పినట్లు సమాచారం. ఇప్పటికే బిజెపికి రాజ్యసభ సీటు కేటాయించిన క్రమంలో మళ్లీ సీటు ఆశించడం సరికాదని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారంటున్నారు. గత వైఎస్సార్సీపీ హయాంలో ఆ పార్టీ తరఫున రాజ్యసభకు ఎన్నికైన పిల్లి సుభాష్‌చంద్రబోస్, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పరిమళ్ నత్వానీతో పాటు, కూటమి అధికారంలోకి వచ్చాక టీడీపీ తరఫున రాజ్యసభకు వెళ్లిన సానా సతీశ్ పదవీ కాలం వచ్చే నెలలో ముగుస్తోంది. దాంతో శాసన సభలో మెజారిటీ దృష్ట్యా ఈ నాలుగు స్థానాలూ కూటమికే దక్కేఅవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. సీఎం చంద్రబాబు రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై ఇంకా పూర్తిస్థాయిలో దృష్టి సారించలేదు. మహానాడు పూర్తయ్యాక, >>2

మూడోసారి పెట్రో షాక్

పెట్రోలు 87 పైసలు, డీజిల్ 91 పైసలు పెంపు

పది రోజుల్లో దాదాపు రూ. 5 పెరిగిన ధర

ముంబయి,మే 23: సామాన్య, మధ్య తరగతి ప్రజలపై మరోసారి ఇంధన ధరల భారం పడింది. ప్రభుత్వ రంగ చమురు సంస్థలు ఇవాళ పెట్రోల్, డీజిల్ ధరలను మళ్లీ పెంచాయి. తాజా పెంపుతో పెట్రోల్‌పై లీటర్‌కు 87 పైసలు, డీజిల్‌పై 91 పైసలు పెరిగాయి. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ. 99.51కి చేరగా, డీజిల్ ధర రూ. 92.49కి చేరుకుంది. గత 10 రోజుల వ్యవధిలో ఇంధన ధరలను పెంచడం ఇది మూడోసారి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలకారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో పెరిగిన ముడిచమురు ధరల భారాన్ని చమురు కంపెనీలు దశలవారీగా వినియోగదారులకు బదిలీ చేస్తున్నాయి. ఇందులో భాగంగా ఈనెల 15న లీటరుకు ఏకంగా రూ. >>2

శనివారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో

కీలక చర్చలు

ప్రధాని మోడీతో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో భేటీ

ఇరాన్ సంక్షోభం ప్రత్యేక ప్రస్తావన

న్యూఢిల్లీ, మే 23: నాలుగు రోజుల భారత పర్యటనకు వచ్చిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో శనివారం ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. వాణిజ్య, భద్రత సహా కీలక రంగాలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ట్రంప్ తరఫున మోడీని వైట్‌హౌస్‌కు ఆహ్వానించారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక భారత్‌అమెరికా మధ్య వాణిజ్యం విషయంలో విభేదాలు తలెత్తిన విషయం >>2

గాలివాన బీభత్సం

విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో శనివారం సాయంత్రం తరువాత భారీ గాలివాన బీభత్సం సృష్టించింది. ఏపీలోని అనకాపల్లి, కాకినాడ, తెలంగాణలోని నాగర్‌కర్నూలు జిల్లాల్లో గాలితో కూడిన వర్షం అల్లకల్లోలం సృష్టించింది. గాలివాన బీభత్సం కారణంగా ఏపీలో ఇద్దరు, తెలంగాణలో ఒకరు మృత్యువాత పడ్డారు. పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి, పాయకరావుపేట మండలాల్లో దాదాపు అరగంట పాటు గాలి, వాన రావడంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. రమణయ్యపేట, ముకుందరాజుపేట, దోసల పాడు, చీడిక, జి.జగన్నాథపురం, గొడిచర్ల, డొంకాడ, చినదొడ్డిగల్లు, కాగిత జాతీయ, రహదారి వంటి >>2

వీచిన ఈదురు గాలులకు నారువ గ్రామంలో నేలకొరిగిన అరటి పంట

ఈదురు గాలులకు భారీగా పంటనష్టం

అరటి రైతులకు కోలుకోలేని దెబ్బ

రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), మే 23 ప్రభాతవార్త: అది నిన్నటి దాకా ఆ పచ్చని తోటలను చూసి మురిసిపోయిన కళ్లు.. చేతికందే పంటతో అప్పులు తీరిపోతాయని, ఇల్లు గడుస్తుందని ఆశపడ్డ గుండెలు. కానీ, ఆ ఆశలన్నీ ఒక్క రాత్రిలోనే గాల్లో కలిసిపోయాయి. ప్రకృతి కన్నెర్ర జేయడంతో రణస్థలం మండలం నారువ గ్రామంలోని అరటి రైతులు కోలుకోలేని ఆవేదనలో మునిగిపోయారు. శుక్రవారం రాత్రి ఒక్కసారిగా వీచిన ఈదురు గాలులు నారువ గ్రామ రైతుల పాలిట శాపంగా మారాయి. ఎంతో కష్టపడి, కంటికి రెప్పలా కాపాడుకుంటూ పెంచిన సుమారు 60 ఎకరాల అరటి తోటలు ఈ గాలుల ధాటికి పూర్తిగా నేలకొరిగాయి. పచ్చగా కళకళలాడాల్సిన తోటలన్నీ ఇప్పుడు విరిగిపడి స్మశానాన్ని తలపిస్తుంటే, ఆ దృశ్యాన్ని చూసి రైతులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. **ఒక్క రాత్రిలో అపార నష్టం:** ఈ ప్రకృతి వైపరీత్యం కారణంగా గ్రామానికి చెందిన నిద్రబంగి సూరిరెడ్డి, బోయి >>2

ప్రభుత్వ విప్‌కు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రాజీనామా

విజయవాడ,మే 23,ప్రభాతవార్తప్రతినిధి: వైఎస్ఆర్ కడప జిల్లా రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన ప్రభుత్వ విప్ పదవికి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి అందజేశారు. జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో శనివారం రైల్వే కోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తనపై వచ్చిన పలు ఆరోపణలు, నెలకొన్న వివాదాలపై వివరణ ఇచ్చారు. అనంతరం వ్యక్తిగత కారణాలతో విప్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు పవన్‌కు తెలిపారు. అవన్ని పరిష్కరించుకున్న తరువాత బాధ్యతాయుతమైన పదవులను ఇస్తే నిర్వహిస్తానని శ్రీధర్ తమ పార్టీ >>2

డబులింజన్ సర్కార్ వల్లే ఇబ్బడి ముబ్బడిగా ఉద్యోగాలు

ఎపికి ఎక్కువ నిధులు తేవడంలో సిఎం చంద్రబాబు సక్సెస్

రోజ్‌గార్ మేళాలో పాల్గొన్న కేంద్రమంత్రి బండి సంజయ్

ఇప్పటి దాకా 12లక్షల మంది నియామకాలు పూర్తి

శనివారం గుంతకల్లులో నూతనంగా ఎంపికైన ఉద్యోగులకు నియామక పత్రాలు పంపిణీ చేస్తున్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

అనంతపురం, మే 23, ప్రభాతవార్త బ్యూరో : దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెంతుతోందని, డబుల్ ఇంజన్ సర్కార్ లో కేంద్రం నుంచి నిధులు ఎక్కువ తీసుకురావడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సఫలీకృతులయ్యాడని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు మించి ఉద్యోగ కల్పనలో ముందుందని, వైరవిలకు, అవినీతికి ఆస్కారం కల్పించకుండా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ఉద్యోగులు ప్రజలకు జవాబుదారీగా ఉంటూ దేశ సేవకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా 47 ప్రాంతాల్లో ఒకేసారి రోజ్ గార్ మేళా కార్యక్రమం నిర్వహణతో 51,000 మందికి పైగా యువతకు నియమక పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహణలో భాగంగా శనివారం గుంతకల్లు రైల్వే ప్రభాత్ క్లబ్‌లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన యువతకు నియామక పత్రాల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా, ఎడిఆర్‌ఎం బి.ఎస్.శివప్రసాద్, డివిజనల్ పర్సనల్ అధికారి హెచ్.ఎల్.ఎన్ ప్రసాద్, తదితర రైల్వే ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోజ్‌గార్ మేళాలో ఉద్యోగ నియామక పత్రాలు పొందుతున్న పలువురు అభ్యర్థులను ఉద్దేశించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సందేశాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్, అధికారులు వర్చువల్‌గా వీక్షించారు.. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కల్పన మరియు రోజ్‌గార్ మేళా భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశంలోని నిరుద్యోగ యువతకు భరోసా కల్పిస్తూ చేపట్టిన అతిపెద్ద కార్యక్రమం 'రోజ్‌గార్ >>2

మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో అగ్నిప్రమాదం

కోట్లల్లో ఆస్తి నష్టం

ముంచంగిపుట్టు మే 23 ప్రభాతవార్త: మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో ప్రాజెక్టుకు కోట్లల్లో ఆస్తి నష్టం సంభవించింది. అందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఆంధ్ర ఒడిస్సా రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వ హిస్తున్న మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రంలో ఆరు జనరేటర్ల సహాయంతో 120 మెగా >>2

ఐక్య ఉద్యమాలతో ఫాసిస్ట్ శక్తుల కట్టడి

అభ్యుదయ రచనలతో ప్రజల్లో చైతన్యం

అరసం 23వ రాష్ట్ర మహాసభల్లో వక్తలు

తిరుపతి,మే 23ప్రభాతవార్తప్రతినిధి: ప్రగతిశీల శక్తులు, వామపక్ష వాదులు తమ ఎజెండాలను పక్కనపెట్టి ఐక్య ఉద్యమాలు నిర్మిస్తేనే దేశంలో ఫాసిస్ట్ శక్తులను కట్టడి చేయవచ్చునని ప్రజాస్వామ్య రచయితల వేదిక జాతీయ సమన్వయకర్త ఆచార్య కాత్యాయని విద్మహే పేర్కొన్నారు. అభ్యుదయ రచయితల సంఘం (అరసం) రాష్ట్ర 23వ మహాసభలు తిరుపతిలో శనివారం ప్రారంభమయ్యాయి. గంధమనేని శివయ్య కృష్ణారెడ్డి భవన్ లో ఉదయం అరసం జెండాను రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ పి సంజీవమ్మ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రారంభ సభలో డాక్టర్ కాత్యాయని విద్మహే మాట్లాడుతూ ఫాసిజానికి వ్యతిరేకంగా కమ్యూనిజం ను సుస్థిర పరచేందుకు అరసం ఏర్పడింది అన్నారు. నాటి నుండి రచయితలు చేసిన అనేక రచనలు సమాజం లో చైతన్యం తీసుకు వచ్చాయని అన్నారు. నేడు ప్రగతి శీల శక్తులు అనైక్యంగా ఉన్నాయని, ఫాసిస్టు శక్తులు మాత్రమే ఐక్యంగా ఉన్నాయని తెలిపారు. ఈ ధోరణి దేశానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. ప్రగతి శీల శక్తులకు ఎవరి ఎజెండాలు వారికి ఉన్నా, ఐక్య కార్యాచరణను బలంగా ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. అభ్యుదయ ఉద్యమాల్లో అస్తిత్వం ఉండడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని,

ఐక్య వామపక్ష ఉద్యమాలు బలపడితే దేశాన్ని కాపాడుకోవచ్చునని తెలిపారు. ప్రశ్నించే వారిపై అర్బన్ నక్సలైట్లు అని ముద్రవేసి, కేసులు పెట్టడాన్ని తప్పుపట్టారు. ఈ నేపథ్యంలో లౌకిక, ప్రజాస్వామ్య, వామ పక్ష వాదులు ఏక తాటి పైకి వచ్చి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సభాధ్యక్షుడు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శాస్త్రీయమైన భారతదేశం ఏర్పడుతుందని సంఘసంస్కరణ ఉద్యమం నిరూపించిందని అన్నారు. విచ్చలవిడి తనంతో అసమానతలు పెరిగి , దోపిడి దారులు ఎక్కువ అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ప్రజాస్వామ్యం అని, అధికారం లోకి వచ్చాక తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. మతాల పరంగా రచనలు చేసి సోషల్ మీడియాలో రెచ్చ గొడుతున్నారని విమర్శించారు. నేడు అరసం మహాసభల్లో కూడా రచయితల ఐక్యత అనివార్యం అని తీర్మానాలుచేయడం శుభ పరిణామమన్నారు. సమాజం >>2

ఎండ మంటలు

కృష్ణా జిల్లా కానుమోలు: 45.8°

అనకాపల్లి జిల్లా మాకవరపాలెం: 45.5°

విజయవాడ,మే 23,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుంది. రోజు, రోజుకు ఎండలు ముదురుతున్నాయి. ఇంచుమించు రాష్ట్రమంతటా ఒకే వాతావరణం కన్పడుతుంది. ఎండకు ప్రజలు బయటకు రాలేని పరిస్థితి. నిత్యజీవనం భాగంగా చిరు వ్యాపారాలు నిర్వహించే వారు ఎండలో అల్లాడుతున్నారు. ముఖాలకు ముసుగులు వేసుకుని, ఎండ వేడిమి తట్టుకునే చలువ కళ్ళాద్దాలు పెట్టుకుని బయటకు వస్తున్నారు. వడదెబ్బకు అనారోగ్యంతో ఉన్న వృద్దులు మృత్యువాత పడుతున్నారు. ఒకటి రెండు చోట్ల భవన నిర్మాణ, కార్మికులు, వాహనచోదకులు వడదెబ్బతో మరణించారు. నుడు ఒక్క రోజూ వివిధ జిల్లాల్లో ఆరుగురువడదెబ్బతో మృత్యువాత పడ్డారు. వడదెబ్బ మరణాలను అధికారికంగా ఎటువంటి నిర్ధారణ జరుగలేదు, ఇప్పటి గత నెల రోజులుగా వడదెబ్బకు సుమారు 400ల మంది మరణించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఇక శనివారం కృష్ణా జిల్లా కానుమోలు 45.8 డిగ్రీలు, అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో 45.5 డిగ్రీలు నమోదైందనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో 45.5, ఏలూరుజిల్లా కుక్కునూరు, పోలవరం జిల్లా కూనవరం, పల్నాడుజిల్లా శ్రీనగర్ 45, ఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడులో 44.6, తూర్పుగోదావరిజిల్లా చిట్యాలలో 44.3, విశాఖ జిల్లా రూరల్లో 42.8, అల్లూరిజిల్లా రామరాజుపాలెం, కాకినాడజిల్లా >>2

24-05pg2exHMNWJQE 2_24-05pg2exHMNWJQE.qxd 24/May/26 12:01 AM Page 1

శనివారం క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా విజయవాడలో స్వయంగా రోడ్లు ఊడుస్తున్న మంత్రి నారాయణ

మున్సిపాలిటీల్లో ఆపరేషన్ 'క్లీన్ స్వీప్'కు శ్రీకారం

పూర్తి స్థాయిలో పరిశుభ్రంగా మార్చడమే కార్యక్రమ లక్ష్యం..

పారిశుధ్య కార్మికులతో కలిసి రోడ్లు ఊడ్చిన మంత్రి నారాయణ

విజయవాడ,మే 23,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, డంప్‌యార్డ్ రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మున్సిపల్ వ్యవహారాల శాఖ నాలుగు వారాల ప్రత్యేక స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తోందని మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. విజయవాడ రైల్వేస్టేషన్ సమీపంలోని సాంబమూర్తి రోడ్డులో గల కూర్మయ్య బ్రిడ్జి వద్ద నిర్వహించిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రారంభ కార్యక్రమాన్ని మంత్రి పి. నారాయణ, స్థానిక శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కే. పట్టాభిరామ్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, విజయవాడ నగర పాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి.లక్ష్మీశ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ బి. అనిల్ కుమార్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, ఆపరేషన్ క్లీన్ స్వీప్ బ్రాండ్ అంబాసిడర్ డాక్టర్ జి.సమరం లతో కలిసి ప్రారంభించారు. ..ఈ సందర్భంగా పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ మాట్లాడుతూ.ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి వారంలో రోడ్లు, పబ్లిక్ ప్రదేశాల శుభ్రత చేపడతారన్నారు. రెండో వారంలో ప్రజల భాగస్వామ్యంతో కాలువల క్లీనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. మూడో వారంలో ఇళ్ళు, కమర్షియల్ సంస్థల వద్ద చెత్త వర్గీకరణ (సెగ్రిగేషన్)పై అవగాహన కల్పిస్తారు. నాలుగో వారంలో పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రభుత్వంతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024 అక్టోబర్ 2 న మచిలీపట్నంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ప్రతి మూడో శనివారం ఒక జిల్లాను సందర్శిస్తూ ముఖ్యమంత్రి స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు.

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ మాట్లాడుతూ. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర ఉద్యమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విస్తృతంగా అమలు చేస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను పరిశుభ్రతలో దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఎనిమిది వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు, 107 వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని చెప్పారు. డోర్ టు డోర్ చెత్త సేకరణను సమర్థవంతంగా అమలు చేస్తూ, 2000 ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగంలోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు.పరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచుతున్నామని పేర్కొన్నారు. గత సంవత్సరం స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో రాష్ట్రానికి ఐదు అవార్డులు లభించాయని, ఈసారి మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛ సూపర్ లీగ్‌లో స్థానం సంపాదించుకోవడం సంతోషకరమని పేర్కొంటూ, స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనకు అందరూ సమిష్టిగా పనిచేస్తున్నారని తెలిపారు. స్వర్ణాంధ్ర సాధనలో స్వచ్ఛాంధ్ర కీలక పాత్ర పోషిస్తుందని మున్సిపల్ వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ విజయవాడలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నగరపరిశుభ్రత కేవలం పారిశుధ్య కార్మికుల బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విజయవాడలో 3600 మంది శానిటేషన్ సిబ్బంది ప్రతిరోజూ కష్టపడి పనిచేస్తున్నారని,వారికి ప్రజలు సహకరించాలని కోరారు. చెత్తను రోడ్లపై, కాలువల్లో వేయకుండా డస్ట్ బిన్లలో వేయాలని సూచించారు.ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా రెడ్, ఎల్లోస్పాట్ల నిర్మూలన, డ్రైన్ల శుభ్రత,పబ్లిక్ టాయిలెట్ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు.

తిరుపతిలో కలకలం: కానిస్టేబుల్‌ను చంపించాలంటూ న్యాయవాది ప్రేరేపణ!

తిరుపతి,మే 23ప్రభాతవార్త: తిరుపతిలో తనకు ప్రత్యర్థిగా ఉన్న ఓ పోలీస్ కానిస్టేబుల్‌ను హత మార్చాలంటూ చట్టపరిధిలో ఉన్న ఓ న్యాయవాది వ్యాఖ్యలు తిరుపతిలో కలకలం రేపాయి. ఓ కేసులో పట్టుబడిన ముద్దాయిలతో ఈ వ్యాఖ్యలు చేసిన న్యాయవాది.ఇందుకు ముద్దాయిలు కాదనడంతో న్యాయవాది ఉదంతం వెలుగు చూసింది. గంజాయి కేసులలో అరెస్ట్ అయిన వారితో ఈ ఒప్పంద ప్రయత్నాలు జరిపాడనే కోణంలో అందిన ఫిర్యాదుతో తిరుపతి అలిపిరి ఎస్ఐ దుర్గాప్రసాద్ ఫిర్యాదుతో క్రైమ్ నెంబర్ 180/2026 కేసు నమోదు చేశారు.బెయిల్‌పై బయటకు వచ్చిన ముగ్గురు యువకుల స్టేట్‌మెంట్‌లు వీఆర్వోల సమక్షంలో నమోదు చేశారు. న్యాయవాది గుణశేఖర్‌పై తదుపరి చర్యలకు రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.ఈ వ్యాఖ్యల ఉదంతం తిరుపతిలో పోలీస్ వర్గాల్లో కలకలం రేపుతోంది, చట్టపరిధిలో ఉన్న రెండు కీలక శాఖల ఉద్యోగులు ఇలా మాట్లాడుకోవడం ఇప్పుడు ఎక్కడకు దారితీస్తుందో చూడాల్సిందే.

ఇరాన్‌పై మళ్లీ ఒకేసారి తీవ్రయుద్ధం: ట్రంప్

వాషింగ్టన్, మే 23: అమెరికా, ఇరాన్ దేశాల మధ్య యుద్ధం ఈసారి మరింత తీవ్రస్థాయిలో జరుగుతుందన్న అంచనాలు పెరుగుతున్నాయి. గత కొంతకాలంగా దాడుల గురించిన ప్రచారం జరుగుతున్నప్పటికీ ప్రస్తుత దౌత్య చర్చలు విఫలమైతే ఇరాన్‌పై సరికొత్త సైనిక దాడులు చేయడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

ఇరాన్ వివాదానికి శాశ్వతంగా ముగింపు ఇచ్చేవిధంగా ఒకే ఒక్క భారీ నిర్ణయాత్మక దాడి చేసేందుకు ఆయన మొగ్గు చూపుతున్నట్లు వాషింగ్టన్ వర్గాలు చెబుతున్నాయి.దీనిపై తన జాతీయ భద్రతా బృందంతో ట్రంప్ అత్యున్నత స్థాయి సమావేశం నిర్వహించి, సైనిక పరమైన వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. పరిస్థితి తీవ్రత దృష్ట్యా ట్రంప్ తన వీకెండ్ ప్లాన్స్‌ను మార్చుకొని వాషింగ్టన్‌లోనే ఉండిపోయారు. తన పెద్ద కుమారుడి వివాహ వేడుకకు కూడా వెళ్లకుండా వైట్‌హౌస్‌కే పరిమితం కావడం అక్కడి తాజా పరిస్థితికి అద్దం పడుతోంది.

ఐక్య ఉద్యమాలతో ఫాసిస్ట్ శక్తుల కట్టడి

>> ఏమోతుందో అన్న ఆవేదన ప్రతిఒక్కరి లో ఉంది అని పేర్కొంటూ, అరసం నాయకత్వం వహించి అభ్యుదయ భావజాలం తో రచనలు చేస్తున్న అందరినీ ఒక గొడుగు కిందకు తీసుకొని రావాలి అని కోరారు. విరసం రాష్ట్ర బాధ్యులు బాబ్జీ మాట్లాడుతూ అనేక నిర్బంధాలు, ఆటుపోట్లను ఎదుర్కొని రచనలు చేయడం అంత సులభం కాదని అన్నారు. కాలానికి మరింత పదును పెట్టాల్సిన నేపథ్యం నేడు దేశం లో నెలకొందని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు నేటి పాలకులు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. మతాన్ని ప్రజల పై రుద్దుతోన్న పరిస్థితులను ప్రజల్లోకి తీసుకెళ్లే రచయితలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. అరసం కు విరసం తరఫున సహకారం ఉంటుందని పేర్కొన్నారు. అఖిలభారత అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తొమ్మిది దశాబ్దాలుగా అరసం ఆధ్వర్యం లో అనేక రచనలు చేసి సమాజం లో చైతన్యం తీసుకొచ్చేందుకు రచయితలు కృషి చేశారని అన్నారు. అభ్యుదయ వేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సాకం నాగరాజు స్వాగత ఉపన్యాసం చేస్తూ వామ పక్ష భావజాలానికి కాలం చెల్లింది అనే వారికి తగిన సమాధానం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమానికి వేదిక పైకి అతిథులకు గంటా మోహన్ స్వాగతం పలికారు. వల్లూరి శివకుమార్ గత మహాసభల నుండి ఈ మహాసభల వరకు మృతి చెందిన రచయితలకు వల్లూరి శివ ప్రసాద్ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ మహాసభల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వందలాది మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజానాట్య మండలి కళాకారులు చిన్నం పెంచలయ్య,నాగరాజు, చారులత, గుర్రప్పలు ఆలపించిన ఉద్యమ గేయాలు అక్కట్టుకున్నాయి.

ఈదురు గాలులకు భారీగా పంటనష్టం

>> రమణ, జీరు రమణ, జీరు గోవింద, జీరు సుందరరావు, జీరు తవిటయ్య, కురిమిన అప్పన్న, నిద్రబంగి కురమయ్య, కురిమిన అప్పలరామయ్య, నిద్రబంగి రాములతో పాటు సుమారు 150 మందికి పైగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఎకరాకు వేల రూపాయల పెట్టుబడి పెట్టి, రెక్కల ముక్కలు చేసుకుని సాగు చేసిన పంట చేతికందే సమయానికి ఇలా నేలమట్టం కావడంతో ఏం చేయాలో పాలుపోక దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. తమ శ్రమంతా మట్టిపాలైందని, తాము అప్పులపాలయ్యామని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.

బాధితులకు అండగా ప్రభుత్వానికి విజ్ఞప్తి: విషయం తెలుసుకున్న బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జీరు గురునాథ్ రెడ్డి శనివారం నారువ గ్రామంలో పర్యటించారు. ధ్వంసమైన అరటి తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కన్నీరు పెట్టుకుంటున్న రైతులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని రైతన్నలను ప్రకృతి ఇంతలా దెబ్బతీయడం అత్యంత విచారకరమన్నారు. లక్షలాది రూపాయల పెట్టుబడి కోల్పోయి వీధిన పడిన ఈ 150 మంది రైతు కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే నష్టాన్ని అంచనా వేసి, బాధితులకు నష్టపరిహారం అందించి, వారిని ఆర్థికంగా గట్టెక్కించాలని ఆయన కోరారు.

ఎండ మంటలు

>> కోటనందూరులో 42.6, మార్కాపురం జిల్లా నందనామారెళ్లలో 42.5, ప్రకాశంజిల్లా కొండపిలో 42.4, గుంటూరుజిల్లా రాయపడి 42.3డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని 28 జిల్లాలకుగాను 13 జిల్లాల పరిధిలోని 95 మండలాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు.ప్రజలు వీలైనంత వరకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 మధ్య ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. తప్పనిసరి ప్రయాణాల్లో మంచినీరు వెంట తీసుకుని వెళ్లాలన్నారు.ఈ నెల 24న 21 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 214 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎండలో బయటకు వెళ్లేటప్పుడు చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలని, గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగరాదని సూచించారు. నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, మంచి నీరు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.

ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా ఉత్తరాంధ్ర వరకు కొనసాగుతున్న ద్రోణి: ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా ఉత్తరాంధ్ర వరకు ద్రోణి కొనసాగుతోందని ఏపీఎస్‌డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. దీని ప్రభావంతో నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మన్యం, అల్లూరి జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.ఉరుములతో వర్షం పడేటప్పుడు పొలాల్లో పనిచేసే రైతులు, పశుకాపరులు చెట్ల క్రింద నిలబడరాదని వెంటనే సురక్షిత భవనాల్లోకి వెళ్లాలని సూచించారు.

మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో అగ్నిప్రమాదం

>> వాట్ల విద్యుత్ ఉత్పత్తిని నిర్వహిస్తున్నారు. అయితే 1,2,3,4,5, నెంబర్ల జనరేటర్ల సహాయంతో 110 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తిని చేస్తూ ఆరవ నెంబర్ జనరేటర్ చిన్నపాటి మరమ్మత్తులు చేస్తూ వినియోగంలోకి తెచ్చేందుకు సిబ్బంది అంతా పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఆ సమయంలో ప్రాజెక్టులోని వాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్లో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ జరగడంతో మంటలు చెల్లరేగాయి. అయితే ఆ సమయంలో ప్రాజెక్టులో విధుల్లో సుమారు 20 మందికి పైగా ఉద్యోగులు, కార్మికులు విధుల్లో ఉన్నారు. మధ్యాహ్నం 12:30 కావడంతో షిఫ్టులు మారే క్రమంలో ఉద్యోగులు కొంతమంది బయటకు వరాగా కొంతమంది లోపలికి వెళ్తున్నారు. అదే సమయంలో ఒక్కసారిగా బ్రేకర్లో షార్ట్ సర్క్యూట్ అయి మంటలు చెలరేగడంతో. కొంతమంది బయటకు పరుగులు తీశారు. కొంతమంది ప్రాజెక్ట లోపల చిక్కుకుపోయారు. అయితే పూర్తిగా ప్రాజెక్ట్ అంతా పొగలు కమ్మేయడంతో లోపల కొంతమంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలియడంతో ప్రాజెక్ట వర్గాలు హుటాహుటిన అక్కడికి చేరుకొని లోపల మంటల్లో చిక్కుకున్న కార్మికులను ఉద్యోగులను అతి కష్టం మీద బయటకు తీసుకు రాగలిగారు. ఈ ఘటనలో ఐదుగురు ఉద్యోగులకు గాయాలు అవ్వడంతో పాటు అస్వస్థతకు గురి కావడంతో వారిని హుటాహుటిన ప్రత్యేక అంబులెన్స్ లో వైద్య సేవ నిమిత్తం లమతా పుట్టు ఆసుపత్రికి తరలించారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది ప్రాజెక్ట సిబ్బంది అతి కష్టం మీద మూడు గంటల పాటు శ్రమించి ప్రాజెక్టులో చెలరేగిన మంటలను పొగను అదుపు చేశారు. మార్చ్ కంది ప్రాజెక్టుకు అనుకొని ఉన్న విద్యుత్ యార్డులో ఉన్న 11 కె.వి వాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్ వద్ద భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో ఒక్కసారిగా మంటలు యార్డును చుట్టుముట్టడంతో అది గమనించిన ప్రాజెక్ట సిబ్బంది ట్రాన్స్ఫార్మర్ నుండి ఎగిసిపడుతున్న మంటలను ఆర్పేందుకు ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. ఆ మంటలు కాస్త కేబుల్ ద్వారా ప్రాజెక్టులోకి చేరడంతో ప్రాజెక్టులో ఉన్న ప్యానెల్ బోర్డులు సైతం షార్ట్ సర్క్యూట్ అయి తీవ్రమైన మంటలు చెలరేగి కేబుల్ మొత్తం పూర్తిగా దగ్ధమయ్యాయి. ఆ సమయంలో ప్రాజెక్టులో అండర్ గ్రౌండ్ భాగంలో ఆరవ నెంబర్ జనరేటర్ మరమ్మత్తులు చేస్తున్న ఉద్యోగులు అందులో చిక్కుకుపోయారు. టర్బైన్ ఫ్లోర్లో చిక్కుకున్న నలుగురు ఉద్యోగులను అక్కడే ఉన్న సెక్యూరిటీ గార్డులు కార్మికులు ప్రాణాలకు తెగించి వారిని ప్రాణాలతో బయటకు తీసుకువచ్చారు. ఘటన విషయాలను ప్రాజెక్ట ఉన్నత అధికారులకు సమాచారం అందించడంతో సంబంధిత ప్రాజెక్ట్ అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఈ సంఘటన కారణంగా మాచ్ ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో నాలుగు జనరేటర్ల సహాయంతో ఉత్పత్తి జరుగుతున్న 110 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఒక్కసారిగా నిలిచిపోయింది. దీంతో ప్రాజెక్ట షడ్ డౌన్ అయింది. సంఘటన విషయం తెలుసుకున్న లమతా పుట్టు, నంద పూర్ నుండి అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘట స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రాజెక్టులో 5, 6 వ నెంబర్ జనరేటర్లు విచక్షణ కోల్పోయి వేగంగా **తిరగడంతో నీటి ప్రవాహం పెరిగిపోయింది.** ఈ విషయం తెలుసుకున్న ప్రాజెక్ట్ ఎస్ ఈ సిహెచ్. అప్పాజీ హుటాహుటిన అక్కడికి చేరుకుని మంటల్లో ఉన్న ప్రాజెక్టును పరిశీలించారు. గాయాల పాలైన వారి వివరాలను తెలుసుకొని వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రాజెక్ట్ అధికారులకు సూచించారు. జరిగిన సంఘటనపై ప్రాజెక్ట అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. సుమారు 6 గంటల పాటు అగ్నిమాపక సిబ్బంది శ్రమించి మంటలను అదుపు చేశారు. ఈ ఘటనతో ప్రాజెక్టుకు కోట్లల్లో భారీ ఆస్తి నష్టం సంభవించింది. జల విద్యుత్ కేంద్రంలో కంట్రోల్ ప్యానెల్ బోర్డులు పూర్తిగా దగ్ధమైపోయాయి. ప్రాజెక్ట పునరుద్ధరణకు చర్యలు చర్యలు చేపడుతున్నామని. ప్రాజెక్టుకు జరిగిన నష్టాన్ని అంచనా వేయడం జరుగుతుందని. త్వరలోనే ప్యానెల్ బోర్డులను కేబుల్‌లను మరమ్మతులు చేసి ప్రాజెక్టును మరల పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నామని ఎస్ ఈ సిహెచ్. అప్పాజీ తెలిపారు. అయితే ఈ సంఘటనలో ఎవరికి ఏమి జరగకపోవడం ప్రాణనష్టం సంభవించకపోవడంతో అందరితో పాటు ప్రాజెక్ట వర్గాలు సైతం ఊపిరి పీల్చుకున్నాయి.

టిక్కెట్లు ఇవ్వలేం

>> మిత్రపక్షాలకు ఎన్ని స్థానాలు కేటాయించాల్సి వస్తుందన్న అంశంపై స్పష్టత వచ్చిన తర్వాతే దీనికి సంబంధించిన కసరత్తును ప్రారంభించే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఏపీ బిజెపి చీఫ్ మాధవ్, బీజేపీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ గత రాత్రి ఉండవల్లిలోని సీఎం క్యాంపు కా ర్యాలయంలో సీఎంతో భేటీ అయ్యారు. పార్టీకి సీటును కేటాయించడంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపికి కొన్ని స్థానాలు కేటాయించాలని కోరారు.కూటమిగా ముందుకు సాగుతున్నప్పుడు కోటాలు ఉండవని సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు సమాచారం. ఇప్పటికే తమ పార్టీలో అనేక మంది రాజ్యసభ సీట్లు పోటీ పడుతున్నారని సీఎం తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో ఈసారి బీజేపీకు అవకాశం ఇవ్వలేమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌కు సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీకి ఎక్కువ స్థానాలు కేటాయించాలని మాధవ్ కోరినట్ల తెలిసింది. గెలుపే ప్రామాణికంగా అభ్యర్థుల్ని ఎంపిక చేద్దామని, ఎవరెన్ని స్థానాల్లో పోటీ చేశామన్నది ముఖ్యం కాదని సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు సమాచారం.స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెం బరులో నిర్వహించే అవకాశం ఉందని సీఎం చంద్రబాబు చెప్పినట్టు తెలిసింది.

ఇబ్బడి ముబ్బడిగా ఉద్యోగాలు

>> మేళా' అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ గతంలో ప్రకటించిన విధంగా 10 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగుతోందన్నారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా వివిధ దఫాలుగా దాదాపు 12 లక్షల మందికి కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో నియామకాలు పూర్తి చేయడం విశేషం అని తెలిపారు. తాజాగా నేడు నిర్వహిస్తున్న కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించి, ఒకే రోజు 51,000 మందికి పైగా యువతకు నియామక పత్రాలను గొప్ప పండుగ వాతావరణంలో అందచేస్తున్నారని అన్నారు. నూతనంగా విధుల్లో చేరుతున్న ఉద్యోగులకు దిశానిర్దేశం చేస్తూ, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతను వివరిస్తూ, దేశాన్ని ముందుకు తీసుకెళ్లడానికి,విధుల్లో ఉత్తమంగా రాణించడానికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగం అంటే కేవలం అధికారం కాదని, అది ప్రజలకు సేవ చేసే ఒక గొప్ప అవకాశమని, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని, అప్పుడే దేశం నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో చేరుకోగలమని వివరించారు. గత పాలనలో ఉన్న అవినీతి, పైరవీల సంస్కృతిని విడనాడి, మోదీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగ నియామకాల నుండి పాలన వరకు అంతా పారదర్శకంగా సాగుతోందని చెప్పారు.. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. ఏ నిర్ణయం తీసుకున్నా, ఏ పని చేసినా ఖిదేశ ప్రయోజనాలే పరమావధిఖిగా ఉండాలని, తర్వాతే కుటుంబమని భావన ఉండాలని పేర్కొన్నారు. ఇరాన్ అమెరికా యుద్ధం నేపథ్యంలో మన దేశ ప్రధాని పిలుపు మేరకు సప్త సూత్రాలను మనం ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన ఆవశ్యకత ఉన్నదని దేశ ఉజ్వల భవిష్యత్తుకు మనం అందరం కలిసి కృషి చేయాలని పేర్కొన్నారు. సాధ్యమైన చోట్ల వర్క్ హోం ను ప్రోత్సహించాలనీ, పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలనీ ప్రజారవాణా, మెట్రో, ఈవి వాహనాలు ఉపయోగించాలనీ, ఒక సంవత్సరం పాటు అనవసర విదేశీ ప్రయాణాలను నివారించాలనీ,స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలనీ, వంటనూనె వినియోగాన్ని తగ్గించాలనీ, రసాయన ఎరువులపై ఆధారాన్ని తగ్గించి సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలనీ, అనవసరంగా బంగారంకొనుగోళ్లు తగ్గించాలనీ దేశాన్ని సంక్షోభంలోకి వెళ్లకుండా సహకరించాలని కోరారు.

శనివారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీని కుటుంబ సమేతంగా కలిసిన కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

ప్రధానిని కుటుంబ సమేతంగా కలిసిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

విజయవాడ,మే 23,ప్రభాతవార్తప్రతినిధి: ప్రధాని నరేంద్ర మోదీని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం కుటుంబంతో సమేతంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి తల్లి ప్రధానమంత్రికి మొక్కను బహుకరించారు.కుటుంబంతో కలిసి ప్రధాని మోదీని కల వటంపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఎక్స్‌లో ఓ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. ఆ పోస్టులో 'ఈ రోజు మా కుటుంబానికి జీవితాంతం గుర్తుండిపోయే ఓ భావోద్వేగక్షణం. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కుటుంబ సమేతంగాకలిసే అదృష్టం కలగడం ఎంతో ఆనందంగా, గర్వంగా భావి స్తున్నాను. ఆయన అసాధారణ వ్యక్తిత్వం, ఆప్యాయత మా కుటుంబంలోని మూడు తరాలను ఒకేలా ఆకట్టుకుంది.మాతో గడిపిన అమూల్యమైన సమయానికి వారికి హృదయపూర్వక ధన్యవాదాలు'అని అన్నారు.

గొడ్డలి పార్టీ డ్రామాలు చెల్లవు

>> నాయకులు రోజుకో నాటకం ఆడుతున్నారని, పాస్టర్లతో దాడి డ్రామలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ నిద్ర లేకుండా చేసిందని, తనను సైతం ఎలాంటి నోటీసులు పంపకుండా జైలుకు పంపారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలకు స్వేచ్ఛ లభించిందని, భయం పోయిందని, తెలుగుదేశం, ఎన్డీఎ ప్రభుత్వం ప్రజల ఆస్తులు, ప్రాణాలకు రక్షణ కల్పించడానికి చర్యలు తీసుకుంటుందన్నారు.

అరవ శ్రీధర్ రాజీనామా

>>నేతకు స్పష్టం చేసారు.తాను పార్టీ ప్రతిష్టంకు భంగం కలిగించే చర్యలకు పాల్పడనని పార్టీనేత ఎదుట శ్రీధర్ వివరణ ఇచ్చినట్లు తెలిపారు.ప్రజలు ఇచ్చిన బాధ్యతను వీడనాడి సమస్యలు తెచ్చుకోవద్దని,అటువంటి వాటిని పార్టీ సహించదని పవన్ శ్రీధర్‌కు స్పష్టం చేసినట్లు సమాచారం.కొన్ని రోజులుగా హర్షవీణ, ఎమ్మెల్యే శ్రీధర్ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. తనను పెళ్లి చేసుకుంటానని శ్రీధర్ మోసం చేశారంటూ ఆమె సోషల్ మీడియా వేదికగా పలు సంచలన వీడియోలు రిలీజ్ చేశారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై కేసు నమోదు కాగా దర్యాప్తు కొనసాగుతోంది. అరవ శ్రీధర్‌పై తాజాగా మరికొన్ని రాజకీయపరమైన ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే నైతిక బాధ్యత వహిస్తూ ప్రభుత్వ విప్ పదవికి ఎమ్మెల్యే శ్రీధర్ రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.

గాలివాన బీభత్సం

>> గ్రామాల్లో ఇళ్లు దెబ్బతిన్నాయి. సత్యవరం గ్రామంలో కొబ్బరిచెట్లు నేలకూలి తమలపాకులు సేకరించే ఇద్దరు కూలీలు ప్రాణాలు కోల్పోయారు. ముకుందరాజుపేటలో ఇంటి రేకులు పడిఇద్దరు మహిళలకు గాయాలయ్యాయి. కాకినాడజిల్లా తునిప్రాంతంలో తలు పులమ్మ తల్లి లోవ ఆలయమార్గంలో కారుపై చెట్లు విరిగి పడ్డాయి. ఈ ఘటనలో ఎవరు గాయపడలేదు.

పెట్రో షాక్

>> 3 పెంచగా, మళ్లీ 19న మరో 90 పైసలు పెంచారు. తాజా పెంపుతో కలిపి ఈ 10 రోజుల వ్యవధిలోనే పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు దాదాపు రూ. 5 మేర పెరిగాయి. ఇక దేశంలోని ఇతర ప్రధాన్నగరాల్లోనూ ధరలు భారీగా పెరిగాయి. కోల్‌కతాలో లీటరు పెట్రోల్ ధర రూ. 110.64,డీజిల్ రూ.97.02గా ఉంది. ముంబైలో పెట్రోల్ రూ. 108.49, డీజిల్ రూ. 95.02కు చేరింది. చెన్నైలో పెట్రోల్ ధర రూ. 105.31, డీజిల్ ధర రూ. 96.98 వద్ద కొన సాగుతోంది. ఇక తాజాపెంపుతో హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.112.81కు చేరగా, లీటర్ డీజిల్‌ధర రూ. 100.94కి పెరిగాయి. విశాఖ పట్నంలో లీటర్ పెట్రోల్ ధర రూ. 113.53కు, లీటర్ డీజిల్ ధర రూ.101.27కి చేరాయి. వరుస పెంపులతో వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కీలక చర్చలు

>> తెలిసిందే. మరోవైపు ఇరాన్ ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో ఈ భేటీ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ చర్చల్లో పాల్గొన్న అమెరికా రాయబారి సెర్గియో గోర్ భేటీ అనంతరం సోషల్‌మీడియా వేదికగా స్పందించారు. ప్రధాని మోడీతో సమావేశం అద్భుతంగా సాగింది. భద్రత, వాణిజ్యం, కీలక సాంకేతిక రంగాల్లో అమెరికా-భారత్ సహకారాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై ఫలప్రదమైన చర్చలు జరిగాయి. ఈ రంగాలు ఇరు దేశాలను పటిష్ఠం చేయడమే కాకుండా.. స్వేచ్ఛా, బహిరంగ ఇండో పసిఫిక్ రీజియన్‌ను ముందుకు తీసుకెళతాయి. అమెరికాకు భారత్ అత్యంత కీలకమైన భాగస్వామి అని పోస్ట్ చేశారు. ప్రపంచ శాంతి భద్రతలపై చర్చించినట్లు ప్రధాని మోడీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. పాకిస్థాన్ మధ్యవర్తిత్వం వహించిన శాంతి చర్చలు విఫలం కావడంతో ఇరాన్‌పై మళ్లీ దాడులు చేయడానికి ట్రంప్ యోచిస్తున్నారనే వార్తల నడుమ ఈ భేటీ జరిగింది. చర్చల్లో భాగంగా ఇరాన్ సంక్షోభం కూడా ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. ప్రపంచ శ్రేయస్సు కోసం భారత్, అమెరికా కలిసి పనిచేస్తాయని మోడీ పేర్కొన్నారు.

వారం - వర్జ్యం

24-05-2026, అధికజ్యేష్ఠ ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
అధిక జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, రోహిణి కార్తె
నవమి తె.4.31
పూర్వఫల్గుణి రా.2.52
వర్జ్యం : ఉ.11.38–మ.12.30
దు.సా.5.12–సా.6.40
రాహుకాలం – సా.4.30–6.00

వార్తాఫలం

మేషం: పెద్దల బాగోగుల విషయమై కుటుంబంలో అభిప్రాయ భేదాలు వాగ్వివాదాలు సంభవం.శుభవార్తలు అందుకుంటారు.

వృషభం: ప్రత్యక్ష, పరోక్ష సంపాదన పెరుగుతుంది. వాహనం స్వయంగా నడిపేటప్పుడు చాలా జాగ్రత్తలు అవసరం.

మిథునం: ఆర్థికంగా సంకట స్థితి కాదు. కావలసిన ధనం, ఇవ్వవలసిన వాళ్ళు సమయానికి అందుబాటులో ఉండవు.

కర్కాటకం: చూసేవారికి సన్నిహితులకు, కుటుంబసభ్యులకు, మీ శ్రమ మాత్రమే కనిపిస్తుంది. సమావేశాలలో పాల్గొంటారు.

సింహం: దుష్ప్రచారములు శత్రు పీడల మూలముగా కొంత మానసిక ఆందోళనకు అవకాశమున్నది. ఆరోగ్యం జాగ్రత్త.

కన్య: విదేశీయానే ప్రయత్నములు, కంప్యూటర్ విద్య మరియు తత్సంబంధమైన వాటికి సఫల సూచనలు గోచరిస్తున్నాయి. వస్త్ర లాభం.

తుల : వాణిజ్య ప్రకటనలకు ఇంటర్వ్యూలకు ప్రచురణలకు అనుకూల సమయము. దూరప్రాంత ప్రయాణాలు చేస్తారు.

వృశ్చికం: కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయములో జాగ్రత్త వహించండి. ముఖ్యమైన డాక్యుమెంట్స్‌పైన సంతకాలు చేస్తారు.

ధనుస్సు: వాతావరణ మార్పిడి, స్థలమార్పిడి జరిగే అవకాశముల ఉన్నవి. ఉద్యోగపరంగా బాధ్యతలు పెరుగుతాయి.బంధువుల కలయిక.

మకరం: కొత్త మిత్రులతో పరిచయములు అధికముగా ఉంటాయి. కొంతమంది ప్రోత్సాహము ఎంతో చైతన్యమును కలిగిస్తుంది.

కుంభం: అతిధి మర్యాదలకు గృహ అవసరములకు విలాస వస్తువులను కొనుటకు అధిక ధనమును ఖర్చుచేస్తారు.

మీనం: ధైర్యముతో చేయవలసిన పనిని సఫలము చేయగలుగుతారు. చిన్న పనికీ, పెద్దపనికీ ఒకే విధంగా శ్రమచేస్తారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

24-5Pg3exHMNWJQE 3_24-5Pg3exHMNWJQE.qxd 23/May/26 11:14 PM Page 1

ప్రజలను నమ్మించడానికి వైసిపి అసత్యాల ప్రచారం:

మంత్రి పయ్యావుల కేశవ్

విజయవాడ,మే 23,ప్రభాతవార్తప్రతినిధి: ప్రజలను నమ్మించడానికి వైసిపి అసత్యాలను ప్రచారం చేస్తూంటుందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు.ఆ పార్టీకి గత ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పినా వైసిపి నేత జగన్ విధానం మార్చుకోవడంలేదన్నారు. పయ్యావుల విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ వైఎస్ కుటుంబం సమాజంలో నిందితులే కానీ బాధితులు కాదని నేరమయ రాజకీయాలకు ఆద్యులే జగన్ కుటుంబమని ఆరోపించారు. ఫ్యాక్షన్‌ను రాజకీయాల్లోకి విస్తరించింది జగన్ తాత రాజా రెడ్డి. రాజకీయాల్లో హింసను కొత్త పుంతలు తొక్కించిన కుటుంబం జగన్‌ది అన్నారు. వినేవారుంటే స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబమని జగన్ చెబుతారు. పులివెందుల పరిణామాలపై పుస్తకం విడుదల చేసే యోచనలో ఉన్నాం. గొడ్డలి పార్టీ వల్ల సమాజంలో తరాలు నష్టపోతున్నాయి. సమాజానికి గొడ్డలి పార్టీ హానికరమని గట్టిగా చెప్తున్నాం. అన్ని వ్యవస్థలపై గొడ్డలి వేటు వేసినందునే జగన్‌ది గొడ్డలి పార్టీ. జగన్ మంచివాడంటూ సెల్ఫ్ సర్టిఫికేట్ ఇచ్చుకోవటం విడ్డూరంగా ఉంది. రాష్ట్రంలో నేరమయ రాజకీయాలను మొదలుపెట్టింది, కొనసాగిస్తున్నదీ జగన్ కుటుంబమేనని మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపించారు. వైఎస్ కుటుంబం సమాజంలో నిందితుల స్థానంలో ఉందని, ఎంతమాత్రం బాధితులు కారని స్పష్టం చేశారు. గొడ్డలి పార్టీ వల్ల సమాజంలో తరాలు నష్టపోతున్నాయని అన్నారు. అందుకే పార్టీ సమాజానికి హానికరమని చెబుతున్నామన్నారు. శాంతిభద్రతలు, పరిశ్రమలు, రాజ్యాంగ వ్యవస్థలపై గొడ్డలి వేటు వేసిన పార్టీ కాబట్టే జగన్‌ది గొడ్డలి పార్టీ అని ధ్వజమెత్తారు. పొక్లెయిన్లు, బుల్‌డోజర్లను జగన్ కూల్చివేతలు, విధ్వంసానికి వాడితే.. చంద్రబాబు నిర్మాణం, అభివృద్ధికి వినియోగించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ముద్దాయిని చేసిందే జగన్, తండ్రిని ముద్దాయిగా చేర్చా లని జగన్ కోర్టుకెళ్లిన విషయాన్ని ఉండవల్లి అరుణ్‌కుమార్ బయట పెట్టారు. రాజశేఖర్‌రెడ్డిని ముద్దాయిగా చేర్చిన న్యాయవాదికి ఉన్నత పదవి ఇవ్వలేదా, ప్రజలు జగన్ క్షుద్ర రాజకీయాలను గ్రహించినందునే ప్రతిపక్ష స్థానం కూడా ఇవ్వలేదు.

సెకండరీ ప్రభుత్వాసుపత్రుల్లో సంక్లిష్ట శస్త్రచికిత్సల పరంపర

- రిఫరల్స్ తగ్గించి సదరు ఆసుపత్రుల్లోనే రోగుల ఆరోగ్యానికి వైద్యుల భరోసా - మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందనలు - 32 వైద్య బృందాలకు ప్రశంసా లేఖలు పంపిన డి.ఎస్.హెచ్ కెవిఎన్ చక్రధరబాబు

విజయవాడ,మే 23, ప్రభాతవార్త ప్రతినిధి: ప్రాంతీయ, ప్రాథమిక వైద్య కేంద్రాలు(ప్రభుత్వ సెకండరీ) ఆసుపత్రుల్లో సంక్లిష్టమైన శస్త్రచికిత్సలను వైద్యులు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. సాధ్యమైనంత వరకు కేసులను రిఫర్ చేయకుండా కష్టతరమైన శస్త్రచికిత్సలను సైతం వైద్యులు సెకండరీ ఆసుపత్రుల్లో చేసేస్తున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది జనవరి 31 నుంచి ఇటీవల వరకు జరిగిన వాటిలో 32 సంక్లిష్ట శస్త్ర చికిత్సలు ఉన్నట్లు నిశిత పరిశీలన అనంతరం డైరెక్టర్ ఆఫ్ సెకండ్ హెల్త్ ప్రధాన కార్యాలయం గుర్తించింది. అలాగే జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమల్లో 18 ఆసుపత్రులు ఉత్తమ పనితీరు కనబరిచినట్లు వెల్లడయింది. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేవీఎన్ చక్రధరబాబు మొత్తం 50 వరకు అభినందన లేఖలు పంపారు. గిరిజన ప్రాంతంలో ఉన్న రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో టోటల్ నీ రీప్లెస్మెంటు జరిగింది. చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో రెక్టల్ ప్రొలాప్స్, భారీ ఫైబ్రాయిడ్ హిస్టరెక్టమీ శస్త్రచికిత్సలను అక్కడ వైద్యులు విజయవంతంగా ముగించారు. ఇలా ప్రతిభ చూపిన వారికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని, సహచరులు కూడా ఇదేవిధంగా స్పందిస్తే రోగుల ఆరోగ్యానికి భరోసా మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. టీచింగ్ ఆసుపత్రుల్లో మాదిరిగా దీలీబీ ఆసుపత్రులో ఆధునిక సౌకర్యాలు, ఆపరేషన్ థియేటర్లు, సూపర్ స్పెషాల్టీ వైద్యులు పూర్తి స్థాయిలో ఉండరు. అయినప్పటికీ దీలీబీ వైద్యుల్లో కొందరు వృత్తిపట్ల నిబద్ధతను పాటిస్తూ పెద్దాసుపత్రులకు కేసులు రిఫర్ చేయకుండా స్థానికంగానే పరిమిత సౌకర్యాల మధ్య శస్త్రచికిత్సలు చేసేందుకు మొగ్గుచూపుతున్నారని డీఎస్ హెచ్ కేవీఎన్ చక్రధరబాబు నేడొక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల రోగులకు వ్యయప్రయసాలు తగ్గుతున్నాయని, వారిపై ఆర్థిక భారం తగ్గుతుందని, విలువైన సమయం ఆదా అవుతుందని తెలిపారు. అలాగే అనారోగ్యం నుంచి త్వరగా కోరుకుంటున్నారని తెలిపారు. వృత్తిపట్ల నిబద్ధతను పాటించే వారిని తగిన ప్రమాణాలతో గుర్తించి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలు అనుసరించి ఎప్పటికప్పుడు అభినందన లేఖలు పంపుతున్నామని వివరించారు. అన్నమయ్య జిల్లా రాజంపేట ఏరియా ఆసుపత్రి వైద్యులు కూడా సిజేరియన్ ద్వారా జరగాల్సిన ప్రసవాన్ని సహజ విధానంలో జరిగేలా చేశారు. ఓ మహిళకు తొలి కాన్పు సిజేరియన్ విధానంలో జరిగింది. రెండో కాన్పు కోసం ఇక్కడికి రాగా.. సహజ విధానంలో జరిగేలా వైద్యులు, నర్సులు కృషిచేశారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో ఓ రోగికి అరుదైన శస్త్రచికిత్స జరిగింది.

ఆసుపత్రిలో చేరిన సదరు రోగి శరీరం పై ఉన్న చర్మంలో 26 ఒకచోట తొలగించి, మరోచోట ట్రాన్స్ ప్లాంట్ చేశారు. ఇదే ఆసుపత్రిలో అరుదైన హెర్నియా రిపేర్స్ (స్పైజిలియన్, ఆబ్యూరేటర్, సయాటిక్), సర్జరీ జరిగింది.

ఎమ్మిగనూరు ఏరియా ఆసుపత్రిలో కంటి వైద్యులు 16 నెలల్లో 511 క్యాటరాక్ట్ శస్త్రచికిత్సలు చేశారు.

జూన్ 21న వినూత్నంగా 'యోగాంధ్ర - 26'

14 రోజులపాటు విస్తృతంగా యోగాపై ప్రచారం

విజయవాడ,మే 23,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఈ ఏడాదిజూన్ 21న వినూత్నంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరిలో యోగా పట్ల అవగాహన కల్పించే దిశ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.చిన్నారుల నుంచి వృద్ధుల వరకు,మానసిక, శారీరక ఒత్తిడి గురయ్యే ప్రతి ఒక్కరిని యోగా లో భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వం దశలవారి ప్రణాళికను సిద్ధం చేసింది. యోగా ప్రాధాన్యం గురించి తెలిపేలా ఆసనాలు, ప్రయోజనాలు, సందేశాలు, ఆరోగ్యకరమైన జీవనంపై అవగాహన కల్పించేలా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ప్రతి ఒక్కరూ పాల్గొనేందుకు భారీ అవకాశాలు కల్పిస్తుంది. అదేవిధంగా ఈ ఏడాది కూడా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం "యోగాంధ్ర2026" పేరుతో ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. జూన్ 7 నుంచి జూన్ 20 వరకు మొత్తం 14 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలతో పాటు ప్రచార కార్యక్రమాలు కూడా నిర్వహించనుంది. జూన్ 21న అమరావతిలో 25,000 మంది భాగస్వామ్యంతో రాష్ట్ర స్థాయి యోగా కార్యక్రమం జరపనుంది. గ్రామాల నుంచి జిల్లా కేంద్రాల వరకు కోటి (10 మిలియన్ల) మంది ప్రజలను యోగా కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ సారి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కొత్తగా కార్యక్రమాన్ని నిర్వహించాలని పూనుకుంది. అందుకోసం ప్రతి జిల్లాకూ ఒక నిర్దిష్ట సామాజిక వర్గాన్ని లేదా సమూహాన్ని వారికి నచ్చిన థీమ్‌ఎంచుకుంటూ "యోగాంధ్ర" కార్యక్రమాన్ని వినూత్న రీతిలో నిర్వహించడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఉదాహరణకు విగిళి జిల్లాలో పోలీసు సిబ్బందితోనూ, తూర్పుగోదావరి జిల్లాలో ఖైదీలతో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. అయితే రాష్ట్రంలో 28 జిల్లాలు ఉన్నాయి. ఈ కార్యక్రమం ప్రతి ఒక జిల్లా నిర్వహిస్తుంది కాబట్టి, ప్రతి జిల్లా నుంచి 28 వినూత్న థీమ్‌లను చూసే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందనే చెప్పవచ్చు. అంతేకాకుండా తప్పనిసరిగా ప్రతి జిల్లా కేంద్రంలోనూ కనీసం 1,000 మంది పాల్గొనేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లావారిగా ఎన్టీఆర్ పోలీసులు,తూర్పుగోదావరి ఖైదీలు, అంబేడ్కర్ కోనసీమ రైతులు, విశాఖపట్నం సైనికులు, మాజీ సైనికులు, అన్నమయ్య అంగన్వాడీ ఆరోగ్య కార్యకర్తలు. చిత్తూరు వైద్యులు, వైద్యాధికారులు, కృష్ణా ఆటో, లారీ డ్రైవర్లు,వైఎస్సార్ కడప కుటుంబాల్లో అన్ని తరాలతో, శ్రీకాకుళం మత్స్య కారులు, అల్లూరి సీతారామరాజు గిరిజనులు, పల్నాడు ఆశా, ఏఎన్ఎంలు, కాకినాడ ఉపాధ్యాయులు, నెల్లూరు రెసిడెన్షియల్ అసోసియేషన్, ఎన్జీవోలు, పోలవరం అటవీ ఉద్యోగులు,అటవీ కమిటీ సభ్యులు,. బాపట్ల యువత, సాంస్కృతిక కళాకారులు, విజయనగరం ఉపాధి హామీ శ్రామికులు శ్రీ సత్యసాయివ్యాపారులు అనకాపల్లిపారిశ్రామిక కార్మికులు.ఏలూరువిద్యార్థులు, అనంతపురం దివ్యాంగులు కర్నూలుపారిశుద్ధ్య కార్మికులు తిరుపతిసెలబ్రిటీలు నంద్యాలయోగా అసోసియేషన్ గుంటూరు ఇంజినీరింగ్ విద్యార్థులు పశ్చిమ గోదావరిఅథ్లెటిక్స్, క్రీడా బృందాలు ప్రకాశం డ్వాక్రా మహిళలు, మార్కాపురంపాడి రైతులు, పార్వతీపురం మన్యం వృద్ధులు అంశాలుగా యోగ కార్యక్రమాలు జరుగుతాయి. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో యోగా పోటీలు ప్రభుత్వం నిర్వహిస్తుంది. విద్యార్థులు, క్రీడాకారులు, మహిళా స్వయం సహాయక బృందాలు, ఆరోగ్య కార్యకర్తలు, పారిశ్రామిక కార్మికులు, సమాజంలోని ఇతర వర్గాల ప్రజలు ఇందులో చురుకుగా పాల్గొనే అవకాశాలు ఉన్నాయి.

రాహుకేతుదోష నివారణ పూజలు నిర్వహించిన కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప

శ్రీకాళహస్తి,మే 23 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణపూజల్ని కర్నాటక మాజీ ముఖ్యమంత్రి యాడ్యూరప్ప కుటుంబసభ్యులతో కలసి జరుపుకున్నారు. ఆయనతో పాటు షిమోగా ఎంపి రాఘవేంద్ర ఉన్నారు. వారికి రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్ సారథ్యంలో ఘనస్వాగతం ఏర్పాటు చేసారు. కాగా దక్షిణ గోపురం వద్ద ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయిప్రసాద్ సారథ్యంలో ఆలయ మర్యాదలతో వేదపండితులతో స్వాగతం పలికారు. ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని యాడ్యూరప్ప కోరగా కోలా ఆనంద్ సారథ్యంలో ప్రత్యేక రాహుకేతుదోష నివారణ టిక్కెట్లు కొనుగోలు చేసి సహస్రలింగేశ్వరాలయం వద్ద పూజలు జరిపించారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు.పూజల అనంతరం వారికి ఆలయ మర్యాదలతో మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. వారికి కోలా ఆనంద్ సారథ్యంలో ధర్మకర్తల మండలి సభ్యుడు వాకచర్ల గుర్రప్పశెట్టి,మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కండ్రిగ ఉమ,గరికపాటి రమేష్‌బాబు, వెంకటరమణానాయుడు,చాగణం శైలజలు స్వాగతం పలికారు. దేవస్థానం తరఫున ఎఇఓ మోహన్, ఎపిఆర్ఓ రవి, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్‌లు స్వాగతం పలికారు. మాజీ ముఖ్యమంత్రి యాడ్యూరప్ప అతిథి గృహంలో కొంత సేపు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌తో చర్చించారు. అంధ్ర ప్రదేశ్‌లో బిజెపి పార్టీ అభ్యున్నతిని అలాగే కర్నాటకలో రాబోవు ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేస్తుందని అధికారం చేపడుతుందని యాడ్యూరప్ప కోలా ఆనంద్‌కు వివరించారు. నేడు భారత దేశంలోనూ, ప్రపంచ దేశాల్లో మన ప్రధాని నరేంద్రమోదీ విధానాలు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయన్నారు. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల్లో పార్టీని బలోపేతం చేసుకోవటానికి ఎంతో దోహద పడుతుందని మాజీ ముఖ్యమంత్రి కోలా ఆనంద్‌కు వివరించారు.

శ్రీకాళహస్తీశ్వరుని ప్రసాదాలను అందిస్తున్న ఎఇఓ మోహన్

అది రాజకీయ పార్టీ కాదు.. ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఫోరం మాత్రమే

కొత్త పార్టీ ప్రచారంపై క్లారిటీ ఇచ్చిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

విజయవాడ, మే 23,ప్రభాతవార్తప్రతినిధి: టీడీపీ నేత, ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణరాజు తన కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తున్నారనే ప్రచారాన్ని పూర్తిగా ఖండించారు. గత రెండు మూడు రోజులుగా సోషల్ మీడియాలో, రాజకీయ వర్గాల్లో జరుగుతున్న ప్రచారంపై స్పందిస్తూ ఆయన స్పష్టత ఇచ్చారు. తాను రాజకీయ పార్టీ పెట్టబోతున్నానంటూ కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని రఘురామకృష్ణంరాజు మండిపడ్డారు. ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు మాత్రమే 'తెలుగువీర లేవర్రా' పేరుతో ఒక ఫోరం ఏర్పాటు చేశామని తెలిపారు. కొంతమంది న్యాయవాదులతో కలిసి ఈ ఫోరమ్‌ను ప్రారంభించామని చెప్పారు. ప్రత్యేకంగా తప్పుడు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి న్యాయ సలహాలు, మార్గదర్శకత్వం అందించడమే ఈ ఫోరమ్ ముఖ్య ఉద్దేశమన్నారు. తాను ఎదుర్కొన్న అనుభవాల దృష్ట్యా ఇతరులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ వేదికను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అల్లూరి సీతారామ రాజు స్ఫూర్తితోనే 'తెలుగువీర లేవర్రా' అనే పేరును ఎంపిక చేశామని చెప్పారు.

మండే ఎండల్లో పెరుగుతున్న

బీర్ అమ్మకాలు

విజయవాడ, మే 23,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో బీర్ అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. మండుతున్న ఎండల కారణంగా ప్రజలు చల్లని పానీయాలతో పాటు బీర్ వైపు మొగ్గు చూపుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఏప్రిల్ 2025తో పోలిస్తే ఏప్రిల్ 2026లో బీర్ అమ్మకాలు 31.44 శాతం పెరిగాయి. గత ఏడాది ఏప్రిల్‌లో 22.73 లక్షల కేసులు అమ్ముడవగా, ఈ ఏడాది అదే నెలలో 29.88 లక్షల కేసులు విక్రయమయ్యాయి. అలాగే మే నెలలో కూడా అమ్మకాలు భారీగా పెరిగాయి. మే 2025లో తొలి 22 రోజుల్లో 16.42 లక్షల కేసులు అమ్ముడవగా, మే 2026లో అదే కాలానికి 22.21 లక్షల కేసుల అమ్మకాలు నమోదయ్యాయి. ఇది 35.27 శాతం వృద్ధిని సూచిస్తోంది. తీవ్రమైన ఎండలు, అధిక ఉష్ణోగ్రతలు, వేసవి సీజన్ ప్రభావంతో బీర్‌కు డిమాండ్ పెరిగిందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. సాయంత్రం వేళల్లో వైన్ షాపులు, బార్ల వద్ద వినియోగదారుల రద్దీ కూడా పెరిగినట్లు సమాచారం.

డి.సిఎం పవన్ కల్యాణ్‌తో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

నాలుగు వారాల్లో పనితీరు చక్కదిద్దుకోండి

పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశం

విజయవాడ, మే 23,ప్రభాతవార్తప్రతినిధి: పార్టీకి అప్రతిష్ఠను తీసుకుని వచ్చే అంశాలను సహించేది లేదనిఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.వ్యక్తిగత విషయాలతో బజారున పడటం బాధ్యత యుతమైన ఎంఎల్‌ఏ స్థాయిలో ఉన్న వారికి తగదన్నారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. పోలవరం ఎమ్మెల్యేగా ఆయన పని తీరుపై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. పోలవరం నియోజకవర్గం పరిధికి సంబంధించి పార్టీ దృష్టికి వచ్చిన విషయాలు, ఆరోపణలపై ఎమ్మెల్యేను పవన్ వివరణ అడిగినట్లు తెలుస్తోంది. తన వ్యక్తిగత విషయాలను కుటుంబ సభ్యులతో కలిసి కూర్చొని చక్కదిద్దుకొనేందుకు కొంత గడువు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరగా,నాలుగు వారాల్లోగా చక్కదిద్దుకోవాలని పవన్ సూచించినట్లు సమాచారం. పోలవరం నియోజకవర్గంలోని పంచాయతీల్లో అభివృద్ధి పనులకు ఇప్పటి వరకు రూ.147 కోట్లు కేటాయించారు. ఆ పనుల పురోగతిపైనా డిప్యూటీ సీఎం సమీక్ష చేశారు. పనుల సకాలంలో వేగంగా పూర్తి చేయకపోవడంపై పవన్ ప్రశ్నించారు. అధికారులను సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేస్తానని, వ్యక్తిగత వ్యవహారాలు చక్కదిద్దుకుంటానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు బాలరాజు చెప్పారు.

తిరుపతిలో రోడ్డు ప్రమాదం

- ఇద్దరు విద్యార్థులు దుర్మరణం

తిరుపతి(నారాయణవనం), మే 23 ప్రభాత వార్త ప్రతినిధి: తిరుపతి జిల్లా పుత్తూరు-చెన్నై జాతీయ రహదారిలోని నారాయణవనం మండలం వెత్తలతడుకు పంచాయతీ రాళ్లకాలువ బ్రిడ్జి వద్ద శనివారం సాయంత్రం మోటారుసైకిల్‌ను కారు ఢీకొంది.ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందారు. మృతి చెందిన వారిలో నారాయణవనం మండలం అరణ్యంకండ్రిగ పంచాయతీ గోవిందప్ప నాయుడుకండ్రిగ గ్రామానికి చెందిన ఎస్ యువరాజు(1'8), మరో విద్యార్థి ఎ యువరాజులుగా గుర్తించారు. అదే మోటారుసైకిల్‌పై ప్రయాణిస్తున్న మరో విద్యార్థికి తీవ్రగాయాలవడంతో పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు. ఈ ప్రమాద సంఘటనకు సంబందించి నారాయణవనం ఎస్ఐ గిరిబాబు కథనం మేరకు వివరాలు..జిఎన్‌కండ్రిగ గ్రామానికి చెందిన హరిబాబు కుమారుడు ఎస్ యువరాజు(18) డిగ్రీ మొదటి సంవత్సరం తిరుపతి ఎస్‌జి ఆర్ట్ కళాశాలలో చదువుతున్నాడు. వెంకటేష్ కుమారుడు ఎ యువరాజు ఇంటర్ చదువుతున్నాడు. అదే గ్రామానికి చెందిన ఉదయ్ డిగ్రీ చదువుతున్నారు. వీరు ముగ్గురు శనివారం సాయంత్రం స్థానకంగా వున్న శింగిరికోన లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి మోటారుసైకిల్‌లో వెళ్లారు. దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో రాళ్ల కాలువ బ్రిడ్జి వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న కారు మోటారు సైకిల్‌ను కొన్నది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడక్కడే దుర్మరణం చెందగా, మరోకరికి తీవ్రగాయాలు ఏర్పడినది. మృతదేహాలను పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి శవ పంచనామా కోసం తరలించారు. ప్రమాదానికి కారణమైన కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక ఎస్ఐ గిరిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తిరుమల సమాచారం

ముక్కోటి దేవతలకు ఆహ్వానంగా

ధ్వజారోహణ మహోత్సవం

తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి: వేద ఘోషలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణల నడుమ తిరుపతి గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ఉదయం మిథున లగ్నంలో ధ్వజారోహణ మహోత్సవంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గరుడ చిత్రం తో అలంకరించిన ధ్వజపటాన్ని ధ్వజ స్తంభంపై ప్రతిష్ఠించి బ్రహ్మోత్సవాలకు శుభారంభం పలికారు. అనంతరం స్వామి వారి ఆస్థానం ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి ధ్వజపటం, చక్రత్తాళ్వార్, పరివార దేవతలు వెండి తిరుచ్చిపై నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈ దివ్య ఊరేగింపుతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారే స్వయంగా పర్యవేక్షి స్తారనే ఆధ్యాత్మిక విశ్వాసం భక్తులను అలరించింది. అనంతరం అర్చకులు విష్వక్సేన ఆరాధన, వాస్తుహోమం, గరుడ లింగహోమం, గరుడ ప్రతిష్ఠ, రక్షాబంధనం తదితర వైదిక కార్యక్రమాలను నిర్వహించారు. మిథున లగ్నంలో ధ్వజారోహణం నిర్వహించి 18 గణాలు, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ఆ తరువాత ఉదయం 10.30 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులకు వైభవంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు.

వెంకన్నసేవలో విద్యాసాగరతీర్థస్వామి

తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం ఉడిపి కృష్ణాపురమఠం పీఠాధిపతి విద్యాసాగర తీర్థ స్వామి శిష్యులతో కలసి దర్శనం చేసుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు చేరుకున్న స్వామికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్‌రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించిన విద్యాసాగరతీర్థస్వామి శిష్యులతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రజలంతో భక్తితో ఉండాలని, స్వామినామస్మరణతోనే ముక్తికలుగుతుందని తెలిపారు.

మే 24న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి,మే 23ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి అనుబంధంగా ఉన్న తిరుపతి జిల్లా నారాయణవనంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ శుద్ధి మహోత్సవం ఈనెల 24న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం వైభవంగా నిర్వహించనున్నారు. ఉదయం 8.15 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఈ పవిత్ర కార్యక్రమం జరుగనుంది. 28 నుండి జూన్ 5వ తేదీ వరకు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందు ఆలయ పవిత్రత, శోభను మరింత పెంపొందించే ఉద్దేశంతో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆలయ సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి తదితరాలను శుద్ధి జలాలతో పరిశుభ్రం చేస్తారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ వంటి సుగంధ ద్రవ్యాలను కలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం అనంతరం మధ్యాహ్నం 2.30 గంటల నుండి భక్తులను సర్వదర్శనానికి అనుమతించనున్నారు.

తిరుమల చరిత్రలో రికార్డు స్థాయి దర్శనాలు

- 87,689 మంది భక్తులు పరవశం

తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం అత్యంత ప్రాధాన్యమైన విశిష్టమైన అభిషేకసేవలో రికార్డుస్థాయిలో భక్తులు దర్శనం చేసుకున్నారు. తిరుమల చరిత్రలోనే శుక్రవారం రోజు 80వేలమందికి మించి దర్శనాలు కల్పించలేదు. అలాంటిది ఓ వైపు వేసవిసెలవులు కొనసాగుతుండటం...సాధారణ సర్వదర్శనాలకు 30గంటలు సమయం నిరీక్షిస్తున్నా శుక్రవారం వేకువజామున గోవిందుని అభిషేకసేవలోనూ సామాన్యభక్తులను సర్వదర్శనంలో అనుమతించి దేవుని దర్శనం చేయించడంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయవర్గాలు సఫలీకృతులయ్యారు. శుక్రవారం వేకువజామున నుండి అర్ధరాత్రి వరకు 87,689 మంది భక్తులు ఇష్టదైవాన్ని సంతృప్తికరంగా దర్శించుకోవడం విశేషం.మేనెలలోనే 1వతేదీ శుక్రవారం రోజు 71,008మంది భక్తులు, 8వతేదీ శుక్రవారం 67,222మంది భక్తులు, 15వతేదీ 75,688మంది భక్తులు మాత్రమే మహాలఘులో శ్రీవారిని దర్శించుకున్నారు. అలాంటిది 22వతేదీ శుక్రవారం ఏకంగా 87,689 మంది భక్తులు దర్శనం చేసుకోవడం రికార్డుగా నమోదైంది. కానుకల రూపంలో హుండీ ఆదాయం కూడా 4.29కోట్లు రూపాయలు చేకూరింది. వేసవిసెలవుల్లోనూ అనూహ్యంగా తిరుమలకు చేరుకుంటున్న భక్తులకు సాఫీగా, సంతోష దర్శనం చేయించడంలో అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నారు.

వైభవంగా గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలు

తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి ఆధ్వర్యంలో తిరుపతిలోని గోవిందరాజ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలయ్యాయి. బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని ఆలయ పరిసరాలను దివ్య విద్యుత్ కాంతులతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. శ్రీహరి దశావతార మహిమను ప్రతిబింబించే ఈ ప్రత్యేక అలంకరణలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతూ బ్రహ్మోత్సవాల వైభవాన్ని మరింత రెట్టింపు చేస్తున్నాయి. అనంతపద్మనాభ స్వామి, మహావిష్ణువు దశావతార రూపాలను కళాత్మక విద్యుత్ కాంతులతో తీర్చిదిద్దారు. మత్స్యావతారం, కూర్మావతారం, వరాహస్వామి, నరసింహావతారం, వామనావతారం, పరశురామావతారం, బలరామావతారం, హనుమాన్ రూపాలు దర్శనమిచ్చేలా రూపొందించిన విద్యుత్ అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. రైల్వే స్టేషన్ సమీపంలో వామనావతారం, రాయలచెరువు గేట్ జంక్షన్ వద్ద బలరామావతారం, బేరీవీధిలో పరశురాముడు, పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం వద్ద హనుమంతుని దివ్య రూపాలు ఆధ్యాత్మిక కాంతులను వెదజల్లుతున్నాయి. రామావతారం, కృష్ణావతారం, కల్కి అవతారం రూపాలు భక్తులకు భగవద్భక్తిని మరింతగా చాటుతున్నాయి. నాలుగు మాడవీధుల్లో విద్యుత్ ఆర్చ్‌లు, ఫ్లడ్‌లైట్లు, శోభాయమాన తోరణాలు, బాంబ్ స్టిక్స్, నడకదారుల వెంట ప్రత్యేక విద్యుత్ పందిళ్లు ఏర్పాటు చేశారు.

పద్మావతి అమ్మవారి ఆశీస్సులందరిపై ఉండాలి

- టిడిపి నేత దేవినేని ఉమా మహేశ్వరరావు

తిరుపతి,మే 23ప్రభాతవార్తప్రతినిధి: సిరుల తల్లి తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని, అమ్మవారి కరుణాకటాక్షాలతో రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని మాజీమంత్రి, టిడిపి నేత దేవినేని ఉమా మహేశ్వరరావు ఆకాంక్షించారు. ఆయన కుటుంబంతో కలసి శనివారం ఉదయం తిరుచానూరుకు చేరుకున్నారు.ఆలయం వద్ద తుడ చైర్మన్ ,టిటిడి ఎక్స్ అఫిషియో మెంబర్ సి. దివాకర్ రెడ్డి దంపతులు ఉమా మహేశ్వరరావు దంపతులకు స్వాగతం పలికారు. ఆలయంలోపలకు చేరుకున్న వీరికి ఆలయ అర్చకులు అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

క్లైమేట్ ప్రిడెక్షన్ సెంటర్ తెలిపిన వివరాల ప్రకారం పసిఫిక్ మహాసముద్రంలో 0.5 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగింది. ఈ నెలఖరునాటికి ఇదిఒకటి నుంచి రెండు డిగ్రీలు వరకు పెరిగే అవకా శాలు 96శాతం వరకు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. అదే జరిగితే ఎల్‌నినో సూపర్ ఎల్‌నినోగామారి నవంబర్, జనవరిల మధ్యపరిస్థితులు ఘోరంగా తయారవుతాయని భయపడుతున్నారు. దీని ప్రకారం ఏయే ప్రాంతాలు తడిబారిన పడతాయి, ఏయే ప్రాంతాలు పొడిగా మారి కరవుతో ఎడారిల పరిస్థితులను తలపిస్తాయనేదిఅంచనా కూడా వేసినట్లు తెలుస్తోంది. ఆ అంచనాలను ఉదహరిస్తూ ప్రముఖ మెట్రలజీస్ట్ జాన్ బరానిక్ ప్రపంచవ్యాప్తంగా ఖండాలు, ప్రాంతాల వారీగా నివేదికను వెల్లడించారు. ఆయన నివేదిక ప్రకారం ఆసియాఖండంలో పొడివాతావరణం తీవ్ర మవుతుంది. సూపర్ ఎలినినో పసిఫిక్ సముద్రంలో బలపడుతుందని ఆయన ధ్రువీకరించారు. సాధారణంగా పశ్చిమాసియా, తూర్పు ఆసియాలతోపాటు భారతదేశంలోనూ సాధారణ పరిస్థితుల్లో జూన్ నుంచిజనవరిల మధ్య మంచివర్షాలు కురవాల్సి ఉంది. కానీ ఇప్పుడు ఉష్ణోగ్రతలు పెరుగుతూ, రుతుపవనాలు దాదాపు అంతరించిపోయేవాతావరణం నెలకొంటోంది. దీని వలన భారీ వర్షాలు పడే ప్రాంతాలు సైతం వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని జాన్ తననివేదికలో పేర్కొన్నారు. ఫలితంగా రాయలసీమ జిల్లాల్లో వాతావరణం అనుకూలించక కరవు పరిస్థితులతో నీటిప్రభావం ఫలితంగా కరవులుఏర్పడి వ్యవసాయం దెబ్బతింటుందన్నారు. ఈ ప్రభావం వర్షాకాలం అనంతరం వచ్చే శీతాకాలం పైన కూడా ప్రభావం చూపుతుందని అంచనా వేశారు. అంటే శీతాకాలంలో చలి తక్కువగా ఉంటుందని మనం అనుకోవచ్చు. మొత్తానికి ఈ అంచనాలే వాస్తవం అయితే తీవ్ర కరవు పరిస్థితులను ఎదుర్కోవడానికి ప్రజలు, ప్రభుత్వం ముఖ్యంగా రాయలసీమ రైతులు సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉంది.

ఎల్‌నినో సూపర్ ఎల్‌నినోగా మారనుందా?

రాచమల్ల భోగేశ్వర్ రెడ్డి

వాతావరణ ఉష్ణోగ్రతల్లో ఏర్పడుతున్న పరిస్థితులు ఆధారంగా ఎల్‌నినో ప్రభావం ఎక్కువ వర్షాభావ ప్రాంతంగా గుర్తింపు ఉన్న రాయలసీమ జిల్లాలపై తీవ్రంగా పడుతుందా అన్నది రైతుల్లో ఆందోళన నెలకొంది. ఎల్‌నినో రాబోయే రోజుల్లో సూపర్ ఎలిమినోగా మారే అవకాశం లేకపోలేదని కొందరు శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో రాయలసీమ జిల్లాలపై ఆ ప్రభావం ఏ మేరకుఉంటుంది. నిజంగానే ఎల్‌నినో ప్రభావం ఉంటుందని అనుకుంటే ఎలాంటి పంటలు సాగు వేసుకోవాలి? అందుకు ముందస్తుగా చర్యలేం తీసుకోవాలన్నది సీమరైతుల్లో బలంగా చర్చ సాగుతోంది. ఎల్‌నినో ప్రభావం దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలపై ఏదో విధంగా ప్రభావం చూపే అవకాశం ఉన్నప్పటికీ వర్షాభావ ప్రాంతమైన రాయలసీమ జిల్లాలపై ఇంకా ఎక్కువ చూపే అవకాశం ఉందని రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. రాయలసీమ జిల్లాల్లో దాదాపు 34 లక్షల హెక్టార్ల సాగు భూమి 85 లక్షల ఎకరాల భూమి ఉంది. ఇందులో అనంతపురం శ్రీసత్యసాయి జిల్లాల్లో దాదాపు పది లక్షల హెక్టార్ల సాగు భూమి, కర్నూలు నంద్యాల జిల్లాల్లో ఆరు నుంచి ఏడు లక్షలు ఎట్టాల సాగు భూమి, వైయస్సార్ కడప జిల్లాలో నాలుగు లక్షల హెక్టార్ల సాగు భూమి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో దాదాపు 3.9 లక్షలు హెక్టార్ల సాగు భూమి ఉంది. రాయలసీమ జిల్లాల్లో 15 నుంచి 20 శాతం భూములకు మాత్రమే చెరువులు, కాలువల ద్వారా శాశ్వత సాగునీరు అందుతుంది. దీంతో 80 శాతం సాగు భూములకు వర్షాధారంగా మెట్ట పంటలపైనే రైతులు ఆధారపడతారు. ఈ పరిస్థితుల్లో ఎల్‌నినో ప్రభావం వల్ల వచ్చే ఖరీఫ్‌సీజన్లో వర్షపాత పరిస్థితులు ఎలా ఉంటాయో అన్నది సీమ రైతుల్లో ఆందోళన నెలకొంది. ఇప్పటికే అనంతపురం శ్రీ సత్యసాయి లాంటి జిల్లాల్లో పలు మండలాల్లో భూగర్భ జలాలు పలు మండలాల్లో ఆందోళనకర పరిస్థితిలో ఉన్నాయి. వర్షాభావ పరిస్థితుల వల్ల గతంలో ఎన్నో కరవు కాటకాలను సీమ ప్రజలు ఎదుర్కొన్నారు. గత రెండు దశాబ్దాల కాలాన్ని పరిశీలిస్తే రాయలసీమ జిల్లాలో 2002-2003, 2004-2005, 2009-2010, 2011-2012, 2014-2015, 2018-2019 సంవత్సరాల్లో కరవులు వచ్చినట్లు గత పాలక ప్రభుత్వాలు కూడా గుర్తించాయి. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పులు వల్ల ఎల్‌నినో సూపర్ ఎల్‌నినోగా మారుతూ వస్తే సీమ ప్రజల ముఖ్యంగా రైతుల పరిస్థితి ఏంటి అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న చర్చ వల్ల అవకాశం ఉందని ఇటీవల ప్రకటించింది. ఐఎండి తన అంచనాలను శాస్త్రీయంగా ప్రకటిస్తుంది. ఉపగ్రహ అధ్యాయనం ద్వారా వాతావరణ మార్పులను రాడార్ గుర్తిస్తుంది. దాని ఆధారంగా అధ్యయనాలు వెల్లడిస్తారు. గతం కన్నా ఇప్పుడు శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం ఎక్కువగా అందుబాటులోకి రావడం, వాతావరణ పరిస్థితులను ముందుగానే పసిగడుతున్నారు. పసిఫిక్ మహాసముద్రంలో ఏప్రిల్, మే నెలలో జరిగే మార్పులు ప్రపంచవాతావరణాన్ని ఏవిధంగా ఉండాలనేది నిర్దే

రానున్న వర్షకాలంలో మన ప్రాంతంలో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందా? ఆమె రైతులు ఎక్కడ చూసినా చర్చించుకుంటున్నారు. ఇప్పటికే ఫసిఫిక్ మహా సముద్రంలో నెలకొంటున్న వాతావరణ మార్పులను బట్టి ప్రపంచ వ్యాప్తంగా ఎల్‌నినో విస్తరించే ప్రభావం ఉంటుందని అంతర్జాతీయ వాతావరణ సంస్థలు హెచ్చరించాయి. మన భారత వాతావరణ సంస్థ ఐఎండి ప్రకటించిన వర్షపాత వివరాలు ప్రకారం దేశంలో తక్కువ వర్షాలు లేదా సాధారణం కన్నా తక్కువగా పడే శిస్తాయి. ఈసముద్రంలో ఉపరితల ఉష్ణోగ్రత తక్కుగా ఉంటే లానినో అంటారు. దీనివల్ల అధిక వర్షాలు, వరదలు సంభవిస్తాయి. దాదాపు గత కొన్నేళ్లుగా మనం లానినోనే ఎదుర్కొంటున్నాము. అక్కడి సముద్రంలో ఉపరితల ఉష్ణోగ్రత పెరిగితే ప్రపంచ వ్యాప్తంగా వాతావరణంలో ఎల్‌నినో ఏర్పడుతుంది. దీనివల్ల రుతుపవనాలు దిశ, దశ మార్చుకొని గందరగోళంగా మారిపోయి సకాలంలో వర్షాలు పడకపోవడం, లేదాతక్కువగా కురవడం లాంటిది సంభవిస్తుంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1999, 2003 సంవత్సరాల మధ్య ఎల్‌నినో ప్రభావం తీవ్రమై భయంకరమైన కరవులను రైతులు, ప్రజలు చవిచూశారు అని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈఏడాది కూడా ఎల్‌నినో సంభవిస్తుందని అంచనా వేయగా తాజాగా ప్రముఖ మెట్రాలజీస్ట్ క్రిష్ డోల్స్ తన అధ్యాయనం ప్రకారం ఎల్‌నినో వేగంగా బలపడుతూ విస్తరిస్తోందని అంచనాలకన్నా తీవ్ర స్థాయిలో ఉందని నివేదించారు. ఇంతవరకు ఎప్పుడు లేని విధంగా సూపర్ ఎల్‌నినో కావొచ్చని డోల్స్ అంచనా వేశారు. ఆయన కథనాన్ని అంతర్జాతీయ సీఎన్ఎన్ వెథర్ చానెల్ ఈ నెల 15వ తేదీన ప్రముఖంగా టెలికాస్ట్ వేసింది అని తెలియవచ్చింది. ఎల్‌నినోలో రెండు మూడు మార్పులను గమనించడమే కాకుండా పసిఫిక్ సముద్రంపై బాగా బలంగా విస్తరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు, దీనివల్ల గాలులు దిశ, దశ పూర్తిగా మారిపోయి వాతావరణం పొడిగా అవుతోంది. తద్వారా రుతుపవనాలు బలపడే అవకాశాలు తగ్గిపోయాయి. మనకు పసిఫిక్ సముద్రం నుంచి ఇండియన్ ఓషియన్ మీదుగాశ్రీలంక, మాల్దీవుల నుంచి అరేబియా సముద్రానికి రుతుపవానాలు విస్తరిస్తాయి. అక్కడి నుంచి కేరళ తీరానికి తాకి తద్వారా దేశం అంతా విస్తరిస్తాయి. కాస్తా అటు ఇటుగా మేనెలాఖరుకు కేరళ తీరానికి రెండు తెలుగురాష్ట్రాలకు ముఖ్యంగా రాయలసీమ జిల్లాలకు చేరడానికి వారం, పదిరోజులు పడుతుంది. ఈ ఏడాది మే 29నాటికి కేరళ తీరానికి తాక వచ్చని ఐఎండి ప్రకటించింది. ఎల్‌నినో బలపడి విస్తరిస్తే రుతుపవనాలు తీరాన్ని సకాలంలో తాకినప్పటికీ వర్షాలు పడే అవకాశాలు తగ్గిపోతాయి. వర్షాలు పడినప్పటికీ తక్కువగా కురవడం లేదా తక్కువ రోజులు పడడం సహజంగా మారిపోతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే వాతావరణంలో ఉష్ణోగ్రత పెరిగి, గాలిలో తేమశాతం తగ్గిపోవడం లాంటి కారణాలవల్ల పొడివాతావరణం విస్తరించి కరవు పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇదే జరిగితే మన దేశంలో వర్షాధారంగా పంటలు పండించే ప్రాంతాలు ఎడారులుగా మారిపోతాయి. నదుల్లో నీటి లభ్యత తగ్గి జలాశయాలు వెలవెలపోతాయి. తద్వారా ఆయకట్టుకునీరు లభించదు. పంటలు పండవు. ఆఖరికి తాగు నీటి సమస్య సైతం ఎదురవుతుంది. దీని ప్రభావం వ్యవసాయ ఉత్పత్తిపైనే ఎక్కువ పడుతుందని మేధావులు అభిప్రాయపడు తున్నారు. ఈపరిస్థితుల్లో ఎల్‌నినోఎదురైతే రైతులు ఇబ్బందిపడతారు. ●

తమిళనాడు

కొత్త 'గేమ్' మొదలు!

మెరిసేదంతా బంగారం కానట్లే.. ముఖ్యమంత్రిపదవి కూడా అందరికీ పూల కిరీటం కాదు. కొందరికి ఆ పూల మధ్య ముళ్లు కూడా తగులుతూంటాయి, గుచ్చుకొని బాధ పెడుతూంటాయి. రెండు వారాల క్రితం తమిళ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన జోసెఫ్ విజయ్‌కి ఈ విషయం కొంచెం కొంచెం అర్థమవుతున్నట్లే కనిపిస్తోంది. ఇటీవల ఐదు అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో మిగిలిన నాలుగు చోట్ల సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడగా, ఒక్క తమిళనాట మాత్రమే 'అతుకుల బొంత' తయారయింది. ఎన్టీఆర్, ఎమ్జీఆర్ తర్వాత నిజంగానే విజయ్‌కి ప్రజలు అద్భుతమైన అవకాశం ఇచ్చారు. పెట్టిన పార్టీని రెండేళ్ల లోపునే అధికారంలోకి తెచ్చారు. గతంలో శివాజీ గణేశన్, విజయ్ కాంత్, రజనీకాంత్, కమల్ హాసన్ వంటి అగ్ర సినీ నటులు కూడా ఇలాంటి ప్రయత్నమే చేసినా, వారికి ఇవ్వని సువర్ణావకాశం ప్రజలు విజయ్‌కి పువ్వుల్లో పెట్టి అందించారు. కానీ ఆ పూల మధ్య మిగిలిన కొన్ని ముళ్లే ఇప్పుడు విజయ్‌ని ఎక్కువగా బాధిస్తున్నట్లనిపిస్తుంది. కొన్ని నిర్ణయాలు తీసుకోవడం, అంతలోనే వాటిని ఉపసంహరించుకోవడం అనుభవ రాహిత్యం వల్లనే. ముఖ్యమంత్రి హోదాలో తీసుకునే నిర్ణయాలకు తగిన మద్దతు లభించనప్పుడు ఆ సీటులో కూర్చున్నవారెవరికైనా ఎంత కష్టంగా ఉంటుందో విజయ్‌కి ఇప్పుడిప్పుడే అనుభవంలోకి వస్తోంది. ముఖ్యమంత్రి సింహాసనంపై కూర్చున్న వారికి ఎప్పుడైతే తగిన 'సొంత బలం' లేదో, అప్పుడు చుట్టూ ఉండే 'మిత్రులు' ఆడే ఆట కూడా భిన్నంగానే ఉంటుంది. ఇప్పుడదే కనిపిస్తోంది. 'మిత్రుల' పేరుతో విజయ్ చుట్టూ చాలామందే చేరారు. వారంతా ప్రత్యర్థి పార్టీ మిత్రులు. ఎవరి వద్దకు వెళ్లకూడదనుకున్నారో చివరికి వారి మద్దతునే విజయ్ కోరారు. 35 శాతం ఓట్లిచ్చిన ప్రజలు మరో పది సీట్లు ఇవ్వకపోవడంతో వాటి కోసం విజయ్ పడరాని పాట్లు పడ్డారు. పది రోజుల పాటు కంటిపై కునుకు లేకుండా ప్రయత్నించారు. ఆ 'పది' కనిపిస్తే గాని తాను ఆహ్వానించబోనని గవర్నర్ భీష్మించడంతో విజయ్ తొక్కని గడప లేదనే చెప్పాలి. కరుణానిధి పార్టీతో కొన్ని దశాబ్దాల పాటు కలిసి నడిచిన

ఎ.వి.వి ప్రసాద్

కాంగ్రెస్ ఆ 'గొడుగు' బయటకు వచ్చి టివికె గూటికి చేరడంతో విజయ్‌కి నిజంగానే తొలుత పెద్ద బలం చేకూరినట్లయింది. ఆ పార్టీకి ఉన్నవి ఐదు సీట్లే అయినా, ఓ జాతీయ పార్టీ తమ వెంట ఉందనే అభిప్రాయం విజయ్‌కి బలం పెంచింది. అయినా 'నంబర్' చాలక డిఎంకె లోని మరికొన్ని మిత్రపక్షాల మద్దతు కోసం విజయ్ ఎడతెగని ప్రయత్నాలు చేశారు. చివరికి ఐయుఎంఎల్, సిపిఎం మద్దతు ఇచ్చినా ఇంకా రెండు సీట్ల దూరంలో విజయ్ నిలబడ్డారు. ముప్పుతిప్పలు పెట్టి చివరికి ఆ రెండు సీట్లను విసికె ఇచ్చాక విజయ్ పీఠం అధిష్ఠించి బల పరీక్షకు సిద్ధమయ్యారు. ఆ దశలో ఆయనకు అనూహ్యంగా 144 మంది సభ్యుల మద్దతు

ముఖ్యమంత్రి విజయ్

లభించడంతో తన 'బలం' పై ఆయన భారీగానే ఆశలు పెంచుకున్నారు. అయితే అసలు 'ఆట' కూడా అప్పుడే మొదలయింది. అన్నాడిఎంకె లోని రెబెల్ వర్గం 26 మంది విజయ్‌కి మద్దతు ఇవ్వడంతో గేమ్ మారింది. అదొక పెద్ద ఆట అని తర్వాత పరిణామాలను బట్టి తెలుస్తోంది. డిఎంకె అధినేత స్టాలిన్ గతవారం ఒక ప్రకటన చేస్తూ విజయ్ ప్రభుత్వం ఏ క్షణంలోనైనా కూలిపోతుందనీ, మధ్యంతర ఎన్నికలకు సిద్ధంగా ఉండాలనీ పార్టీ కార్యకర్తలకు పిలుపునివ్వడం కూడా పెద్ద సంచలనమే సృష్టించింది. ఆట మరో మలుపు తిరుగుతోందని అప్పుడే అనిపించింది. ఎందుకంటే, విజయ్ చుట్టూ ఉన్న మిత్రులందరూ డిఎంకె వర్గమే. విజయ్ ప్రభుత్వం డిఎంకె మిత్రులపై ఆధారపడి నడుస్తోందనీ, అందువల్ల అతడు జాగ్రత్తగా వ్యవహరించాలనీ స్టాలిన్ చేసిన హెచ్చరిక ప్రకంపనలు సృష్టించింది. ఆ వెంటనే విజయ్ గత బుధవారం మంత్రి వర్గాన్ని విస్తరించి కొత్తగా 23 మందిని చేర్చుకున్నారు. వారిలో ఇద్దరు కాంగ్రెస్ వారు కావడం విశేషం. అక్కడితో ఆగకుండా, 48 గంటలు తిరగకుండానే శుక్రవారం మరో ఇద్దరిని కేబినెట్‌లోకి తీసుకున్నారు. దానితో మొత్తం మంత్రులసంఖ్య35కు పెరిగింది. ఐయుఎంఎల్, విసికె పార్టీల నుంచి కూడా కేబినెట్ లోకి రావడంతో అన్నాడిఎంకె రెబెల్స్ కూడా మంత్రి పదవుల కోసం ఆశపడ్డారు. విజయ్ అందుకు కూడా సిద్ధమైనా, సిపిఎం, విసికె వ్యతిరేకించడంతో మళ్లీ వెనక్కి తగ్గారు. ఇప్పుడిది కొత్త సమస్యగా మారింది. ఇక తమకు మంత్రి పదవులు రావని భావించిన అన్నా డిఎంకె రెబెల్స్ మళ్లీ ప్లేటు మార్చి తాము తమ పార్టీ లోనే ఉన్నామనీ, జయలలిత ప్రభుత్వాన్ని మళ్లీ చూస్తామనీ ప్రకటించడం ఆట ఎటు తిరుగుతోందో తెలుపుతోంది. ఈ కథ నడవడానికి ముందు, రజనీకాంత్ స్టాలిన్‌తో సమావేశం కావడం ఒకసారి గుర్తుచేసుకోవలసి ఉంది. బిజెపి ఆలోచన మేరకు అన్నాడిఎంకె, డిఎంకె మధ్య సయోధ్య కోసం ఆ భేటీ జరిగినట్లు అనుకొన్నారు. దానిలో వాస్తవం లేకపోలేదు. స్టాలిన్ తాజాగా చేసిన హెచ్చరిక, అంతకు ముందు జరిగిన ఆ భేటీ, అన్నాడిఎంకె రెబెల్స్ ప్లేటు మార్చడం తేలికగా తీసివేసే విషయాలు కావు. డిఎంకె సిగ్నల్ ఇస్తే 'మిత్రుల' అభిప్రాయాలు మారిపోవచ్చు. వైరి వర్గాలైన డిఎంకె, అన్నా డిఎంకె మధ్య సయోధ్య కుదురుతుందా, లేదా అన్నది ఇప్పుడే చెప్పలేం. అది విజయ్‌పాలన తీరుపై ఆధారపడి ఉంటుంది. అప్పుడు 'గేమ్' మళ్లీ మొదటికి రావచ్చు. చెప్పలేం. రాజకీయాల్లో ఎవరూ ఎవరికీ 'నిత్య మిత్రులు'కారు. అదే విధంగా శత్రువులూ కారు. ఎవరి ఆట వారిది. ఎన్నికల్లో కంటే ఈ ఆటలో గెలవడమే విజయ్ వ్యూహ నిపుణతకు అసలైన పరీక్ష. అభిమాన సంఘాలు ఎన్నికల్లో ఓట్లు తెచ్చాయి కానీ పాలనలో పదవి చేజారకుండా నిలబెట్టగలవా! ఆట ఎలా మారుతుందో చూడాలి. ●

హంగేరీ

సంస్కరణల దిశగా కొత్తపాలన!

మధ్యయూరోప్‌లో ఏడుదేశాల సరిహద్దులు కలిగి ఉన్న అతి చిన్నదేశం హంగేరీలో కమ్యూనిస్టుల పాలన తర్వాత మొదటిసారి స్వేచ్ఛగా ఎన్నికలు జరిగాయి. పీటర్ మాగ్యార్ దేశ నూతనప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దీనితో అప్పటి వరకూ ఉన్న నియతృత్వ పాలన శకానికి తెర పడింది. 16 ఏళ్లపాటు తన నిరంకుశ పాలనతో దేశాన్ని శాసించిన విక్టర్ ఓర్బాన్ గత నెలలో జరిగిన ఎన్నికలలో, మాగ్యార్‌కు చెందిన టిస్జా పార్టీ, ఓర్బాన్ జాతీయవాద పార్టీ అయిన ఫిడెజ్‌ను అనూహ్యంగా ఓడించింది. హంగేరీ కమ్యూనిజం అనంతర చరిత్రలో పార్లమెంటులో మరే ఇతర పార్టీ కంటే కూడా ఎక్కువ ఓట్లు సాధించింది. టిస్జా పార్టీకి పార్లమెంటులో మూడింట రెండు వంతుల మెజారిటీ లభించడంతో ఓర్బాన్‌కు ఓటమిని అంగీకరించక తప్ప లేదు దీనికితోడు ప్రపంచ దేశాలు కూడా ఎన్నికలను స్వాగతించాయి. అలాగే మాగ్యార్ ప్రధాని ఎన్నికపైనా శుభాకాంక్షలు తెలియజేస్తుండటంతో ఇప్పుడు ఓర్బాన్ భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతోంది. ప్రపంచంలోని ప్రతి స్వేచ్ఛాభిమాని హంగేరియన్‌గా ఉండాలని కోరుకుంటున్నారు. అత్యంత క్రూరమైన నిరంకుశత్వాన్ని కూడా అత్యంత సామాన్య, రక్తమాంసాలు గల ప్రజలే ఓడించగలరని మీరు దేశానికి, ప్రపంచానికి స్పష్టం చేసారని మాగ్యార్ తొలి ప్రసంగంలో పేర్కొనడం చూస్తుంటే ఇకదేశంలో నియంతృత్వ పాలనకు కాలం చెల్లిందన్న హెచ్చరికలు చేసినట్ల నిపించింది. హంగేరీ నూతన నాయకుడిగా, ఓర్బాన్ పాలనలో తీవ్రంగా దెబ్బతిన్న ప్రజాస్వామ్య సంస్థలను, ప్రభుత్వ అధికారాల సమతుల్యతను పునరుద్ధరిస్తానని, అవినీతిపై ఉక్కు పాదం మోపాల్సిందేనని మాగ్యార్ ప్రతిజ్ఞ చేశారు. ఆయన పరిపాలన యూరోపియన్ యూనియన్‌లోని రాజకీయ గతిని మార్చివేస్తుందని భావిస్తున్నారు. అక్కడ మాజీప్రధానమంత్రి కీలక నిర్ణయాలను, పొరుగు దేశమైన ఉక్రెయిన్‌కు మద్దతుకు సంబంధించిన నిర్ణయాన్ని, తరచు వీటో చేస్తూ రష్యాకు చేరువ అయిన ఓర్బాన్ విధానాలు పునఃసమీక్షిస్తానని ప్రకటించిన మాగ్యార్ ఆ దిశగా దూసుకుపోతున్నారు. కేవలం రెండేళ్లక్రితమే టిస్జా పార్టీని స్థాపించి

గన్ని మోహన్

అధికారంలోకి తెచ్చిన మాగ్యార్ టిస్జాకు అపూర్వ విజయం తెచ్చారు. హంగేరీలోని 199 స్థానాలు గల పార్లమెంట్‌లో, టిస్జా ఇప్పుడు 141 స్థానాలను సాధించింది. ఓర్బాన్ ఫిడెజ్‌కేడీఎన్‌పీ కూటమి 135 నుండి 52 స్థానాలకు పడిపోయి అధికారం కోల్పోయింది. తన ప్రమాణస్వీకారాన్ని, ఓర్బాన్ శకం ముగింపును పురస్కరించుకుని, కొస్సూత్ స్క్వేర్‌లో జరిగే 'పాలన మార్పు' వేడుకకు హాజరు కావాలని మాగ్యార్ హంగేరియన్లకు పిలుపునిచ్చారు. సామాజిక సమీకరణల ప్రకారం విభజించి పాలించే తీరును తాను అనుసరించబోనన్న వాగ్దానం చేయడంతో ప్రజలు మాగ్యార్‌కు ఓట్లవర్షం కురిపించారు. ఇప్పటివరకూ మహిళలకు

పీటర్ మాగ్యార్

ప్రాతినిధ్యం అంతంతమాత్రంగానే ఉండేది. కానీ మాగ్యార్ హయాంలో హంగేరి పార్లమెంటులో 54మంది మహిళా చట్టసభ్యులున్నారు. వీరిలో ఎక్కువ మంది టిస్జా పార్టీకి చెందినవారే కావడం గమనార్హం. ఈప్రాతినిధ్యం హంగేరి చరిత్రలోనే అత్యధికమని నిపుణులు సైతం అంగీకరించారు. ప్రత్యేకించి ఉక్రెయిన్‌పై అనుసరించే వైఖరుల్లో గతంలోని ఓర్బాన్‌రష్యావైపునకు వెళ్లడం హంగేరీ ప్రజలకు ఎంతమాత్రం రుచించలేదు. ఉక్రెయిన్‌లో గడచిన మూడున్నరేళ్లుగా సాగుతున్న యుద్ధకాండపై హంగేరీ వాసుల్లోనూ ఉక్రోషం పెరుగుతోంది. అందువల్లనే నియంతృత్వ వాదిగా ముద్రపడిన ఓర్బాన్‌ను ఈసారి ఖచ్చితంగా ఓడించి తీరాలన్న పట్టుదలతోనే మాగ్యార్‌కు పట్టం కట్టారు. ఓర్బాన్ పాలనలో, యూరోపియన్ యూనియన్‌లోని దాదాపు అన్ని ఇతర 26దేశాలతో పోలిస్తే ప్రభుత్వంలో మహిళల సంఖ్య తక్కువగాఉండేది. మహిళలు ఈ కొత్త, అందమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అందుకేవారి ప్రాతినిధ్యం పెంచినట్లు మాగ్యార్ స్వయంగా ప్రకటించారు. యూరోపియన్ యూనియన్‌తో సంబంధాలను పునరుద్ధరించడం ఓర్బాన్ తెగిపోయేంత వరకు నెట్టిన యూరోపియన్ యూనియన్‌తో తన దేశ సంబంధాలను పునరుద్ధరిస్తానని, ఓర్బాన్ రష్యాకు మరింత దగ్గరవ్వడంతో పాశ్చాత్య ప్రజాస్వామ్య దేశాల సరసన హంగేరి స్థానం ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో దానికి పూర్వ వైభవాన్ని తెస్తానని మాగ్యార్ హామీ ఇచ్చారు. అంతేకాదు పార్లమెంటు భవనంపై తొలిసారి ఈయు జెండాను ఎగురవేసారు. హంగేరికి స్వేచ్ఛా ప్రజాస్వామ్య వాతావరణం కల్పిస్తానని హామీలు కుమ్మరించిన మాగ్యార్‌కు ముందున్న ముళ్లబాటలో సవాళ్లు కూడాఅధికమే. శాంతిభద్రతలు, అవినీతి ఆందోళనల కారణంగా ఓర్బాన్ హయాంలో స్తంభింపజేసిన హంగేరికి చెందిన సుమారు 20 బిలియన్ డాలర్ల ఈయూ నిధులను ముందు విడుదలచేయించాలి. గత నాలుగేళ్లుగా సంక్షోభంలో చిక్కుకున్న హంగేరి ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి నిధులు చాలా అవసరం. అంతేకాకుండా వీలైనంత త్వరగా రష్యాప్రభావాన్ని దేశంపై పడకుండా చూసుకోవాలని కూడా ఆయనకు ప్రజలనుంచి వత్తిడి వస్తోంది. టిస్జాకు ఓటు వేసిన దాదాపు 34 లక్షల మంది హంగేరియన్లలో చాలామంది, పదవీ విరమణ చేస్తున్న ప్రభుత్వం దుష్ప్రవర్తనగా భావిస్తున్న దానికి ఫిడెజ్ అధికారులు వారి వ్యాపార మిత్రులను జవాబుదారీగా చేయాలని మాగ్యార్‌ను డిమాండ్‌చేస్తున్నారు. ఓర్బాన్ పదవీ కాలంలో దుర్వినియోగం చేయబడిన ప్రజా నిధులను దర్యాప్తుచేసి, తిరిగి రాబట్టే బాధ్యతతో కూడిన జాతీయ ఆస్తుల రికవరీ, పరిరక్షణ సంస్థ ఏర్పాటుచేసి దేశ ఆర్థికపరిస్థితిని గాడిలోకి తెస్తానని చెపుతున్న ప్రధానికి దేశ ప్రజల నుంచి ఆయనకు సంపూర్ణ మద్దతు లభిస్తున్నా ఈయూ నుంచి ఎదురయ్యే సహకారమే ఇప్పుడు ఆయనకు అత్యంత కీలకం అవుతోంది. ●

నీట్ రద్దుతో విద్యార్థుల కలలకు విఘాతం!

తండ సదానందం

సమాజంలో అత్యంత గౌరవం, హోదా, ప్రతిష్టలు కలిగిన వృత్తి అంటే వైద్యవృత్తి. ప్రాణాలను రక్షించే వారు వైద్యులు. అటువంటి వృత్తిని చేపట్టడానికి విద్యార్థులు బాల్యం నుండే కలలు కంటారు. కలలు కనడమే కాదు వానిని సహకారం చేసుకోవడానికి ఎంతో కష్టపడతారు. విద్యార్థులు మాత్రమే కాదు, వారి తల్లిదండ్రులు కూడా ఎంతో త్యాగం చేయవలసి ఉంటుంది. వైద్య వృత్తిలోకి ప్రవేశించడానికి దేశవ్యాప్తంగా నిర్వహించే నీట్ పరీక్షను రాయవలసి ఉంటుంది. అందుకుగాను లక్షలాది రూపాయలు కుమ్మరించి కార్పొరేట్ కళాశాలలో ఇంటర్‌తో పాటు నీట్ కోచింగ్ తీసుకుంటేనే సీటుసాధించడం సాధ్యమవుతుంది. కాలచక్రంతో పరిగెత్తుతూ లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి నిరంతరం శ్రమించి నీట్‌పరీక్ష బాగానే రాశాము, డాక్టర్ అవుతామని కలలు కంటుంటే ,వారి నెత్తిన పిడుగు పడ్డట్టు నీట్ రద్దు వార్తవచ్చింది. నీట్ ప్రశ్నపత్రం లీక్ అయిందని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అక్రమార్కులకు లాభం జరగకూడదని సదుద్దేశంతో నీట్ రద్దు చేస్తున్నామని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వాహకులు, సంబంధిత విద్యా మంత్రి చావు కబురు చల్లగా అది కూడా విద్యార్థుల ప్రయోజనం కొరకు పాటుపడుతున్నట్లు ప్రకటించడం మొసలి కన్నీరు కార్చడమే. పరీక్ష రద్దు చేయడం వల్ల విద్యార్థులకు మేలు కలుగుతుందా? అహోరాత్రులు కార్పొరేట్ కళాశాలలో తిని తినక చిక్కిశల్యమై, అమ్మానాన్నలు నగలు, ఆస్తులు అమ్మి ఫీజుకడితే ఆ గుండె భారాన్ని తమలోనే దిగమింగుకొని, వారి కష్టాన్ని గుర్తుచేసుకొని, వారి కలలను నెరవేర్చడానికి పరీక్ష బాగా రాసి సీటు వస్తుందని ఆశిస్తున్న విద్యార్థులకు ఆశనిపాతం. ఈ నెల మూడున దేశవ్యాప్తంగా 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షకు 23 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 96.92 హాజరైనారు. తాజాగా నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ అయిందని రద్దు చేస్తే అది తట్టుకోలేక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. విద్యార్థుల బలిదానం కొత్తేమీకాదు, ప్రతి ఏటా ఎంతోమంది విద్యార్థులు ఒత్తిడిని తట్టుకోలేక బలవన్మరణాలకు పాల్పడుతూనే ఉన్నారు. నీట్ పరీక్ష లీక్ అనేది ప్రతి ఏటా ఉత్తరాది రాష్ట్రాలలో జరుగుతుందని నిపుణుల అభిప్రాయం. ఈసారి చేత్తో రాసిన ప్రాక్టీస్ క్యూస్షన్ బ్యాంకులో 281 ప్రశ్నలుంటే 138 ప్రశ్నలు పరీక్షలు వచ్చాయి ఈ పేపరు పరీక్షకు ముందే రాజస్థాన్లో బాగా సర్క్యులేట్ అయింది. నీట్‌పరీక్ష దేశవ్యాప్తంగా 2017 నుండి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. కానీ ఆది నుండి అక్రమాలు జరుగుతున్నాయి. 2024లో భారీ కుంభకోణం, 2025లోను లీక్ అయిందనే వార్త ఇప్పుడు వెలుగులోకి వస్తుంది. 2026 లో మళ్లీ పూనే కేంద్రంగా లీకై రాజస్థాన్ గుండా దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన బడా బాబులకు, కార్పొరేట్ కోచింగ్ సెంటర్లకు అందినట్లు తెలుస్తుంది. నీట్ పరీక్ష నిర్వహణలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పూర్తిగా వైఫల్యం చెందింది. ప్రతి ఏటా లీక్ అవ్వడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడడమే. ప్రతిష్టాత్మకంగా పకడ్బందీగా పారదర్శకంగా దేశవ్యాప్తంగా నిర్వహించాల్సిన పరీక్ష, పేలవంగా ప్రతిసారి లీక్ అవ్వడం అంటే విద్యార్థుల భవిష్యత్తు పట్ల, విద్యా వ్యవస్థ పట్ల నిర్వాహకులకు ఎంత శ్రద్ధ ఉందో అర్థం అవుతుంది. ఎన్ టి ఏ నుండి పేపర్ లీక్ అయితే పరీక్షను పారదర్శకంగా నిర్వహించేది ఎవరు? పేపర్ తయారీ కమిటీ మెంబర్లు పేపర్‌అమ్ముకుంటే పరీక్ష గోప్యతను కాపాడేదెవరు? దీని వెనుక పెద్ద ఎత్తున కోట్లాది రూపాయలు చేతులు మారడం, పెద్ద తలకాయల జోక్యం కూడా ఉండి ఉంటుంది. నీట్ పరీక్ష జరిగిన వెంటనే ప్రతి ఏటా ఆరోపణలు వెలువెత్తుతున్న దొరికితే దొంగ లేకపోతే దొర అన్న రీతిలో పరీక్ష కొనసాగుతూ వచ్చింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా విద్యార్థులు వారితల్లిదండ్రులు మొత్తంవ్యవస్థ ప్రభావితమైందని, పరీక్ష వ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉండేందుకు మళ్లీ పరీక్ష నిర్వహించాలని నిర్ణ



యించడం జరిగిందని, తప్పు జరిగిందని దానికి తాము బాధ్యత వహిస్తామని ఎన్‌టిఏ డైరెక్టర్ చెప్పడం విడ్డూరంగా ఉంది. విద్యార్థులు ప్రాణాలు కోల్పోతుంటే తప్పు జరిగింది అంటే సరిపోతుందా? బాధ్యత వహించడం అంటే వారి ప్రాణాలను వెనక్కి తేగలరా? ఉజ్వల భవిష్యత్తు కలిగిన మానవ వనరులుగా దేశానికి సేవ చేద్దామనుకున్నా వారి ప్రాణాలను హరించడం బాధ్యత వహిస్తామని వట్టి మాటలతో చెప్పడం, ప్రతి సంవత్సరం ఇలాగే పునరావృతం అవుతున్నను, మళ్లీ పునరావృతం కాకుండా చూస్తామనడం హాస్యాస్పదం. ఎన్టిఏ ఏర్పడిన నాటి నుండి ఏనాడు ఈ నీట్ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించిన దాఖలాలు లేవు. ప్రతిసారి ఏవో కొన్నిఆరోపణలు అక్రమాలతో నెట్టుకొస్తుంది. సాక్షాత్తు ఎన్ టి ఏ ఆధ్వర్యంలోని నీట్ కమిటీ మెంబర్ల ద్వారా లీక్ అవ్వడం, ఆ తయారీదారులు సొంతంగా కోచింగ్ సెంటర్లు నిర్వహించడాన్ని బట్టి పరీక్షా పారదర్శకతను అర్థం చేసుకోవచ్చు. ఒక హాస్టల్ నిర్వాహకుడు ఎన్ టి ఏ కు సమాచారమిచ్చేదాకా ఈ లీక్ వ్యవహారం వెలుగులోకి రాలేదంటే మన నిఘా వ్యవస్థలు ఎంత నిద్రపోతున్నాయో, లేదా తెలిసి కూడా కావాలని ఉపేక్షించినాయో వారికే తెలియాలి. పరీక్ష పేపర్ లీక్ వార్త రాగానే మొదట్లో ఎన్టిఏ తేలికగా తీసుకొని కొట్టిపారేయడం, తర్వాత ఒత్తిళ్లకు తలొగ్గి దర్యాప్తు మొదలుపెట్టడం, గతంలో జరిగిన ఘటనల నుండి నేటి వరకు అదే కథ. పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించలేకపోయాం అన్నది చెప్పకుండా ప్రతిసారి రద్దు అవసరాన్ని చెప్పుకురావడం శోచనీయం. పరీక్ష ఫీజు వాపస్‌తో విద్యార్థులకు జరిగిన అన్యాయం తీరుతుందా? ఈ అన్యాయానికి ఎవరు బాధ్యత వహిస్తారు? ఎలాన్యాయం చేస్తారు? మళ్లీ పరీక్ష నిర్వహించడం న్యాయం ఎట్లా అవుతుంది? కొద్దిమంది అక్రమార్కులు ఉంటే లక్షలాదిమంది విద్యార్థులకు శిక్ష వేయడం ఏన్యాయ సూత్రం? వందమంది దోషులు తప్పించుకున్న ఒక నిర్దోషికి శిక్ష పడవద్దు అనేది సామాజిక న్యాయ సూత్రం. దానికి విరుద్ధంగా రాజ్యం చేసిన తప్పుకుచిన్నారుల భవిష్యత్తు తలకిందులు కావడం అన్యాయమా? న్యాయమా? ఏలికలకే తెలియాలి. మళ్లీ చదవడం, పరీక్ష రాయడం, ఉత్తమ ఫలితం రావడం అనేది విద్యార్థుల మానసిక స్థాయి పై ఆధారపడి ఉంటుంది. విద్యార్థులు అధైర్యపడి డిప్రెషన్స్‌లోనై అసలు పరీక్ష రాయకుండా ఉండే అవకాశం కూడా ఉంటుంది. గతంలో చాలామంది డిప్రెషన్‌కి లోనై వదిలేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఆ పసి మనసులకు ఏర్పడినగాయం వారి భవిష్యత్తుకు విఘాతం. ఒకవేళ ధైర్యంగా రాసినా గతంలో కనబరిచిన ప్రతిభ కనబరచకపోవచ్చు. దీంతో డాక్టర్ కావలసిన విద్యార్థులు, ఆ విద్యార్థుల తల్లిదండ్రులు భరించరాని మానసిక వేదనను అనుభవిస్తూమానసిక రోగులుగా మారే ప్రమాదం ఉందని, అలా గత అనుభవాలు చెబుతున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వైద్యవృత్తిలో ప్రవేశానికి నిర్వహించే పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల పరిధిలో జరిగేవి. ఆయా రాష్ట్రాలు తమ పరిధిలో పకడ్బందీగా పారదర్శకంగా కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించి ప్రవేశాలు జరిపాయి. 2017తర్వాత కేంద్రీకృతం చేసి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని ఏర్పాటు చేసి నీట్ పరీక్షను నిర్వహిస్తుండడంతో ఈ అనర్థాలు వెలుగులోకి వస్తున్నాయి. దీనిలో స్థానిక భాషలలో ప్రశ్నాపత్రం లేకపోవడం వల్ల వెనుకబడిన రాష్ట్రాల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. నీట్ పరీక్షను పాస్ కాలేక, వైద్యవృత్తిని అందుకోలేక ఎంతోమంది విద్యార్థులు ప్రాణాలను తీసుకుంటున్నారు. దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు, ఆది నుండి తమిళనాడు రాష్ట్రం ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వస్తున్నది. అయినను దీనిపై సమీక్ష చేయకుండా, ఈ అనర్థాలను తొలగించకుండా ప్రజాస్వామ్య విరుద్ధంగా, సమాఖ్య విధానానికి తూట్లు పొడిచి కేంద్రీకృత విధానంతో కొనసాగించడం, ఈ అక్రమాలకు తావు ఏర్పడేలా చేయడం అప్రజస్వామికమే. ప్రతి ఏటా విద్యార్థులు పిట్టల రాలిపోతున్న కనికరం లేకుండా ఈ విధానంలో మార్పులు చేయకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇకనైనా చిన్నారుల భవిష్యత్తును త్రుంచి వేయకుండా విశ్వాసనీయంగా పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించి తద్వారా వ్యవస్థ పై ఉన్న నమ్మకాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

ong-5_ong-5.qxd 5/23/2026 10:05 PM Page 1

29న ఒంగోలులో మెగా జాబ్‌మేళా

ఒంగోలు, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 29న ఒంగోలులోని శ్రీహర్షిణి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి రవితేజ తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు ఇండోసోల్, యాక్సిస్ బ్యాంకు, చోళ గోల్డ్, హెటిరో ల్యాబ్స్, అపోలో ఫార్మా, ముత్తూట్ ఫైనాన్స్, టాటా ఎలక్ట్రానిక్స్, డాక్టస్ బిజినెస్ సొల్యూషన్స్ కంపెనీల ప్రతినిధులు హాజరవుతున్నారని 300కి పైగా ఖాళీలు ఉన్నాయని తెలియజేశారు. జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు 12,000-20,000 రూపాయలు వరకు ఉంటుందని తెలిపారు. ఈ జాబ్ మేళాకు ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, డిప్లొమా, బీటెక్, ఎంబీఏ, పీజీ చదువుకున్న 18-30 ఏళ్ల వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు వారి యొక్క బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు, పాస్ ఫోర్ట్ ఫోటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుంది. 79-89244381, 9160797311 నంబర్లు సంప్రదించాలన్నారు. అభ్యర్థులు హెచ్‌టీటీపీఎస్://ఎన్ఏఐపీయుఎన్‌వైఏఎం.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్ పోర్టల్ నందు రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నంబర్ 9988853335 నంబర్లను సంప్రదించాలన్నారు.

25నుండి పది అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

ఒంగోలు, ప్రభాతవార్త

ప్రకాశం జిల్లాలో పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 25వ తేదీ నుండి ప్రారంభమవుతున్నాయని జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించబడతాయి. మొత్తం 23 పరీక్షా కేంద్రాలలో 2728 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో ప్రకాశం జిల్లాలో 11 కేంద్రాలు, మార్కాపురం జిల్లాలో 12కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రభుత్వం ప్రకటించిన బక్రీద్ సెలవును 27వ తేదీ నుండి 28వ తేదీకి మార్చిన నేపథ్యంలో 28న నిర్వహించాల్సిన ఇంగ్లీష్ పరీక్షను జూన్ 5వ తేదీకి మార్చబడింది. అలాగే ఏపీఓఎస్ఎస్ పరీక్షలకు సంబంధించి మొత్తం 12 కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ పరీక్షలు ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరుగుతాయి. మొత్తం 949 మంది ఎస్ఎస్‌సీ విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి మొత్తం 2052 మంది విద్యార్థులు హాజరుకానుండగా, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 11 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించబడుతున్నాయి. బక్రీదు సందర్భంగా 28వ తేదీన జరగాల్సిన పరీక్ష తేదీని కూడా మార్చడమైంది. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో బీఎన్ఎస్ఎస్ 163(144) సెక్షన్ అమలులో ఉన్నందున జిరాక్స్ సెంటర్లు, ఇతర అనవసర కార్యకలాపాలు నిలిపివేయబడనున్నాయి.

ప్లాస్టిక్ వినియోగం తగ్గించండి పర్యావరణాన్ని కాపాడండి

ఉలవపాడు, మే 23, ప్రభాతవార్త

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడేందుకు గ్రామస్తులు సహకరించాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఉలవపాడు గ్రామంలో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించి గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. ఇళ్ల వద్దనే తడి చెత్త పొడి చెత్త వేరుచేసి స్వచ్ఛ రథం వచ్చినప్పుడు విడివిడిగా అందించాలని తెలియజేశారు. అన్ని గ్రామాలలోనూ స్వచ్ఛ పదం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఉలవపాడు లోని వర్మీ కంపోస్ట్ తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఇంకా మెరుగైన పద్ధతిని అవలంబించి ఆదాయం పెంపొందేటట్లు చూడాలని సిబ్బందికి సూచించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి జనగణన కార్యక్రమ వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన జనగణన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, కార్యదర్శి వీరయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టెన్త్‌లో మండలస్థాయిలో ప్రథమస్థానం సాధించిన శ్రీనివాస్

జె. పంగులూరు, మే 23, ప్రభాతవార్త

మండల స్థాయిలో ప్రథమస్థానం సాధించిన బాచిన మోహన్ శ్రీనివాస్ 582 మార్కులు సాధించి మండలానికి వన్నెతెచ్చారని హెచ్‌యం చందలూరు గిరిజ అన్నారు. ఈ సంవత్సరం జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 578 మార్కులు సాధించి రీ వెరిఫికేషన్‌లో ఇంగ్లీష్ సబ్జెక్టులో నాలుగు మార్కులు అదనంగా కలవ డంతో 582 మార్కులకు పెరగటంతో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి నట్లైంది. విద్యార్థి బాచిన మోహన్ శ్రీనివాస్‌ను హెచ్ చందలూరు గిరిజ, సిహెచ్ శ్రీనివాసరావు, ఎంఈఓలు ఎస్.కె. కాలేశావలి, జి. వీరాంజనేయులు విద్యార్థి మోహన్ శ్రీనివాస్‌కు పాఠశాల సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు.

పెన్షన్,ఐవిఆర్‌యస్ కాల్స్‌పై ప్రజలకు సదాభిప్రాయం: కె.స్వరూప రాణి

జె. పంగులూరు, మే 23, ప్రభాతవార్త

ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ కె.స్వరూప రాణి ఆధ్వర్యంలో ఈ నెలలో పెన్షన్, ఐ వి ఆర్ ఎస్ కాల్స్‌పై నెగటివ్ ఫీడ్ బ్యాక్ ఎక్కువశాతం వచ్చిన పంచాయితీ అభివృద్ధి అధికారులు, సచివాలయం సిబ్బందితో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో యంపిడిఓ కె.స్వరూపరాణి మాట్లాడుతూ పెన్షన్, ఐవిఆర్‌యస్ కాల్స్ పై ప్రజలకు సదాభిప్రాయం కలిగేలా అవగాహన కార్యక్రమం నిర్వహించాలని, ఐవిఆర్ఎస్ రిపోర్ట్ నందు నెగటివ్ ఫీడ్ బ్యాక్ లేకుండా చూసుకోవాలని తగు సూచనలు చేశారు. అదే విధముగా గ్రామ పంచాయితీ నందు 5 ఇంటి పన్ను రాయితీ ఈ నెల 31తో ముగుస్తుండగా అందరూ మండల ప్రజలు ఇంటి పన్ను చెల్లించి 5 రాయితీ పొందాలని కోరారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ యం.పి.డి.ఓ.కె. సుమంత్, (జి.యస్.డబ్ల్యూ.యస్), డిప్యూటీ యం.పి.డి.ఓ,పి. శ్రీనివాస్ రెడ్డి, పంచాయితీ అభివృద్ధి అధికారులు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

132 మంది రోగులకు వైద్య పరీక్షలు

జె. పంగులూరు, మే 23, ప్రభాతవార్త

పంగులూరు ఆర్.సి. భవన్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు వారి ఆధ్వర్యంలో పెదకాకాని శంకర్ నేత్రాలయ వారి సౌజన్యంతో రోటరీ క్లబ్ అధ్యక్షులు డా. బి. వీరనారాయణ నేతృత్వంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. వీరనారాయణ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల నుండి 132 మంది రోగులకు అన్ని కంటి పరీక్షలు నిర్వహించారు. ఆసుపత్రి తరపున పి.ఆర్.ఓ. రవికాంత్ సమన్వయకర్తగా వ్యవహరించి కంటి శుక్లం కొరకు 73 మందికి పెదకాకాని నందు ఆపరేషన్ కోసం సూచించారు. కళ్లద్దాలు, మందులు ఆపరేషన్ చేయించుకున్న 40 మందికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. అవసరమైన వారికి కంటి చుక్కల మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ శిబిరాన్ని విజయవంతం చేసిన శంకర్ నేత్రాలయ వారికి, దాతలకు, స్వచ్ఛంద సేవకులకు రోటరీ క్లబ్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయని రామారావు, కార్యదర్శి షేక్ ఖలేష్ వలి, కోశాధికారి రోటేరియన్ కరి శ్రీనివాసరావు, రోటేరియన్ వడ్డవల్లి వీరనారాయణ వైద్య శిబిరం చైర్మన్ సిహెచ్. వీరగవయ్య మొత్తం ఏర్పాట్ల బాధ్యతలు వహించారు.

చీమకుర్తిలో వీధుల పేరు బోర్డులు

చీమకుర్తి, మే 23, ప్రభాతవార్త

చీమకుర్తిలో వీధుల పేరులను తెలిపే బోర్డులను ఏర్పాటు చేయుటకు రోటరీ క్లబ్ శ్రీకారం పుట్టింది. ఈ క్లబ్ చీమకుర్తి వ్యవస్థాపక అధ్యక్షులు చెరుకూరి రఘు కిరణ్ నేతృత్వంలో,పబ్లిక్ ఇమేజ్ చైర్మన్ శిద్దా సురేష్, అధ్యక్ష, కార్యదర్శులు. తొగటి శ్రీను, పారెళ్ళ శ్రీనివాసరావులు ఆర్థిక సహకారముతో ఈ కార్యక్రమంలో చేపట్టబోతున్నారు. చీమకుర్తి మునిసిపాలిటీ ఆమోదంతో, చీమకుర్తిలోని వీధులకు వీధుల పేర్లు ప్రజలు సులభంగా గుర్తించే విధంగా" స్ట్రీట్ నేమ్ బోర్డ్స్ " ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ వై. రామకృష్ణ గారు. అధ్యక్ష,కార్యదర్శులు. తొగటి శ్రీను, పారెళ్ళ శ్రీనివాసరావు, మాజీ అధ్యక్ష,కార్యదర్శులు. గుండా చిన్న వెంకటేశ్వర్లు. అంబటి వీరారెడ్డి మార్తుల తిరుపతిరెడ్డి సభ్యులు ఎం.డి. కరీముల్లా, రవి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చీమకుర్తి మరియు పరిసర ప్రాంతాలలో స్వచ్ఛందంగా, తమ సొంత నిధులు వెచ్చించి, ప్రజా ఉపయోగకరమైన అనేక పనులు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్న రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి. చీమకుర్తిలో వీధుల పేర్లు తెలిపే బోర్డులను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపిరి.అలాగే వీటి యొక్క అవసరాన్ని,ఆవశ్యకతను తెలుసుకొని ప్రజలు వినియోగించుకుంటూనే, వాటిని పరిరక్షించడానికి దీర్ఘకాలం మనడానికితమ వంతు సహకారాన్ని అందించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

ప్రకాశం వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

సియం చంద్రబాబును కలిసిన కంది రవిశంకర్

ఒంగోలు, ప్రభాతవార్త

సియం నారా చంద్రబాబునాయుడుని రవి శంకర్ గ్రూప్ అధినేత, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చదల వాడ గ్రామంలో హోటల్ రాడిసన్ రవిప్రియ ఫైవ్‌స్టార్ హోటల్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించబోతున్న కంది రవిశంకర్‌ని అభినందిం చిన సియం నారా చంద్రబాబునాయుడు, ఇలానే అనేక ప్రాజెక్టులు చేపట్టి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు, ఉమ్మడి ప్రకాశం జిల్లా అభివృద్ధికి కూడా మీ యొక్క సూచనలు, ఇలాంటి ప్రాజెక్టులు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు. తప్పకుండా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధిలో నా వంతు కృషిచేస్తానని రవిశంకర్ నారా చంద్రబాబుకు తెలియజేశారు.

ఒంగోలులో ఆపరేషన్ క్లీన్‌స్వీప్ ప్రారంభం

- రోడ్లు స్వయంగా శుభ్రం చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే

ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఒక రాష్ట్రం ఒక పరిశుభ్రత లక్ష్యం" కార్యక్రమంలో భాగంగా ఒంగోలు కలెక్టరేట్ పరిసరాల్లో ఆపరేషన్ క్లీన్ స్వీప్ పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, సంత నూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ వెంకట కృష్ణయ్య పాల్గొని రోడ్లపై స్వయంగా శుభ్రత పనులు చేపట్టారు. పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు అధికారులు, సిబ్బందితో కలిసి చెత్తను తొలగించారు. "పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కనీస బాధ్యత" అని కలెక్టర్ రాజాబాబు పేర్కొన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమ న్నారు. రోడ్లపై చెత్త వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు అందరూ ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమాన్ని చూసిన స్థానికులు కూడా స్వచ్ఛత కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. డ్రైనేజీల శుభ్రత, రోడ్ల వెంట పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపు, ప్రజా ప్రదేశాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. కాలనీలు, మార్కెట్ ప్రాంతాలు, బస్టాండ్ పరిసరాల్లో కూడా పారిశుద్ధ్య చర్యలను విస్తరించనున్నట్లు తెలిపారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వాలని అధికారులు సూచించారు. స్వచ్ఛత కార్యక్రమాల్లో యువత, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రత కార్యక్రమాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను నియమించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు కూడా తగ్గుముఖం పడతాయని వైద్య అధికారులు సూచించారు. నగర అభివృద్ధిలో పరిశుభ్రత కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు తెలిపారు. స్వచ్ఛమైన ఒంగోలు నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ రాజాబాబు మరోసారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కొలువులు.. ప్రైవేటు సేవలు..!

- ఇది వైద్యుల తీరు

ఒంగోలు, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో కొంత మందివైద్యులు విధులకు అలా వచ్చి ఇలా వెళ్ళిపోతున్నారు. ప్రతి నెల లక్షల్లో వేతనం తీసుకుంటూ ప్రైవేటు ఆసుపత్రుల్లో సేవలందిస్తున్నారు. సర్వజన వైద్యశాల,యూపీహెచ్‌సీ, సీహెచ్‌సీ, పీహెచ్‌సీ, ఏరియా ఆసుపత్రుల్లో పని చేసే పలువురు వైద్యులు ప్రైవేటు వైద్యులతో కలిసి ఆసు పత్రులు నెలకొల్పారు. మరికొంత మంది కన్స ల్టెంట్ వైద్యులుగా వెళ్తున్నారు. ప్రైవేటు ఆసు పత్రుల్లో పనిచేసే వైద్యులు సిబ్బందిని వివరా లను డీఎంహెచ్ఓ కార్యాలయంలో సదరు యాజమాన్యాలు నమోదు చేయాల్సి ఉం టుంది. ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేసే వైద్యుల వివరాలను బోర్డు లో ప్రదర్శించాలి. అయితే బోర్డులో ఉండే వైద్యులలో ఎక్కువ భాగం ప్రైవేటు ఆసుపత్రుల్లో పని చేయడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ వైద్యశాలలో ఓపీ ఎక్కువ వచ్చే రోగులను కొందరు వైద్యులు తమకు తెలిసిన ప్రైవేటు ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పట్టించుకోకపోవడంతో క్షేత్ర స్థాయిలో పరిస్థితి అధ్వాన్నంగా తయారైందన్న విమర్శలు ఉన్నాయి. కొంత మంది ప్రభుత్వ ఆసుపత్రులలో డ్యూటీ చేసి వచ్చి సాయంత్రం వేళల్లో ప్రైవేటు వైద్యశాలను నడుపుతున్న వారు ఒంగోలు నగరంలో చాలా మంది ఉన్నారు. ఆఖరికి ప్రైవేటు ఆసుపత్రులను స్థాపించి వారు వైద్యసేవలు అందిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లకు తమ ప్రైవేటు ఆసుపత్రికి రమ్మని చెప్తున్నారని విమ ర్శలు కూడా ఉన్నాయి. ప్రైవేటు ఆసుపత్రులు, క్లినిక్ నడిపేనిర్వాహకులు అందులో పని చేసే వైద్యులు సిబ్బంది వివరాలను ఖచ్చితంగా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో నమోదు చేసుకోవాలి. ఒకరి పేరు ఇచ్చి వేరొకరు వైద్య చికిత్సలు అందిస్తే బాధ్యులపై చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. యూపీహెచ్‌సీ, సీహెచ్‌సీలో పనిచేసే వైద్యులు ఖచ్చితంగా సమయపాలన పాటించాల్సి ఉంది. వైద్యఆరోగ్యశాఖ అధికారులు ప్రైవేటు ఆసుపత్రులను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తుండాలి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు తేలితే అలాంటి వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఒంగోలులోని జిల్లా ఆసుపత్రిలో పని చేస్తున్న ఎంతో మంది వైద్యులు ప్రైవేటు వైద్యశాలలను ఏర్పాటు చేసుకున్నారు. కొందరు డాక్టర్లు చుట్టపుచూపుగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వస్తుంటారు. తన ప్రైవేటు ఆసుపత్రికి వచ్చే రోగులందరికి శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. కొందరు ప్రభుత్వ వైద్యులు ప్రభుత్వ కొలువుకు హాజరు కాలేదన్న విషయం ఆన్‌లైన్‌లో పరిశీలిస్తే స్పష్టమవుతుంది. అలాంటి వైద్యులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సర్వత్ర విస్మయానికి గురి చేస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వాసుపత్రిలో పని చేసే డాక్టర్లు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సమయపాలన పాటించాలని పలువురు ప్రజానీకం కోరుతున్నారు.

చీమకుర్తి భారీ చోరీ కేసు ఛేదన.. ఇద్దరి అరెస్ట్

- రికవరీ చేసిన సొమ్ము నగదును మీడియా సమావేశంలో ప్రదర్శించి చోరీ వివరాల తెలిపిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు

ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త

చీమకుర్తి టౌన్‌లోని శ్రీ వెంకటేశ్వర హార్డ్‌వేర్ షాప్‌లో జరిగిన భారీ చోరీ కేసును ప్రకాశం జిల్లా పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించి ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేశారు. ఈ కేసులో రూ.37 లక్షల విలువైన 34 సవర్ల బంగారం, సుమారు 2 కిలోల వెండి వస్తువులు, రూ.5.95 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసును వేగంగా ఛేదించిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు అభినందించి నగదు బహుమతులు అందజేశారు. చీమకుర్తి టౌన్‌కు చెందిన అద్దేపల్లి నగేష్‌బాబు నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర హార్డ్‌వేర్ షాప్‌లో ఈ నెల 12న దొంగతనం చోటుచేసుకుంది. షాప్‌లోని రెండో గది తాళాలు పగులగొట్టి అలమారాల్లో ఉన్న బంగారం, వెండి, నగదును గుర్తు తెలియని దొంగలు అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు చీమకుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఒంగోలు క్లూస్ టీం సేకరించిన సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ప్రత్యేక బృందాలు విచారణ జరిపి నెల్లూరు జిల్లా సీతారామపురానికి చెందిన మిరపల్లి ప్రసాద్‌ను గుర్తించారు. ఇతనిపై వివిధ జిల్లాల్లో ఇప్పటికే 13 దొంగతనం కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మరో నిందితుడు గుంటూరు జిల్లాకు చెందిన కుంభా సాంబయ్యగా గుర్తించారు. ఈ నెల 22న కనిగిరి మండలం నందనమారెళ్ల గ్రామ శివాలయం వద్ద స్కూటీపై వస్తుండగా ఇద్దరినీ అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి భారీ మొత్తంలో బంగారం, వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే పామూరు పీడీసీసీ బ్యాంకు, దుత్తలూరు ఎస్‌బీఐ బ్యాంకుల్లో డిపాజిట్ చేసిన నగదులో రూ.5.95 లక్షలను కూడా స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు ప్రసాద్ భవనాల పైకప్పుల ద్వారా ఇళ్లలోకి ప్రవేశించి దొంగతనాలు చేయడం అలవాటుగా మార్చుకున్నాడని పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ స్వీయ పర్యవేక్షణలో ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చీమకుర్తి సీఐ డి.ప్రసాద్, పలు పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కేసును ఛేదించారు. కేసు విచారణలో ప్రతిభ కనబరిచిన అధికారులను ఎస్పీ హర్షవర్ధన్ రాజు ప్రత్యేకంగా అభినందించి క్యాష్ రివార్డులు అందజేశారు.

రెవిన్యూ స్రమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే దామచర్ల ప్రత్యేక దృష్టి

- ఒంగోలు ఆర్డీవో కార్యాలయంలో రెవిన్యూ సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్‌ను నిర్వహించిన ఎమ్మెల్యే,అధికారులు

ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త

ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు అన్నారు. శనివారం ఒంగోలు ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలతో పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వెంటనే పరిష్కరించే ఉద్దేశంతో ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఒంగోలు రూరల్ మండలం, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధుల నుంచి మొత్తం 286 మంది ప్రజలు కార్యక్రమానికి హాజరయ్యారు. భూ సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, గృహ స్థలాలు, ఆదాయ ధృవీకరణ పత్రాలు, పాస్‌బుక్‌లు, వారసత్వ హక్కులు, సర్వే సమస్యలు తదితర అంశాలపై ప్రజలు వినతిపత్రాలు సమర్పించారు. ప్రజల సమస్యలను ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు ఓర్పుగా విని సంబంధిత అధికారులతో చర్చించారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం చేయకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను శాఖల వారీగా నమోదు చేసి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన పలువురు ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే నేరుగా విని స్పందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పెరిగేలా అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, అర్బన్ తహసీల్దార్ మధుసూదన్, రూరల్ తహసీల్దార్ కృష్ణమోహన్, రెవెన్యూశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి గ్రీవెన్స్ కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని అధికారులు వెల్లడించారు.

ఒంగోలులో చెడ్డి గ్యాంగ్‌పై అలర్ట్..

- అప్రమత్తంగా ఉన్నామన్న ఎస్పీ హర్షవర్ధన్ రాజు

ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త

ఒంగోలు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న అనుమానిత "చడ్డీగ్యాంగ్" వ్యవహారంపై జిల్లా పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు.ఈ అంశంపై స్పందించిన జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ, ప్రస్తుతం పోలీసుల వద్ద కొంతమంది అనుమానితుల వీడియో ఫుటేజ్ ఉన్నప్పటికీ, వారు నిజంగా "చడ్డీగ్యాంగ్" సభ్యులేనని నిర్ధారించే స్పష్టమైన ఆధారాలు ఇంకా లభించలేదని తెలిపారు. అయితే బయట ప్రాంతాలకు చెందిన ఆరుగురు వ్యక్తులు జిల్లాలో సంచరిస్తున్న విషయం మాత్రం నిర్ధారణ అయిందన్నారు. ప్రజల్లో భయాం దోళనలు లేకుండా అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నామని చెప్పారు. జిల్లాలోని అన్ని పోలీసు అధికారులను అప్రమత్తం చేసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.లాడ్జీలు,డార్మిటరీలు, వసతి గృహాల్లో తనిఖీలు నిర్వహిస్తూ అనుమా నాస్పద వ్యక్తుల వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. కొత్తగా వచ్చిన వ్యక్తుల వేలి ముద్రలను సేకరించి పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా ప్రకటనలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కేసును ఛేదించేందుకు పోలీసులు వందశాతం కృషి చేస్తున్నారని, త్వరలోనే పూర్తి వివరాలు వెలుగులోకి వస్తాయని ఎస్పీ ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఇలాంటి గ్యాంగ్‌లకు చెందిన నిందితులు జైలు నుంచి విడుదల య్యారా అనే అంశంపై ప్రస్తుతం తన వద్ద పూర్తి సమాచారం లేదని, దానిపై కూడా విచారణ జరుపుతామని తెలిపారు. ఒంగోలుకు బయట ప్రాంతాల నుంచి కొందరు వ్యక్తులు వచ్చినట్లు గుర్తించామని, వారిపై నిఘా ఉంచినట్లు వెల్లడించారు. ప్రజలు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని చర్యలు తీసుకుంటారని ఎస్పీ హర్షవర్ధన్ రాజు స్పష్టం చేశారు.

రోడ్లను శుభ్రం చేసిన ఎమ్మెల్యే బిఎన్

చీమకుర్తి, మే 23, ప్రభాతవార్త

చీమకుర్తి పట్టణం అంబేద్కర్ కాలనిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఒక నెల ఆపరేషన్ క్లీన్ స్విప్ కార్యక్రమంను సంతనూ తలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు చీపురు పట్టుకొని రోడ్లను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు ఏఎంసి చైర్మన్ మన్నం ప్రసాద్, మున్సిపల్ కమీషనర్ రామకృష్ణ, పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొల్ల పూడి సుబ్బారావు, పట్టణ సెక్రటరీ శేషయ్య, మండలపార్టీ అధ్య క్షులు గొట్టిపాటి రాఘవరావు, జనసేనపార్టీ అధ్యక్షులు తాతినేని శ్రీరామ్,కందిమల్ల గంగారావు,నియోజకవర్గ మహిళ అధ్యక్షరాలు గంగుల శివపార్వతి,పట్టణమహిళా అధ్యక్షురాలుతో పురిసుజాత, గొల్లపూడి కోటి,నియోజకవర్గ సాంస్కృతిక విభాగఅధ్యక్షులు నంది గం కోటయ్య, పునాటి ధనలక్ష్మి, పరాల బాల పాల్గొన్నారు.

ప్రారంభమైన సప్లై ఛానళ్ళ మరమ్మతులు

రాచర్ల, మే 23, ప్రభాతవార్త

మండలంలోని చిన్నగానిపల్లి సమీపంలో గల రామన్న కత్తువ నుండి ఆకవీడు చెరువు, దొడ్డేటి చెరువు, ఎర్రగుడిదిన్నె చెరువు, రంగారెడ్డి చెరువులకు నీరు సప్లై అయ్యే ఛానళ్ల మరమ్మత్తుల పనులు శనివారం ప్రారంభమయ్యాయి. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు సప్లై ఛానల్ మరమ్మత్తుల కార్యక్రమం చేపట్టారు. వర్షాకాలం ప్రారంభమవుతున్నందున రామన్న కత్తువ నిండి నీరు వృధాగా పోకుండా ఆ నీటిని చెరువులకు మళ్లించేందుకు, కత్తువ నుండి చెరువులకు అనుబంధంగా ఉన్న అన్ని చానళ్ల మరమ్మతు చేసి నీటిని ఆ చెరువులకు తరలించేందుకు అధికారులు ముందస్తుగా సప్లై ఛానల్ మరమ్మత్తుల కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సప్లై ఛానళ్ల మరమ్మతులు చేపట్టడంపై ఆ ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాల్వలు మరమ్మతులు చేయడం ద్వారా తమ పంట పొలాలకు నీరు చేరేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని హర్షం వ్యక్తం చేశారు.

పోటీల్లో పాల్గొన్న 19 జతల ఎడ్లు

రాచర్ల, మే 23 ,ప్రభాతవార్త

అక్కపల్లి, జేపీ చెరువు బస్టాండ్ నందు వెలసిన శ్రీ హజరత్ మోలాలి ఉరుసు విగ్రహ మహోత్సవం సందర్భంగా శనివారం నిర్వహించిన రెండు పళ్ళ విభాగం ఎడ్ల పోటీల్లో ఈ పోటీల్లో మొత్తం 19 జతలు ఎడ్లు పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో గుంటూరు జిల్లా పెద్దకాకానికి చెందిన ఆర్ల లక్ష్మి యాదవ్ (ఆరి బుల్స్) వృషభ రాజులు తమ సత్తా చాటి నిర్ణీత సమయానికి 3900 అడుగులు లాగి మొదటి బహుమతి రూ.25వేలను సొంతం చేసుకున్నాయని తెలిపారు. నంద్యాల జిల్లా దోర్నపాడుకు చెందిన బత్తుల సురేంద్ర యాదవ్ మార్కాపురం జిల్లా గిద్దలూరు మండలం మోడంపల్లికి చెందిన దేమ శ్రీరాములు ఎడ్లు నిర్ణీత సమయానికి 3796.10 దూరం లాగి రెండవ బహుమతి రూ.20వేలను, ప్రకాశం జిల్లా దర్శి మండలం రాజంపల్లికి చెందిన గొర్ల గోపాల్ (గొర్ల బుల్స్) ఎడ్లు నిర్ణిత సమయానికి 3741.3 అడుగుల దూరం లాగి మూడవ బహుమతి రూ.15వేలను, నాలుగో బహుమతి రూ.10వేలను గుంటూరు జిల్లా వినుకొండ పట్టణానికి చెందిన డాక్టర్ వెంకట సురేంద్ర ఎడ్లు నిర్ణిత సమయానికి 3600 అడుగుల దూరం గెలుపొందాయని తెలిపారు. విజేతలకు కమిటీ పెద్దలు బహుమతులు అందజేశారు.మిగిలిన 15 జతలకు జతకు రూ.3వేల చొప్పున కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగిందన్నారు.

పారాక్వాట్ డైక్లోరైడ్ 24శాతం ఎస్ఎల్ కలుపు మందు నిషేధం

కురిచేడు, మే23, ప్రభాతవార్త

పారాక్వాడ్ 24శాతం ఎస్ఎల్ కలుపు మందును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాత్కాలికంగా నిషేధించినట్లు మండల వ్యవసాయాధికారి బి.సంపత్ కుమార్ అన్నారు. శనివారం కురిచేడు మండలంలోని పలు పురుగు మందుల దుకాణాలను ఏవో తనిఖీ చేయడం జరిగింది. మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ పారాక్వాట్ కలుపు మందును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిషేధించిందని ఈ నిషేధం 22.05.2026 నుంచి అమలులోకి వస్తుందన్నారు. పారాక్వాట్ అత్యంత విషపూరితమైన కలుపు మందు అని, ఇది మనుషుల ఆరోగ్యానికి తీవ్ర ప్రమాదం అదే విధం ప్రజా భద్రత కూడా తీవ్రమైన ముప్పు వాటిల్లుతుందన్నారు. మండలంలోని పురుగుమందు డీలర్లు అందరూ అమ్మకాలు కొనుగోలు నిలిపివేయాలని తెలిపారు. కురిచేడు మండలంలో పారాక్వాట్ డైక్లోరైడ్ 24శాతం ఎస్ఎల్ కలుపు మందు 32.5 లీటర్లు అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగిందని తెలిపారు.

టీడీపీ మహానాడు సన్నాహక కార్యక్రమంలో

పాల్గొన్న గుడ్లూరు తెలుగుదేశం పార్టీ నేతలు

గుడ్లూరు, మే 23, ప్రభాతవార్త

ఈనెల 27,28వ తేదీల్లో టీడీపీ నిర్వహించనున్న వర్చువల్ మహానాడు సందర్భంగా శనివారం గుడ్లూరు మండలం టీడీపీ నేతలు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు టీడీపీ కార్యాలయంలో హాజరయ్యారు. మహానాడు ఈ సారి భిన్నంగా జరుగుతున్న నేపధ్యంలో పార్టీ నేతలు కందుకూరులో ఎమ్మెల్యే అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆ రోజు కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరు, తదితర అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, వెంకటేశ్వర్లు, పార్టీ నేతలు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు ఎంపీడీవోగా సురేష్‌బాబు

నాగులుప్పలపాడు, మే 23, ప్రభాతవార్త

నాగులుప్పలపాడు మండల పరిషత్ కార్యాలయం ఎంపీడీవోగా సురేష్‌బాబును నియమిస్తూ జడ్పీ సీఈఓ చిరంజీవి ఉత్తర్వులు జారీ చేశారు. సంతనూతలపాడులో ఎంపీడీవోగా పని చేస్తున్న సురేష్‌బాబుకు పూర్తి అదనపు బాధ్యతను అప్పగించారు. కార్యాలయం సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

నేటి నుంచి నిడమానూరులో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నాగులుప్పలపాడు, మే23, ప్రభాతవార్త

మండల పరిధిలోని హెచ్‌నిడమానూరు గ్రామంలో గత పదేళ్ల నుండి జనసేన పార్టీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఆ పార్టీ నాయకులు నిర్వహిస్తున్న సంగతి విధితమే. అదే విధంగా 2026 సీజన్ టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్, ఆదివారం ఉదయం 9గంటలకు క్రిస్టియన్ కాలనీ సమీపంలోని ఓరుగంటి వెంకటేశ్వర్లు మినీ క్రీడా మైదానంలో ప్రారంభం కానుంది. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.30వేలు, ద్వితీయ బహుమతి రూ.20వేలు, మూడవ బహుమతి రూ.10వేలు నగదును అందజేయనున్నారు. కాగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో హెచ్‌నిడమానూరు గ్రామంలో పెద్దలు, కూటమి నాయకుల సహకారంతో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి టెన్నీస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2026 ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్‌తో పాటు జనసేన పార్టీ జిల్లా నాయకులు, గిద్దలూరు నియోజకవర్గం ఇన్‌చార్జి బెల్లంకొండ సాయిబాబు, సంతనూతలపాడు జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వర్లు(బాబు అన్న), నాగులుప్పలపాడు జనసేన పార్టీ అధ్యక్షులు భూపతి మురళీ మోహన్, జిల్లాసంయుక్త కార్యదర్శి పెండ్యాల కోటేశ్వరరావు(కోటి అన్న), మద్దపాడు మార్కెట్ యార్డు డైరెక్టర్ కొణిజేటి ధనుష్‌లతో పాటు జనసేన పార్టీ మండల కమిటీ నాయకులు సంతనూతలపాడు , జిల్లా స్థాయి జనసేన,టీడీపీ పార్టీల ముఖ్య నాయకులు హాజరవుతున్నట్లు కమిటీ నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి జనసేన , టీడీపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

వెంకయ్య ఆశ్రమంలో అన్నదానం

మార్టూరు, మే 23, ప్రభాతవార్త

మార్టూరు వెంకయ్య ఆశ్రమంలో పల్నాడు జిల్లా వినుకొండకు చెందిన కి.శే అల్లు శ్రీనివాస్ 5వ వర్ధంతి సందర్భంగా భార్య అల్లు సువర్చలా దేవి కుమారుడు అల్లు ప్రదీప్ చైతన్య, కోడలు దీప్తిలు రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో ఆశ్రమంలో అన్నదానం చేశారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు అధ్యక్షులు మాదాల సాంబశివరావు, రోటరీ సభ్యుడు మోటుపల్లి అంకయ్య, ఆశ్రమ అధ్యక్షుడు తన్నీరు శివ రాజేష్, ఇతరులు పాల్గొన్నారు.

ఇనమనమెల్లూరు గ్రామంలో పేకాట ప్రాంతంపై దాడి

సంతనూతలపాడు(మద్దిపాడు), మే 23, ప్రభాతవార్త

మద్దిపాడు మండలం ఇనమనమెళ్లూరు గ్రామ పరిసరాలలో శనివారం నాడు పేకాట ఆడుతున్న ప్రాంతంపై మద్దిపాడు ఎస్సై జి.వెంకట సూర్య ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద గల 4360 రూపాయలను స్వాధీనం పరుచుకున్నట్లు ఎస్సై వెంకట సూర్య పేర్కొన్నారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మద్దిపాడు మండలంలో పేకాట, తదితర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే ఈ మేరకు కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఎస్సై హెచ్చరించారు.

మంగమూరులో సెన్సెస్ 2027 సర్వేను పరిశీలించిన ఎంపీడీవో సురేష్‌బాబు

సంతనూతలపాడు, మే 23, ప్రభాతవార్త

సంతనూతలపాడు మండలం మంగమూరు గ్రామంలో జరుగుచున్న సెన్సెస్ 2027 సర్వేను శనివారం నాడు ఎంపీడీవో డి.సురేష్‌బాబు పరిశీలించారు.సర్వే ప్రక్రియను పగడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో సురేష్‌బాబు ఈ సందర్భంగా సర్వే బృందంను ఆదేశించారు. సర్వేను వేగవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో(జీఎస్‌డబ్ల్యూఎస్ ఆఫీసర్) పి.రవికుమార్, మంగమూరు పంచాయతీ అభివృద్ధి అధికారి ఎస్.ప్రతాప్‌కుమార్, సచివాలయం సిబ్బంది, సర్వే బృందం పాల్గొన్నారు.

గాలివానలకు దెబ్బతిన్న పొగాకు రైతుల బ్యారన్లను పరిశీలించిన పొగాకు బోర్డు సిబ్బంది

సంతనూతలపాడు, మే 23, ప్రభాతవార్త



సంతనూతలపాడు మండలం మద్దులూరు గ్రామంలోని వడ్డేభీడు ప్రాంతంలో గురువారం రాత్రి వీచిన భారీ గాలి వానలకు పొగాకు రైతులు నన్నూరి శ్రీనివాసరావు, జ్యోతిలకు చెందిన రెండు బ్యారిన్‌లు రేకులు పై కప్పులు దెబ్బతిని సుమారు రెండు లక్షలకు పైగా ఆస్తి నష్టం చోటు చేసుకోవడంతో పొగాకు రైతులు తీవ్ర ఆందోళనకు లోను అయ్యారు. దీనిపై పొగాకు రైతులు శ్రీనివాసరావు, జ్యోతిలు ఒంగోలు ఒకటవ పొగాకు వేలం కేంద్రం అధికారులకు దెబ్బతిన్న నష్టం వివరాలపై ఫిర్యాదు చేశారు. ఇందులో భాగంగా పొగాకు పొగాకు బోర్డు వారి సూచనలు మేరకు శనివారం నాడు ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు ఆయా దెబ్బతిన్న రైతుల బ్యారెన్‌లను పరిశీలించారు. ఈ ఏడాది అసలే పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు లభించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు గాలి వానలకు రైతుల బ్యారన్ రేకులు, పై కప్పులు దెబ్బతినడంతో వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఆయా రైతాంగాన్ని ఆదుకోవాలని పలువురు పొగాకు రైతులు కోరుతున్నారు.

మాలకొండలో అధికరేట్లు వసూలు చేస్తే కఠిన చర్యలు

- పాటదారులకు ఎమ్మెల్యే ఇంటూరి హెచ్చరిక

వలేటివారిపాలెం మే 23,ప్రభాతవార్త

మాలకొండ శీమాల్యాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో అధికధరలు వసూలుచేస్తే కఠినచర్యలుంటాయని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు షాపు నిర్వహకులుకు హెచ్చరించారు. శనివారం ఆయన మాలకొండ విచ్చేశారు. స్వామివారిని దర్శించి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల క్యూలైన్లు, అన్నప్రసాదం తయారీ, వేసవిలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను నాగేశ్వరరావు పరిశీలించారు. అన్నప్రసాదం నాణ్యతపై భక్తులతో మాట్లాడారు.నగదు,వస్తురూపంలో అందిస్తున్న విరాళాలను ఎమ్మెల్యే పరిశీలించారు.భక్తితో అందిస్తున్న కూరగాయలు,బియ్యం, ఇతర వస్తువులు వృధా కాకుండా వినియోగించాలని అధికారులకు సూచించారు.లగేజీ పాయింట్,చెప్పులస్టాండ్ వద్ద డబుల్ రేట్లు వసూలు చేస్తున్నట్లు భక్తులు ఫిర్యాదు చేయగా, పాటదారులను ఎమ్మెల్యే హెచ్చరించారు.అధిక ధరలు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొండపై పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే నాగేశ్వరరావు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మినరసింహం, నేతలు కాకుమాని హర్ష, కామినేని అశోక్ తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.ఈ కార్యక్రమంలో లయ అధికారి చంద్రశేఖర్,సూపరింటెండెంటు ప్రసాద్, సిబ్బంది మోహన్‌రావు, మధు తదితరులు ఉన్నారు.

కందుకూరులో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం

- పారిశుధ్యంకు సహకరించండి - ఎమ్మెల్యే ఇంటూరి

- పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి, సబ్ కలెక్టర్ హిమవంశీ

- చీపురుపట్టి రోడ్లు ఊడ్చిన నేతలు, అధికారులు

కందుకూరు మే 23,ప్రభాతవార్త

స్వర్ణఆంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా, కందుకూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని కందుకూరు పట్టణం మాచవరం రోడ్డులో శనివారం ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే,సబ్ కలెక్టర్ సహా అందరూ చీపుర్లు పట్టి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ పట్టణ పారిశుద్యానికి ప్రజలంతా సహకరించాలని కోరారు. అప్పుడే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పథకం యొక్క ఆశయం నెరవేరుతుందన్నారు.వ్యక్తిగత శుభ్రతతోపాటు,తమ చుట్టూ ఉన్న పరిసరాలు క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచుకోవాల్సిన బాధ్యత పట్టణ ప్రజలందరిపై ఉందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు.పట్టణాలు, గ్రామాల్లో స్వచ్ఛ కార్యక్రమాల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.కందుకూరును ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సలాం,టెలికాం డైరెక్టర్ గుర్రం మాల్యాద్రి, క్లస్టర్ ఇన్చార్జి వడ్డేళ్ల రవిచంద్ర,కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు,రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు,రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కల్లూరి శైలజ, తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మోనిక, ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, గుర్రం మల్లికార్జున, అత్తోట మధు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అహ్మద్ బాషా, అన్ని వార్డుల అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ కే. అనూష, అధికారులు కూటమి పార్టీల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కందుకూరులో న్యాయ విజ్ఞాన సదస్సు

- బాల్య వివాహలు చట్టరీత్యా నేరం - సీనియర్ సివిల్ జడ్జి

కందుకూరు మే 23,ప్రభాతవార్త

బాల్యవివాహాలు చట్టరీత్యానేరమని మండల న్యాయసేవ అధికార సంఘం చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి కె.కె.వి. బుల్లికృష్ణ అన్నారు. శనివారం బాల్య వివాహాలపై మండల న్యాయ సేవాధికారి సంఘం ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగిందతి. కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణం నందు జరిగిన ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల లీగల్ సెల్ అథారిటీ తరఫున న్యాయ విజ్ఞాన సదస్సులను నిర్వహించి బాల బాలికలను చైతన్యవంతం చేస్తున్నామన్నారు.ఇందులో భాగంగా బాల్య వివాహముల నిషేధం చట్టం గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశామన్నారు. ఈ చట్ట ప్రకారం బాలికలు కనీసం 18 సంవత్సరముల వయసు నిండిన తర్వాత మాత్రమే వివాహం తలపెట్టాలని కుటుంబములోని తల్లిదండ్రులు పెద్దలు అందరూ కూడా బాలికలను చదివించి ప్రోత్సహించవలసిన అవసరం ఉందని తెలిపారు.చట్టానికి భిన్నంగా వ్యవహరిస్తే బాధిత బాలికలు మండల్ లీగల్ సెల్ అథారిటీని, పోలీసులను,స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులను సంప్రదించవచ్చని తెలిపారు.బాల బాలికలు మేజర్లు అయ్యేవరకు వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించి చదివించాలని ప్రయోజకులగా తీర్చిదిద్దాల్సిన అవసరం తల్లిదండ్రులతో పాటు సమాజానికి బాధ్యత ఉందన్నారు.ఈ చట్టం పైన అందరూ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలేటి శ్రీధర్ నాయుడు,ఐ.సి.డి.ఎస్ ఆఫీసర్ సిడిపిఓ కె.ఉషారాణి, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ బెజవాడ కృష్ణయ్య,న్యాయవాదులు టి తిరుమలరావు,ఎస్.పవన్ కుమార్,షేక్ సంసుద్దీన్,ఏవి సుబ్బారావు,షేక్ జమీర్, పరిటాల బ్రహ్మయ్య, మహిళా న్యాయవాదులు పి.పణి కుమారి, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పరిశుభ్రతే ప్రధానం

తాళ్లూరు,మే 23,ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధికి పరిశుభ్రతేప్రధాన బలమని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణధికారి(సీఈవో) బి. చిరంజీవి అన్నారు.మండల కేంద్రం తాళ్లూరు లో శనివారం ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుధ్య నిర్వహణ, చెత్త వర్గీకరణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.గ్రామాల్లో జరుగుతున్న స్వచ్ఛతా కార్యక్రమాల,జనగణ కార్యక్రమాలపై ఆరా తీశారు. అనంతరం గ్రామంలోని చెత్తసంపద కేంద్రాన్ని పరిశీలించిన ఆయన అక్కడ తయారవుతున్న వర్మికంపోస్టు ఎరువును పరిశీలించారు.ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ గ్రామాల లక్ష్యం సాధ్యమవుతుందని చెప్పారు.వాడి పడేసే వ్యర్థాలను స్వచ్ఛ రథాలకు ఇచ్చి అవసరమై నిత్యావసర సరుకులు ఉచితంగా పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి,ఎంపీడీవో పి. అజిత, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు , ఆర్ఐ ఎంవీఎస్ సుధీర్ కుమార్, నాయకులు ఐ వీ సుబ్బారెడ్డి,వలి, పారిశుధ్య కార్మికులు, గ్రామ స్వర్ణ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వడదెబ్బకు ఇరువురు మృతి

తాళ్లూరు,మే 23,ప్రభాతవార్త

మండలంలో వడదెబ్బకు ఇరువురు మృతి చెందారు.బొద్దికూర పాడు గ్రామానికి చెందిన వేము నారమ్మ(70), రజానగరం గ్రామానికి పెరికల రమేష్ బాబు (45) వడదెబ్బకు గురై శనివారం మృతి చెందారు. గత నాలుగు రోజుల నుంచి కాస్తున్న ఎండ తీవ్రతకు తట్టుకోలేక వడదెబ్బకు గురై మృతిచెందారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తాళ్లూరు,మే 23, ప్రభాతవార్త

ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సీ హెచ్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బెల్లం కొండ వారిపాలెంలో తూర్పు గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరంలో భాగంగా శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు రక్తపోటు, మధుమేహం పరీక్షలు చేశారు.ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ వీ సుశీల,ఏఎన్ఎం,ఆశాలు పాల్గొన్నారు.

ఎరువులు దుకాణదారులు నిబంధనలు పాటించాలి

పొదిలి, మే 23, ప్రభాతవార్త

ఎరువుల వ్యాపారులు నిబంధనలు విధిగా పాటించాలని, ప్రభుత్వం నిర్ధేశించిన ఎమ్మార్పీ ధరలకే రైతులకు ఎరువులను విక్రయించాలని మార్కాపురం జిల్లా వ్యవసాయ శాఖ ఇన్‌చార్జి జేడీఏ అర్జున్ నాయక్ తెలిపారు. శనివారం ఆయన పొదిలి పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, రసాయనిక ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా ఇటీవల ఎరువుల ధరలు పెరిగిన మాటవాస్తవమేనని అయితే వ్యాపారుల వద్ద ఉన్న పాత నిల్వలను పాత ధరలకే విక్రయించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. బస్తాలపై ముద్రించిన ఎమ్మార్పీ ధరలను పరిశీలించి, ఆ ధరలకే రైతులు ఎరువులను కొనుగోలు చేయాలని సూచించారు. లాభాపేక్షతో పాత స్టాక్ ను కొత్త ధరలకు విక్రయిస్తూ రైతులకు నష్టం చేకూర్చాలని చూస్తే వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. జిల్లాలో ఎరువుల కొరత లేకుండా చూసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ ఏడాది మార్కాపురం జిల్లాకు మొత్తం 81 వేల టన్నుల ఎరువులు అవసరమవుతాయని అంచనా వేస్తున్నామని, ప్రస్తుతం జిల్లాలో400 టన్నుల ఎరువుల నిల్వలు సిద్దంగా ఉన్నాయని పేర్కొన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అదనపు ఎరువుల కోటా కోసం ప్రభుత్వానికి ఇప్పటికే నివేదించామన్నారు. ఈ తనిఖీ కార్యక్రమాల్లో పొదిలి, కొనకనమిట్ల మండలాల వ్యవసాయాధికారులు దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కే.ప్రకాష్, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఐవీఎఫ్ బాపట్ల జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి సర్వం సిద్ధం

- ముఖ్య అతిధిగా రాష్ట్ర మంత్రి టీజీ భరత్

చీరాల, మే 23, ప్రభాతవార్త

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ బాపట్ల జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారమహోత్సవానికి సర్వం సిద్ధమైంది. మే 24 వ తేదీ ఆదివారం ఉదయం 10గంటలకు చీరాలలోని కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ కళ్యాణ మండపంలోఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరగనుంది. ఈ మేరకు ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షులు దోగుపర్తి బాలకృష్ణ, అడిషనల్ జనరల్ సెక్రటరీ తమ్మన పవన్ కుమార్ శనివారం ఒక సంయుక్త ప్రకటనలో వివరాలు వెల్లడించారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ విచ్చేయనున్నారు. విశిష్ట అతిధులుగా చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పాల్గొంటారు. ప్రత్యేక అతిధులుగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ దూండీ రాకేష్, ఐవీఎఫ్ నేషనల్ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస గుప్తా, ఆంధ్రప్రదేశ్ ఐవీఎఫ్ అధ్యక్షులు డాక్టర్ కోనా శ్రీనివాసరావు హాజరుకానున్నారు. గౌరవ అతిధులుగా మంత్రి శిద్దా రాఘవరావు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు పోతుల సురేష్, ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు పెనుగొండ సుబ్బరాయుడుతదితర ప్రముఖులు విచ్చేస్తున్నారు. ఆర్యవైశ్యులకుఅన్ని వేళలా వెన్నుదన్ను గా నిలుస్తున్న చీరాల శాసనసభ్యులు ఎంఎం కొండయ్య ఈ వేదికపై ఆర్యవైశ్య ఆత్మ బంధువు బిరుదును ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. అలాగే ఇటీవల విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో 580 కంటే ఎక్కువ మార్కులు సాధించిన బాపట్ల జిల్లా పరిధిలోని ఆర్యవైశ్య విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేక ప్రతిభా పురస్కారాలు, బహుమతులు ప్రధానం జరుగుతుంది. నూతన కార్యవర్గ బాధ్యతల స్వీకారం సందర్భంగా పలు రకాల సామాజిక, సేవా కార్యక్రమాలను కూడా చేపట్టనున్నారు. ఐవీఎఫ్ రాష్ట్ర అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ, ప్రోగ్రామ్ కన్వీనర్ మామిడిపాక హరిప్రసాదరావు సూచనల మేరకు ఏర్పాట్లు చాలా ఘనంగా జరిగాయని జిల్లా కమిటీ తెలిపింది. చీరాల, బాపట్ల జిల్లా పరిధిలోని ఆర్యవైశ్య ప్రముఖులు, ప్రజలు, మహిళలు, యువత అందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొని సమయపాలన పాటించి ఈ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని దిగ్విజయం చేయాల్సిందిగా కార్యవర్గం కోరింది.

చీరాల మున్సిపాలిటీలో వార్డుల విభజనను శాస్త్రీయంగా పునర్:వ్యవస్థీకరించాలి

చీరాల టౌన్, మే 23, ప్రభాతవార్త

చీరాల మున్సిపాలిటీలో వార్డుల విభజనను శాస్త్రీయంగా పునర్వ్యవస్థీకరించాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ బాబు ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు యాతం మేరి బాబు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం చీరాల మున్సిపాలిటీలో ఉన్న 33 వార్డులను అశాస్త్రీయంగా 44 వార్డులుగా విభజించడం జరిగిందని ఆరోపించారు. విభజించు పాలించు అన్న విధానంలో రాజకీయ ప్రయోజనాల కోసంవార్డుల విభజన చేపట్టారని విమర్శించారు. ప్రజల సౌకర్యాలు, భౌగోళిక పరిస్థితులు, జనాభా ప్రమాణాలను పరిగణలోకి తీసుకుని శాస్త్రీయ పద్ధతిలో వార్డుల పునర్విభజన చేపట్టాలని మున్సిపల్ కమీషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, వాణిజ్య విభాగ జిల్లా అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ చీమకుర్తి బాలకృష్ణ, జిల్లా మున్సిపల్ విభాగ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ బత్తుల అనిల్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షులు కోడూరి ప్రసాద్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు గుంటూరు ప్రభాకర్, కంప అరుణ్, బాపట్ల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వాసిమల్ల వాసు, గోలి గిరి, చెల్లిబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

మీ సేవా సెంటర్‌లో చోరీ

- ముసుగులో వచ్చిన దుండగులు రూ.75 వేలు అపహరణ

వేటపాలెం, మే 23, ప్రభాతవార్త

వేటపాలెం మండలం లక్ష్మీపురంలో దొంగలు రెచ్చిపోయారు. యజమాని షాపులో లేని సమయంలో ఓ మీ సేవా సెంటర్‌ను టార్గెట్ చేసిన ఇద్దరు దుండగులు ముసుగులు ధరించి లోపలికి చొరబడి నగదు అపహరించారు. మీ సేవా సెంటర్ యజమాని అయిన కుమార్‌రాజా తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మీపురంలోని మీసేవా కేంద్రంలో ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా ప్రవేశించారని, అక్కడ ఉన్న ర్యాక్, డెస్క్‌లను పరిశీలించారు. రూ.75వేలు నగదును దోచుకుని పరారయ్యారని,తరువాత సెంటర్‌కు వచ్చిన నిర్వాహకుడు కుమార్ డెస్క్‌లో ఉంచిన నగదు కనిపించకపోవడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనకు సంబంధించి సన్నీ అనే వ్యక్తిపై అనుమానం వ్యక్తపరిచారు. సమాచారం అందుకున్న వేటపాలెం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సీసీ టీవీ పుటేజీలను స్వాధీనం చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ పుటేజ్ ఆధారంగా మొత్తం ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి చోరీ సొమ్ము మొత్తం స్వాధీనం చేసుకున్నారు. వారిని విచారించగా మీ సేవ సెంటర్ నందు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. బాధితుడు కుమార్ రాజా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

బక్రీద్ సందర్భంగా ఇంటర్ సప్లిమెంటరీ పరీక్ష వాయిదా

- ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు ఆర్ఐఓ ఆంజనేయులు ప్రకటన

మార్కాపురం, మే 23, ప్రభాతవార్త

బక్రీద్ పండుగ సందర్భంగా మే 28న నిర్వహించాల్సిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ (ఐపీఏఎస్ఈ) పరీక్షలను వాయిదా వేసినట్లు ఉమ్మడి ప్రకాశం, మార్కాపురం జిల్లా ఇంటర్మీడియట్ విద్యా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి (ఆర్ఐఓ) ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు ఫస్ట్ ఇయర్ ఎకనామిక్స్ పేపర్1, సెకండ్ ఇయర్ మ్యాథమెటిక్స్ పేపర్2బి పరీక్షలను జూన్ 5 శుక్రవారం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఫస్ట్ ఇయర్ పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సెకండ్ ఇయర్ పరీక్ష మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. అలాగే జూన్ 5న జరగాల్సిన ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్షను జూన్ 12కు మార్చినట్లు వెల్లడించారు. విద్యార్థులు ఇదే హాల్ టికెట్‌తో పరీక్షలకు హాజరుకావాలని, పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి మార్పులు లేవని స్పష్టం చేశారు. మారిన తేదీలను విద్యార్థులు గమనించాలని ఆర్ఐఓ ఆంజనేయులు సూచించారు.

ప్రభుత్వం సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన విద్యా అవకాశాలు

- జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్ లక్ష్మా నాయక్

మార్కాపురం, మే 23,ప్రభాతవార్త

ప్రభుత్వం నిరుపేద విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన విద్యా అవకాశాలు కల్పిస్తున్నట్లు ప్రకాశం, మార్కాపురం జిల్లాల సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్ లక్ష్మా నాయక్ అన్నారు. తర్లుపాడు మండలం కలుజువ్వలపాడు గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న సుమారు 270 మంది కూలీలకు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యా, వసతి సౌకర్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ లక్ష్మా నాయక్ హాజరై మాట్లాడుతూ 3వ తరగతి నుంచి పీజీ వరకు విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటుఅన్ని సౌకర్యాలతో కూడిన ఆధునిక భవనాలు, పౌష్టికాహారం, వైద్య సేవలు అందిస్తున్నట్లు వివరించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం క్రమం తప్పకుండా మెడికల్ చెకప్‌లు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు పదో తరగతి సహా పలు పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. కూలీలు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ వసతి గృహాల్లో చేర్పించి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకోవాలని లక్ష్మా నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట ఏఎస్‌డబ్ల్యూఓ రామకృష్ణ రెడ్డి, తర్లుపాడు హెచ్‌డబ్ల్యూఓ వెంకట్ రెడ్డి, కొనకనమిట్ల మండల వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటకాశయ్య, గ్రామ పెద్దలు పి యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు మూడుచక్రాల మోటార్ సైకిళ్లు అందజేత

కంభం, మే 23, ప్రభాతవార్త

జిల్లా కేంద్రమైన మార్కాపురంలో విభిన్నప్రతిభావంతులకు శనివారం త్రీవీలర్ స్కూటర్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని తురిమెల్ల గ్రామానికి చెందిన రావులకొల్లు సాలమ్మ అను వికలాంగురాలికి ఎమ్మెల్యే ముత్తుముల అశోకరెడ్డి అద్వర్యంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డోలా బాలవీరాంజనేయ స్వామి వారి చేతుల మీదుగా మూడు చక్రాల మోటార్ సైకిల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గానికి చెందిన 10 మంది దివ్యాంగులకు స్కూటర్లు పంపిణి చేయడం జరిగిందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తురిమెల్ల గ్రామం క్లస్టర్ ఇంచార్జి నారిశెట్టి కరుణాకర్, యల్లా నాగరాజు, సంగతాల నాగేశ్వరావు, రావులకొల్లు నాగార్జున పాల్గొన్నారు.

కంభం ఎంఆర్ఎఫ్ షోరూమ్‌లో చోరీ

- రూ.1.40 లక్షల నగదు అపహరణ

కంభం, మే 23, ప్రభాతవార్త

కంభం పట్టణంలోని ఎంఆర్ఎఫ్ టైర్ల షోరూమ్‌లో శనివారం తెల్లవారుజామున చోరీ జరిగింది. ఈ చోరీలో షోరూమ్ షట్టర్లు పగలగొట్టి షోరూమ్‌లోని బీరువా తాళాలు పగలగొట్టి అందులో ఉన్న రూ.1.40లక్షల నగదును అపహరించుకుని వెళ్లినట్లు తెలిసింది. సమాచారమందుకున్న కంభం ఎస్సై శివకృష్ణారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని చోరీజరిగిన తీరును పరిశీలించారు. షోరూమ్ యజమానులు సుబ్బారావు, గణేష్‌ల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

2026 జూన్ చివరి నాటికి వెలిగొండ ప్రాజెక్టు నీరు విడుదల చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలి

- రైతు సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షులు పమిడి వెంకట్రావు

మార్కాపురం టౌన్, మే 23, ప్రభాతవార్త

2026 జూన్ చివరి నాటికి వెలిగొండ ప్రాజెక్టు నీరు విడుదల చేస్తామన్న హామీని నిలబెట్టు కోవాలని రైతు సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షులు పమిడి వెంకట్రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం మార్కాపురం జిల్లా మహాసభలు ముగింపు సందర్భంగా జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వెలిగొండ ప్రాజెక్టు జూన్ నెలలో ప్రారంభించి ఈ ప్రాంతానికి నీరందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీటిపారుదల శాఖ మంత్రి రామానాయుడు ఇద్దరు పదేపదే ఈ ప్రాంతాన్ని సందర్శించి హామీ ఇచ్చారన్నారు. 30 సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టును ఉపయోగించుకొని రాజకీయంగా లబ్ధి పొందుతున్నారే కానీ, ప్రాజెక్టు పూర్తి చేసి ఈ ప్రాంతం అభివృద్ధికి చేసింది ఏమీ లేదని ఆరోపించారు. నిర్వాసితుల నష్టపరిహారం, మిగిలిపోయిన కాలువల పనులు పూర్తి కావాలంటే ఇంకా 3500 కోట్లు రూపాయలు ఖర్చు చేయాల్సి ఉండగా జూన్ నెలలో ప్రాజెక్టు కు నీరందిస్తామని చెప్పడం అంటే మరొకసారి ఈ ప్రాంత ప్రజలను మోసం చేసినట్లే అవుతుందని అన్నారు. చిత్తశుద్ధితో ఈ ప్రాజెక్టు పూర్తి చేసి ఈ ప్రాంత రైతుల కష్టాలు తీర్చాలని అన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం మన దేశ ఆహార ఉత్పత్తులు, రైతులపై తీవ్ర ప్రభావం చూపి రైతులు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి సంబంధించి అనేక మార్పులు తెచ్చిందని ఫలితంగా భవిష్యత్తులో వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో కి నెట్టబడి రైతులు దివాలా తీస్తారని వీటిని రైతులు తీవ్రంగా వ్యతిరేకించాలని ఆయన కోరారు.

నూతన కమిటి ఎన్నిక...

రైతు సంఘం నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా డి. తిరుపతిరెడ్డి, ఊసా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా పిల్లి తిప్పారెడ్డి, గాలి వెంకటరామిరెడ్డి, సహాయ కార్యదర్శులుగా డి.సోమయ్య, వి.రామకృష్ణ, కోశాధికారిగా జి.రాజశేఖర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులుగా దొడ్డ సుబ్బారెడ్డి, ఏరువ పాపిరెడ్డి, ఎం రత్నారెడ్డి, ఓర్సు అడివయ్యా, ఎం ప్రసాద్, కే వెంకటేశ్వర్లు, ఎం చంద్రపాల్, వెంకటరెడ్డి తదితరులను సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మ బాలనాగయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

లాడ్జిలలో పోలీసుల విస్తృత తనిఖీలు

మార్కాపురం టౌన్, మే 23, ప్రభాతవార్త



ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మార్కాపురం డీఎస్పీ నాగరాజు పర్యవేక్షణలో మార్కాపురం సీఐ అల్తాఫ్ హుస్సేన్ ఆధ్వర్యంలో మార్కాపురం టౌన్ ఎస్సై విశ్వనాథరెడ్డి మరియు రూరల్ ఎస్సై వేమన సమక్షంలో శనివారం మార్కాపురం పట్టణంలోని అన్ని లాడ్జీలలో విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఇటీవల చడ్డి గ్యాంగ్ సంచరిస్తున్నదనే సమాచారంతో పట్టణ శివార్లలో గుడారాలు వేసుకుని సంచరిస్తున్న అనుమానితులను ప్రశ్నించడం జరిగింది. వారి వివరాలను సేకరించి, అనుమానాస్పద కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు పలు జాగ్రత్తలు సూచించారు. రాత్రి సమయాల్లో ఇళ్ల తలుపులు, కిటికీలు బిగించి పెట్టుకోవాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అపరిచితులను ఇంట్లోకి అనుమతించకూడదన్నారు. నగదు, బంగారు ఆభరణాలు భద్రంగా ఉంచుకోవాలన్నారు. కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదన్నారు. రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండి, పొరుగువారితో సమన్వయం కలిగి ఉండాలన్నారు. ఒంటరిగా ఉన్న వృద్ధులు, మహిళల ఇళ్లపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎలాంటి అనుమానాస్పద వాహనాలు లేదా వ్యక్తులు కనిపించిన వెంటనే డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నారని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.

మార్కాపురం వార్త

మండలంలో అనుమానిత షాపులలో తనిఖీలు

త్రిపురాంతకం, మే23, ప్రభాతావార్త

మండల పరిధిలోని ఊరిచివరన గల ప్రదేశాలలో మరియు ఐసోలేటెడ్‌గా గల అనేక ప్రదేశాలను స్థానిక సీఐ జి అస్సాన్, ఎస్ఐ శివరామయ్యతో కలసి చెక్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అనుమానితులను చెక్ చేయటం, వారి వివరాలను తెలుసుకోవడం, అనుమానంగా తిరిగే ప్రజల యొక్క సమాచారాన్ని పోలీసులకు తెలియజేయడం కొరకు మరియు ఇటీవల కాలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్న సందర్భంగా నేరాలను నివారించుటలో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో త్రిపురాంతకం పోలీస్ స్టేషన్ పరిధిలోని అనేక ప్రదేశాలను సీఐ, త్రిపురాంతకం పోలీస్ స్టేషన్ ఎస్ఐ, సిబ్బందితో కలసి చెక్ తనిఖీ చేయడం జరిగింది. మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ వారి ఆస్తులను, విలువైన ఆభరణాలను దొంగతనాల బారి నుండి ఎవరికి వారు కొంత బాధ్యతతో కాపాడుకోవాలని, ఏదైనా అనుమానిత వ్యక్తుల సమాచారం తెలిసినట్లయితే పోలీస్ వారికి తెలియజేయాలని సూచించారు.

దివ్యాంగుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

- రాష్ట్రవ్యాప్తంగా రూ.17.5 కోట్లతో 1,750 మందికి మూడు చక్రాల స్కూటర్లు

- విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మార్కాపురంలో ఉచిత మూడు చక్రాల స్కూటర్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

మార్కాపురం, మే 23, ప్రభాతవార్త

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. మార్కాపురం పట్టణంలోని సౌజన్య ఫంక్షన్ హాలులో శుక్రవారం నిర్వహించిన ఉచిత మూడు చక్రాల స్కూటర్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రూ.17.5 కోట్ల వ్యయంతో 1,750 మంది విభిన్న ప్రతిభావంతులకు మూడు చక్రాల స్కూటర్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మార్కాపురం జిల్లాలో తొలి విడతగా 40 స్కూటర్లను అందజేస్తున్నామని పేర్కొన్నారు. దివ్యాంగుల హాస్టళ్ల మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ.4.32 కోట్లు మంజూరు చేసిందని చెప్పారు. అలాగే విశాఖపట్నంలో రూ.200 కోట్లతో ప్యారా స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. విభిన్న ప్రతిభావంతులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు డిసేబుల్ కమిషన్ ఏర్పాటు చేసినట్లు, త్వరలో పూర్తి స్థాయి అధికారులను నియమిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 300 బ్యాక్‌లాగ్ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో దివ్యాంగ భవనాలు నిర్మించడంతో పాటు ఆటిజం సెంటర్లను ఏర్పాటు చేసి ప్రత్యేక వైద్యులను నియమించనున్నట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ ఎం.విజయసునీత మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న ఈ స్కూటర్లు విభిన్న ప్రతిభావంతుల దైనందిన జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కృత్రిమపరికరాలుకూడా అందజేయనున్నట్లు తెలిపారు. మరింత ఆత్మవిశ్వాసంతో అన్నిరంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సహాయ సంస్థ చైర్మన్ జి.నారాయణస్వామి, ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జి గూడూరు ఎరిక్షన్‌బాబు, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డీఆర్ఓ వెంకట శివరామిరెడ్డి, ఆర్డీవో ప్రభాకర్, జనసేన ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

శనివారం ఆదాయం రూ.16.8 లక్షలు

వలేటివారిపాలెం మే 23, ప్రభాతవార్త

మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించారు. తద్వారా స్వామి వారికి రూ.16,85,891 లు మేర ఆదాయం సమకూరింది. ఆలయప్రధాన అర్చకులు గౌరీశంకర్, నరసింహాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. అష్టోత్తర పూజల వలన రూ.8,550, కుంకుమార్చన పూజల ద్వారా రూ.22,960లు, తలనీలాలు టిక్కెట్లు వలన రూ.87,725లు, వాహనపూజల వలన రూ.5,460లు, ప్రత్యేక దర్శనంరూ.5,13,700లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వల రూ.300లు, రూముల అద్దెలు రూ.30,570లు, కవర్లు అమ్మకం వలన రూ.13,000లు, అన్నదానం నిమిత్తం రూ.6,64,281లు, లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.3,38,3450లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు.

గిద్దలూరు రూరల్ సిఐ రామకోటయ్య ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్

గిద్దలూరు, మే 23, ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాల మేరకు వేసవికాలంలో ప్రాపర్టీ నేరాలు అధికంగా జరుగుతున్న దృష్ట్యా ఇతర రాష్ట్రాలకు చెందిన నేర గ్యాంగులు సంచరిస్తున్నాయనే అనుమానంతో శనివారం సాయంత్రం 05.00 గంటల నుండి 08.00 గంటల గిద్దలూరు పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, హోటల్స్, లాడ్జీలు, అనుమాన ప్రదేశాలలో, అలాగే ఊరి చివర డేరాలు/గుడారాలు వేసుకొని నివసిస్తున్న సంచార జాతులపై ఎంఎస్‌సిడీల ద్వారా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు గిద్దలూరు రూరల్ సిఐ రామకోటయ్య రూరల్ సర్కిల్ పరిధిలోని రిసార్ట్‌లు, గ్రామ చివర ప్రాంతాలలో అనుమానితుల కదలికల గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మన పిల్లలే మనకు సంపద

- ఆరోగ్య పర్యవేక్షణ అధికారి ప్రసాద్

రాచర్ల, మే 23, ప్రభాతవార్త

మన పిల్లలే మనకు సంపద అని అనుమలవీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య పర్యవేక్షణ అధికారి ముత్యాల ప్రసాద్ అన్నారు. రాచర్ల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో శనివారం ఆయన పిల్లలే సంపద కార్యక్రమం నిర్వహించి ప్రజలకు ఆ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పర్యవేక్షణ అధికారి ముత్యాల ప్రసాద్ మాట్లాడుతూ మాతృత్వంలో తల్లి బిడ్డ ఆరోగ్యం, సంజీవని లో ఎలక్ట్రానిక్ ఆరోగ్య రికార్డు, స్వశక్తిలో మహిళ సాధికారిత, నైపుణ్యంలో వృత్తి, క్షేమంలో 60ఏళ్ల దాటిన తరువాత సేవలు గురించి తెలుసుకోవాలన్నారు. ముగ్గురు పిల్లలకు రూ.30వేలు, 3 కేజీల బియ్యం, నలుగురు పిల్లలకు రూ.40వేలు, 6 కేజీల బియ్యం ప్రోత్సాహకంగా ప్రభుత్వం అందిస్తోందని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హెచ్‌వి వీరాకుమారి, సిహెచ్‌ఓ రామాంజనేయులు, ఏఎన్ఎంలు, రఫీ, లక్ష్మి, వెంకటలక్ష్మి, ఆశాలు, సంతోషి కుమారి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మండలంలో విస్తృత తనిఖీలు చేపట్టిన ఎస్సై రాజ్ కుమార్

హనుమంతునిపాడు, మే 23, ప్రభాతవార్త

మండల కేంద్రమైన హనుమంతునిపాడు గ్రామం పరిసర ప్రాంతాలలో ఎస్సై రాజ్‌కుమార్ శనివారం విస్తృత తనిఖీలు చేపట్టారు. జిల్లాలో చెడ్డి గ్యాంగ్ కదలికలు దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ఎస్పీ హర్షవర్ధన్‌రాజు జిల్లా పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. అందులో భాగంగా పట్టణంలోని నిర్మానుష్య ప్రదేశాలు తదితర ప్రాంతాలను తనిఖీ చేశారు. ఊరి బయట నివసిస్తున్న వ్యక్తులను పరిశీలించడమే కాకుండా అనుమానిత వ్యక్తులను ప్రశ్నించి వారి వివరాలు సేకరించారు. ఎవరన్నా అనుమానిత అనుమానస్పద వ్యక్తులను గుర్తిస్తే వెంటనే 100 లేదా 112 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు. అలానే వేసవి సెలవులకు ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు ఇంటిలో విలువైన బంగారు ఇతర వస్తువులను నగదును ఉంచకుండా బంధువుల ఇళ్లల్లో కానీ బ్యాంకు లాకర్‌లో గాని భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ తనిఖీలలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వర్చువల్ మహానాడును విజయవంతం చేయాలి

- టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి

హనుమంతునిపాడు, మే 23, ప్రభాతవార్త

ఈనెల 27,28వ తేదీల్లో నిర్వహించనున్న వర్చువల్ మహానాడు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. కనిగిరి శాసనసభ్యులు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు శనివారం హనుమంతునిపాడు స్థానిక పార్టీ కార్యాలయంలో మండలంలోని పార్టీ నాయకులతో కార్యకర్తలతో కలిసి మహానాడు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి పార్టీ నాయకులతో చర్చించారు. అలాగే పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి గాయం తిరుపతిరెడ్డి, మండల యూనిట్ కన్వీనర్ దేవిరెడ్డి రాజారాంరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు చీకటి వెంకట సుబ్బయ్య, మండల ఉపాధ్యక్షులు కోటపాటి శేషయ్య, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, మండల ఎస్సీ సెల్ నాయకులు కత్తి తిరుపాలు తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు చేయూతనందించాలి

- మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీత

యర్రగొండపాలెం, మే 23, ప్రభాతవార్త

విభిన్న ప్రతిభావంతులకు ప్రతి ఒక్కరు చేయూతను అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత పేర్కొన్నారు. యర్రగొండపాలెం పట్టణంలోని వినుకొండ రోడ్డు బీసీ కాలనీలో పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మానవతా దృక్పథంతో పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సమాజంలో విభిన్న ప్రతిభావంతులను ఆదరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు వారికి ఏదో ఒక రూపంలో సహాయం అందిస్తే సమాజంలో వారు మరింత ఆశాభావంతో ముందుకు సాగుతారని సూచించారు. ఈ సందర్భంగా 30 మందికి ట్రై సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మంజునాథరెడ్డి, పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రిప్రజెంటేటివ్ ప్రవీణ్ కుమార్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

587 మార్కులతో మెరిసిన గుమ్మ యామినికి ఘన సత్కారం

- బీసీ భవన్‌లో అభినందన సభ నిర్వహణ

- చదువుపై ఆసక్తితోనే విజయాలు సాధ్యమని నాయకుల ప్రశంసలు

మార్కాపురం, మే 23, ప్రభాతవార్త

అగ్ని న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ గుమ్మ నాగార్జున కుమార్తె గుమ్మ యామిని పదవ తరగతి ఫలితాల్లో 587 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన సందర్భంగా శనివారం మార్కాపురంలోని బీసీ భవన్‌లో ఘన సత్కార కార్యక్రమం నిర్వహించారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన యామిని సాధించిన ఈ విజయంపై పలువురు నాయకులు, ప్రముఖులు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమానికి పియల్పి యాదవ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా టీడీపీ నాయకులు శాసనాల వీర బ్రహ్మం, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యపై మక్కువ, క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. యామిని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అగ్ని న్యూస్ చైర్మన్ కాళంరాజు రామకృష్ణ, కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, గోసు సుబ్బారావు, బుర్రి వెంకటేశ్వర్లు, రంగస్వామి గౌడ్, గుమ్మ బాల నాగయ్య, షేక్ ఉస్మాన్, పిన్నిక శివకుమార్, గుమ్మ గంగరాజు, గాలెయ్య, లక్ష్మీనారాయణ, చెంచయ్య, కొండలు, యామిని తల్లిదండ్రులు గుమ్మ నాగార్జున, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన జీవన విధానానికి పరిశుభ్రత ఎంతో కీలకం

- అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పనిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలి

- ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో కలెక్టర్ ఎం. విజయ సునీత, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

మార్కాపురం, మే 23, ప్రభాతవార్త

ఆరోగ్యకరమైన జీవన విధానానికి పరిశుభ్రత ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత అన్నారు. మార్కాపురం పట్టణంలోని సెవెన్ హిల్స్ వద్ద శనివారం నిర్వహించిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ వన్ స్టేట్ వన్ క్లీన్ మిషన్" కార్యక్రమంలో ఆమె ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని సూచించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయాలని, తడి చెత్త - పొడి చెత్తను వేరువేరుగా అందించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. పరిశుభ్రతతోనే వ్యాధులను నివారించడంతో పాటు సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మొదటివారం రోడ్లు, ప్రభుత్వ స్థలాల పరిశుభ్రత, రెండో వారం కాలువల శుభ్రపరిచే చర్యలు, మూడో వారం ఇళ్లు మరియు దుకాణాల వద్ద చెత్త వేరు చేసే విధానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నాలుగో వారం ప్రజా మరుగుదొడ్ల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పనిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని కోరారు. ప్రజల సహకారం ఉంటేనే పరిశుభ్రమైన పట్టణ నిర్మాణం సాధ్యమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, ఆర్టీసీ డీఎం లావణ్య, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

8:8.qxd 5/24/2026 12:02 AM Page 1

చల్లదనాన్ని పంచిన పవన్ కుమార్.. మానవతా సంస్థ జన్మదిన శుభాకాంక్షలు

కనిగిరి, మే 23, ప్రభాతవార్త
కనిగిరి పట్టణంలోని వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మన కనిగిరి మానవతా శాఖ సేవ సంస్థ ఆధ్వర్యంలో నిరంతరంగా నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శనివారం ఆర్‌డబ్ల్యూఎస్ విభాగంలో ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న పవన్ కుమార్ దాతగా సహకరించారు. ప్రజలకు చల్లని మజ్జిగ పంపిణీ చేయడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్న పవన్ కుమార్‌కు సంస్థ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

297 పోలింగ్ కేంద్రాలకు వైసీపీ బూత్ ఏజెంట్ల జాబితా సమర్పణ

కనిగిరి, మే 23, ప్రభాతవార్త
వైఎస్సార్‌సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు పార్టీ నాయకులు శనివారం కనిగిరి ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ అజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 297 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన వైఎస్సార్‌సీపీ బూత్ లెవల్ ఏజెంట్ల జాబితాను ఆయనకు అందజేశారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా పార్టీ తరుపున నియమించిన బూత్ స్థాయి ఏజెంట్ల వివరాలను అధికారికంగా సమర్పించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్, మడతల కస్తూరిరెడ్డి, సూరసాని మోహన్‌రెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాని గుంటూరు కుటుంబానికి దద్దాల ఆకాంక్ష

కనిగిరి, మే 23, ప్రభాతవార్త
కనిగిరి పట్టణంలోని గార్లపేట రోడ్డులో భారత్ గ్యాస్ గూడెం సమీపంలో గుంటూరు ప్రసాద్-భార్గవి దంపతుల నూతన గృహ ప్రవేశ వేడుక శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరు కుటుంబాన్ని అభినందించిన దద్దాల నారాయణ యాదవ్, కొత్త ఇంట్లో అడుగుపెట్టిన మీ కుటుంబం సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలు పొందుతూ కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కారక్యక్రమంలో ఇట్టెం కృష్ణ, ఇట్టెం వెంకటస్వామి, భూమిరెడ్డి వెంకటేశ్వర్లు, బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని గుంటూరు కుటుంబానికి గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు.

మహానాడు విజయానికి క్లస్టర్ స్థాయిలో కదలాలి

కనిగిరి, మే 23, ప్రభాతవార్త
తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని ఈనెల 27,28వ తేదీల్లో క్లస్టర్ స్థాయిలో నిర్వహించనున్న నేపథ్యంలో పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1875 క్లస్టర్ ఇన్‌చార్జులతోశనివారం ఆన్‌లైన్ ద్వారా సమావేశ మయ్యారు. మహానాడు విజయవంతానికి పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. క్లస్టర్ స్థాయిలో చేపట్టాల్సి న ఏర్పాట్లు, కార్యకర్తల భాగస్వామ్యం, కార్యక్రమ నిర్వహణలో పాటించాల్సి న అంశాలపై లోకేష్ దిశానిర్దేశం చేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు. మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి నాయకుడు, కార్యకర్త కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఎమ్మెల్యే ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన జూమ్ కాల్‌లో కనిగిరి పట్టణ అధ్యక్షుడు ఫిరోజ్‌తో పాటు క్లస్టర్ ఇన్‌చార్జిలు షేక్ రహిమాన్, బుల్లా బాలబాబు పాల్గొన్నారు.

ఆపరేషన్ క్లీన్ స్వీప్‌తో కనిగిరిలో పరిశుభ్రత సందేశం

కనిగిరి, మే 23, ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని శనివారం కనిగిరి పురపాలక సంఘం పరిధిలోని ఏపీఎస్‌ఆర్టీసీ డిపో ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మున్సి పల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ పాల్గొన్నారు. పరిశుభ్రమైన వాతావరణం ప్రజల ఆరోగ్యానికి ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను తమ బాధ్యతగా భావించాలని వారు సూచించారు. కార్యక్రమంలో అధికారులు, మున్సి పల్, సచివాలయ సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొని పరిశుభ్రత కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

కుందురు మాల్యాద్రి రెడ్డి భౌతికకాయానికి దద్దాల నివాళి

పామూరు, మే 23, ప్రభాతవార్త
పామూరు మండలం దూబగుంట పంచాయతీ కొత్తపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త కుందురుమాల్యాద్రిరెడ్డి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ కనిగిరి నియోజకవర్గం ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ శనివారం ఉదయం మండల పార్టీ శ్రేణులతో కలిసి మాల్యాద్రిరెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగసాని హుస్సేన్‌రెడ్డి, కల్లూరిరామిరెడ్డి, అంబటికొండారెడ్డి, షేక్ నాయబ్ రసూల్, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ శ్రీనివాసులు, రేగలగడ్డ నాగరాజు, చింతలపూడి మల్లిఖార్జునరెడ్డి, కోటపాటి వెంకట స్వామి, కోటపాటి రవికుమార్, కోటపాటి బాలకృష్ణారెడ్డి, కొప్పోలు సంజీవరెడ్డి, కుందురు మాలకొండరాయుడు, కోటపాటి రాజశేఖర్‌రెడ్డి, కోటపాటి రమణారెడ్డి, ఉడుముల ఆదినారాయణరెడ్డి, ఉడుముల కృష్ణారెడ్డి, ఉడుముల ప్రభాకర్‌రెడ్డి, రాచకొండ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేయడం నేరం

పామూరు, మే 23, ప్రభాతవార్త
పామూరు మండలం నిమ్మచెట్లపల్లి అంగన్‌వాడీ కేంద్రం నందు కిశోరి వికాసం 2026 ప్రత్యేక వేసవి శిబిరాల కార్యక్రమం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎంవీఎస్ పార్వతి అధ్యక్షతన శనివారంజరిగింది. ఈ సందర్భంగా పార్వతి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్య నేరమన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనార్థాల గురించి వివరించారు. పిల్లలను బడికి పంపాలన్నారు. బాల్య వివాహాలు జరిగితే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కి సమాచారం ఇవ్వాలని అన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్త పి.ఈశ్వరమ్మ, హెల్పర్ లక్ష్మీ కుమారి, కిశోరి బాలికలు, మహిళలు పాల్గొన్నారు.

రైతులు అసత్య ప్రచారాలు నమ్మవద్దు

- ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్

పామూరు, మే 23, ప్రభాతవార్త
రాష్ట్రంలోని రైతాంగానికి అవసరమైనటువంటి ఎరువులు సమృద్ధిగా నిల్వలు ఉన్నాయని అసత్య ప్రచారాలను నమ్మి అపోహలు కలగవద్దని కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ కోరారు. యూరియా డీఏపీ అమ్మకాలపైఎటువంటి నిబంధనలు లేవని ఆయన తెలిపారు. వచ్చే రెండు నెలల వరకు పుష్కలంగా ఎరువులు నిల్వలు ఉన్నట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయశాఖ మంత్రి ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు రైతులు సమస్యలపై సమీక్షలు నిర్వహిస్తున్నట్లు యూరియా డీఏపీ అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ తెలిపారు.

అల్లంనేనికి మంత్రి నివాళి

అద్దంకి , మే 23, ప్రభాతవార్త
రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండలంలోని తిమ్మాయపాలెం గ్రామంలో అల్లంనేని కాశి మాతృమూర్తి ఇటీవలే అనారోగ్యంతో పరమపదించగా శనివారం వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట టిడిపి నాయకులు వున్నారు.

టీడీపీ కేంద్ర కార్యాలయంలో యూనిట్ ఇన్‌చార్జీల శిక్షణలో గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మే 23, ప్రభాతవార్త
మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం లో నిర్వహిస్తున్న టీడీపీ క్యాడర్‌కి శిక్షణా తరగతులలో భాగంగా శనివారం యూనిట్ ఇన్‌చార్జిలకు శిక్షణ ఇచ్చిన దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి.ఈ సందర్భంగా శిక్షణా తరగతులకు హాజరైన యూనిట్ ఇన్‌చార్జిలకు సూపర్‌సిక్స్ పథకాలు - సూపర్ హిట్ అయ్యాయని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని తెలియజేశారు. అదే స్ఫూర్తితో యూనిట్ ఇన్‌చార్జిలు అందరూ మీమీ నియోజకవర్గాల్లో గ్రామాలలోతెలుగుదేశం పార్టీ బలోపేతం అయ్యే విధంగా కృషి చేయాలని తెలియజేశారు.

ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య

దర్శి, మే 23, ప్రభాతవార్త
దర్శి మున్సి పాలిటీలోని 1వ వార్డులో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ఒక రాష్ట్రం ఒక పరిశుభ్రత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొని వార్డులోని రోడ్లను ఊడ్చి శుభ్రంచేశారు. అనంతరం వార్డులో పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలు చోట్ల సైడు డ్రైన్స్ కావాలంటూ ప్రజలు తెలుపగా వాటిని వెంటనే ఏర్పాటు చేసే విధంగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమీషనర్ అర్జున్‌రావు, సతీష్, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పారాక్వాట్ డైక్లోరైడ్ 24 శాతం ఎస్‌ఎల్ కలుపు మందు నిషేధం

ముండ్లమూరు, మే23, ప్రభాతవార్త
పారాక్వాడ్ 24శాతం ఎస్ఎల్ కలుపు మందును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాత్కాలికంగా నిషేధించినట్లు మండల వ్యవసాయాధికారి తిరుమలరావు అన్నారు. శనివారం పలు పురుగు మందుల షాపులను తనిఖీ చేయడం జరిగింది. మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ పారాక్వాట్ కలుపు మందును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిషేధించిందని ఈ నిషేధం 22.05.2026 నుంచి అమలులోకి వస్తుందన్నారు. పారాక్వాట్ అత్యంత విషపూరితమైన కలుపు మందు అని, ఇది మనుషుల ఆరోగ్యానికి తీవ్ర ప్రమాదం అదే విధం ప్రజా భద్రత కూడా తీవ్రమైన ముప్పు వాటిల్లుతుందన్నారు. మండలంలోని పురుగుమందు డీలర్లు అందరూ అమ్మకాలు కొనుగోలు నిలిపివేయాలని తెలిపారు. మన గ్రోమోర్ సెంటర్లో 19,080 రూపాయలు విలువ గల 36 లీటర్ల పారాక్వాట్ కలుపు మందును, అదే విధంగా శ్రీనివాస ఫర్టిలైజర్స్‌లో 29,600 రూపాయలు విలువ గల 80 లీటర్ల పారాక్వాట్ కలుపు మందుకు సంబంధించి అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగిందన్నారు.

రెవెన్యూ సమస్యలపై మంత్రి అనగానితో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ భేటీ

దర్శి, మే 23, ప్రభాతవార్త
మంగళగిరి కేంద్ర టీడీపీ కార్యాలయంలో శనివారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్‌ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భం గా నియోజకవర్గ కేంద్రమైన దర్శిలో సబ్ రిజిస్ట్రర్ కార్యాలయానికి పక్కా భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. దీనిపై మంత్రి అనగాని సానుకూలంగా స్పందించి త్వరలో నిధులు విడుదలవుతాయని హామీ ఇచ్చారు.అదే విధంగా రెవెన్యూ సిబ్బంది కొరత దర్శి నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా రైతుల ఆధీనంలో ఉన్న వేల ఎకరాల అసైన్డ్‌భూములు 22ఏ కింద ఉన్న భూములు రైతులకు ఇబ్బంది లేకుండా సర్వేలు చేసి రిజిస్టర్లు నిర్వహించాలని డాక్టర్ లక్ష్మీ మంత్రిని కోరారు. దీనిపై కూడా మంత్రి సానుకూలత వ్యక్తం చేసినట్లు డాక్టర్ లక్ష్మీ వివరించారు.

తుపాకుల లక్ష్మీదేవి భౌతికకాయానికి దద్దాల నివాళి

పామూరు, మే 23, ప్రభాతవార్త
వైఎస్సార్‌సీపీ పామూరు పట్టణ యువజన విభాగం అధ్యక్షులు తుపాకుల ఆంజనేయులురెడ్డి సతీమణి తుపాకుల లక్ష్మీదేవి గుండెపోటు కారణంగా ఆకస్మికంగా మరణించారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ కనిగిరి నియోజకవర్గం ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ శనివారం ఉదయం మండల పార్టీ శ్రేణులతో కలిసి లక్ష్మీదేవి భౌతికకాయాన్ని సందర్శింఇచ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగసాని హుస్సేన్‌రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, అంబటి కొండారెడ్డి, షేక్ నాయబ్ రసూల్, జొన్నలగడ్డ గోవిందయ్య, ఇర్రి కృష్ణారెడ్డి, షేక్ గయాజ్, శ్రీరామ శ్రీనివాసులు, రేగలగడ్డ నాగరాజు, ఉడుముల మధుసూదన్‌రెడ్డి, షేక్ బారా షరీఫ్, షేక్ రసూల్, గాజులపల్లి శ్రీనివాసులరెడ్డి, పుట్లూరి యోగిరెడ్డి, షేక్ రసూల్,ఉడుముల నారాయణరెడ్డి, డాక్టర్ సిద్దవటం వెంకటరెడ్డి, ఇర్రి వెంకటేశ్వర్లురెడ్డి, పోలేపల్లి సిద్దయ్య, మానం ప్రసాద్, బూసరాజు హరీష్, రాచకొండ మధు తదితరులు పాల్గొన్నారు.

రాములోరికి మొక్కులు తీర్చుకున్న గంగసాని

పామూరు, మే 23, ప్రభాతవార్త
పామూరు వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి రాములోరికి మొక్కులు తీర్చుకున్నారు. తన స్వగ్రామమైన మోపాడు పంచాయతీ పరిధిలోని వాకం వారిపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన సీతారాముల దేవస్థానానికి సంబంధించిన తిరుణాల సందర్భంగా స్వయంగా ఉత్సవ విగ్రహాలను ట్రాక్టర్ ద్వారా నడిపి గ్రామంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొని రాముల వారి గుడిలో తమ మొక్కులు తీర్చుకున్నారు.

నేడు సంతమాగులూరు మండలంలో మంత్రి గొట్టిపాటి పర్యటన



సంతమాగులూరు, మే 23,ప్రభాతవార్త
మండలంలోని పలుగ్రామాలలో విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటిస్తారని కార్యాలయ సిబ్బంది ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10:00 గంటలకు సంతమాగులూరు మండలం లోని కామేపల్లి గ్రామంలో,ఉదయం 10:30 గంటలకు పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అలాగే మండలంలోని బండివారిపాలెం గ్రామంలో పీఎం సూర్యఘర్ ఉచిత సోలార్ పథకం ప్రారంభిస్తారు. అనంతరం ఉదయం 11:00 గంటలకు మండలం లోని మిన్నెకల్లు గ్రామంలో కె.జి రోడ్డు నుండి బండివారిపాలెం వయా మిన్నెకల్లు వరకు 3 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన బి.టి. రోడ్డును ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 11:45 గంటలకు మండలం లోని చవిటిపాలెం గ్రామంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని కార్యాలయ సిబ్బంది, మండల టిడిపి అధ్యక్షుడు చేవూరి వాసు రెడ్డి తెలిపారు.

నిరంతర పర్యవేక్షణలో పట్టణ సరిహద్దుల వద్ద స్పెషల్ డ్రైవ్‌లు

యర్రగొండపాలెం, మే23, ప్రభాతవార్త
యర్రగొండపాలెం పట్టణంలో పోలీసులు శాంతి భద్రతలను నిరంతరం పరిరక్షణ చేస్తున్న విషయం తెలిసిందే. పోలీసు శాఖ తరుపున శాంతి భద్రతల కోసం అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడం కోసం పోలీసులు నిరంతరం శివారు హద్దులపై కూడా నిఘా పెట్టిశ్రమిస్తున్నారు.మార్కాపురంజిల్లా యర్రగొండపాలెం పట్టణంలోని చివరి హద్దు కాలనీల వైపు కార్డెన్ సెర్చ్ పేరుతో ఇప్పటికే కాలనీల తనిఖీలు నిర్వహిస్తున్న సంగతి విధితమే. అదేవిధంగా పట్టణ చివరి హద్దులో సంచార జాతులు చిన్న చిన్న టెంట్లను వేసుకుని వారి వారి వృత్తులకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించుకుంటు తరలి వెళ్తుంటారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా శనివారం తమ సిబ్బందితో కలిసి అలాంటి వారిని కూడా తనిఖీలు నిర్వహించారు. సీఐ అజయ్‌బాబు, ఎస్సై దేవకుమార్ ఆధ్వర్యంలో శాంతి భద్రతల పర్యవేక్షణ, అసాంఘిక కార్యక్రమాల నియంత్రణ కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. స్పెషల్ డ్రైవ్‌ల ద్వారా ప్రత్యేక నిఘా పెడుతున్నారు. పట్టణంలో ఇప్పటికే ప్రత్యేక తనిఖీలను నిర్వహిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాలలో పేకాట, కోడి పందాలు, అనేక చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరగకుండా పర్యవేక్షణ చేస్తున్నారు. మరో వైపు పట్టణంలోని పలు కూడలిలో మైకుగొట్టాలను ఏర్పాటు చేసి రికారింగ్ ద్వారా ట్రాఫిక్ నియంత్రణపై సూచనలను అందించే కార్యక్రమం ప్రజల నుంచి మంచి స్పందనే వస్తుంది. ఏదీ ఏమైనా సీఐ, ఎస్సైలు బాధ్యతలు చేపట్టిన నుంచి కార్డెన్ సెర్చ్, స్పెషల్ డ్రైవ్‌లతో పాటు ట్రాఫిక్ నియంత్రణ సక్రమంగా నిర్వహిస్తున్నట్లు ప్రజలు చర్చించుకోవడం కొసమెరుపు.

భక్తులతో కిక్కిరిసిన శ్రీ రంగస్వామి క్షేత్రం

రాచర్ల, మే 23,ప్రభాతవార్త
మండలంలోని జెపి చెరువు అటవీ ప్రాంతంలో వెలసి ఉన్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి క్షేత్రం శనివారం ప్రత్యేక పూజల సందర్భంగా భక్తులతో కిక్కిరిసిపోయింది. శనివారం ప్రత్యేక పూజలు కావడంతో భక్తులు విరివిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు చేసి భక్తుల చేత పూజలు చేయించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా భక్తులకు దర్శనానికి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి మల్లవరపు నాగయ్య ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక పూజలు సందర్భంగా ఆలయంలోని శ్రీ కృష్ణదేవరాయ కాపు బలిజ అన్నసత్రం, శ్రీ గోపాలకృష్ణ యాదవ అన్న సత్రాల్లో భక్తులకు ఉచిత అన్నదానం చేసినట్లు సత్ర నిర్వాహకులు కన్నసాని గోపాలరావు, తోట చంద్రయ్య, బొల్లవరం ఆదినారాయణ, మేకల తిరుపాల్ యాదవ్‌లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ చైతన్య, చైర్మన్ సిద్ధం నరసింహులు, పాలకమండలి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు అద్దంకి పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

అద్దంకి , మే 23,ప్రభాతవార్త
అద్దంకి పట్టణ విద్యుత్ వినియోగదారులకు ఆదివారం యన్ ఎస్ పి కాలనీలో నూతనంగా నిర్మించిన సబ్ స్టేషన్ కి లైన్ కలిపే పనుల్లో భాగంగా ఉదయం 7:30గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ అధికారులు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుని సంస్థకు సహకరించవలసిందిగా అధికారులు కోరారు. విద్యుత్ సరఫరా నిలిపి వేసే ప్రాంతాలు పోతురాజు గండి వద్ద నుండి, అన్నా క్యాంటీన్ వరకు, ఒంగోలు రోడ్డుకి పడమర వైపు పోతురాజు గండి, సంజీవ్ నగర్, భాగ్యనగర్, గీతా మందిరం ,పోలీస్ స్టేషన్ రోడ్డు, బంగ్లా రోడ్డు ఈ ప్రాంతాలలో ఉదయం 7.30 నిమిషాల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం దామోదర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

3వ వార్డులో నంబూరివారిపాలెంలో ఒక రాష్ట్రం ఒక పరిశుభ్రత లక్ష్యం కార్యక్రమం

అద్దంకి , మే 23, ప్రభాతవార్త
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఆపరేషన్ క్లీన్ స్లీప్ ఒక రాష్ట్రం ఒక పరిశుభ్రత లక్ష్యం కార్యక్రమం 3వ వార్డు నంబూరు వారి పాలెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్వచ్ఛంద కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్ చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు, అద్దంకి మున్సి పల్ కమిషనర్ రవీంద్ర , శాలరీ ఇన్స్పెక్టర్ బాజీ, సచివాలయం శానిటరీ సెక్రెటరీ, డ్వాక్రా మహిళలు, ఆర్పీలు పాల్గొని ప్రతి ఇంటికి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా ఇవ్వాలని అవగాహన చేయుట జరిగింది.

చంద్రబాబు పాలనలోనే బడుగులకు నాణ్యమైన వైద్యం

- ముఖ్యమంత్రి సహాయ నిధితో పేదలకు ఆర్థిక భరోసా

- రాష్ట్రాభివృద్ధి, పేదల సంక్షేమమే కూటమి ధ్యేయం

- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి , మే 23, ప్రభాతవార్త
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలోనే బడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన విద్య, వైద్యం అందుతుందని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. మంత్రి గొట్టిపాటి శనివారం అద్దంకి నియోజకవర్గంలో పర్యటించారు. ముందుగా సంతమాగులూరు మండలంలోని పుట్టావారిపాలెం క్యాంప్ కార్యాలయంలో 140 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.62,02,865., విలువైన చెక్కులు, ఎల్ఓసీలను మంత్రి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాడ్లాడుతూ., ముఖ్యమంత్రి సహాయ నిధి సహాయంతో పేదలకు ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగుతుందన్నారు. అద్దంకి నియోజకవర్గంలోనే ఇప్పటి వరకు 3078 మందికి రూ.25.93 కోట్ల విలువైన చెక్కులు, ఎల్ఓసీలను అందజేసినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా వందల కోట్ల రూపాయిల సీఎంఆర్ఎఫ్ నిధులతో లక్షలాది మంది లబ్ధిపొందారని మంత్రి గొట్టిపాటి తెలిపారు.

అద్దంకి మున్సిపాలిటీ ద్వారా తాగునీటి సరఫరాకు వాటర్ ట్యాంకర్లు ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మే 23,ప్రభాతవార్త
అద్దంకి పర్యటనలో భాగంగా స్థానిక రిజిస్టార్ కార్యాలయాన్ని మంత్రి గొట్టిపాటి సందర్శించారు. ఉద్యోగుల కార్యాకలాపాలు, విధులు, ప్రజలకు అందుతున్న సేవలు, ఇతర అంశాలపై ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవన స్థితిగతులపైనా మంత్రి ఆరా తీశారు.ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు వచ్చే విధంగా కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సేవలందించాలని సిబ్బందికి ఆయన సూచించారు. అనంతరం అద్దంకి మున్సి పాలిటీలో తాగునీటి సరఫరా కోసం అధికారులు ఏర్పాటు చేసిన రెండు వాటర్ ట్యాంకర్లను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. వేసవితో పాటు, రాబోయే రోహిణీ కార్తెలో ప్రజలకు ఎటువంటి తాగునీటి ఇబ్బందులూ లేకుండా సరఫరా ఉండేలా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. అదే విధంగా అద్దంకి టౌన్ లో ప్రజలకు ఇబ్బంది లేకుండా చలి వేంద్రాలుతో పాటు మజ్జిగ పంపిణీ చేయించాలని సూచించారు. కార్యక్రమంలో కూటమి నేతలతో పాటు అధికారులు పాల్గొన్నారు.

పలువురికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి గొట్టిపాటి

అద్దంకి , మే 23, ప్రభాతవార్త
మండలంలోని తిమ్మాయపాలెం గ్రామంలో పసుపులేటి వెంకట్రావు, అంజలి దంపతుల కుమారుడి వివాహం ఇటీవల జరుగగా నూతన వధూవరులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తొట్టెంపూడి వినాయకరావు కుమారుని వివాహ్ ఇటీవల జరుగగా వారి నివాసానికి వెళ్ళి నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలిపారు. అద్దంకి పట్టణం 9వ వార్డులో కంచర్ల సుబ్బారావు కుమార్తె వివాహ్ ఇటీవల జరగగా వారి నివాసానికి వెళ్ళి నూతన వధూవరులను మంత్రి గొట్టిపాటి రవికుమార్ అశ్వీరదించి శుభాకాంక్షలు తెలిపారు.

సత్తెనపల్లి 132 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో ట్రాన్స్ ఫార్మర్ పేలి ఇద్దరికి తీవ్రగాయాలు

- క్షతగాత్రులను హాస్పటల్‌కి వెళ్లి పరామర్శించి మెరుగైన వైద్యచికిత్స అందించాలని ఆదేశించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి , మే 23, ప్రభాతవార్త
సత్తెనపల్లిలో 132 విద్యుత్తు సబ్స్టేషన్‌లో ట్రాన్స్ ఫార్మర్ పేలి ఇద్దరికీ గాయాలైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. మరమ్మత్తులు చేస్తుండగా జరిగిన ప్రమాదం ప్రమాద విషయం తెలిసిన వెంటనే ఘటనపై ఆరా తీసిన మంత్రి గొట్టిపాటి.మెరుగైన వైద్య సేవల బాధితులను గుంటూరుకు తరలించాలని మంత్రి గొట్టిపాటి ఆదేశం. ఆసుపత్రికెళ్లి క్షతగాత్రులను స్వయంగా పరామర్శించిన మంత్రి గొట్టిపాటి.కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని సూచించిన మంత్రి. ప్రభుత్వం అండగా ఉంటుందని కుటుంబసభ్యులకు హామీ ఇచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

24-5Pg 9_24-5Pg5.qxd 23/May/26 11:12 PM Page 1

ఇరాన్‌పై మళ్లీ అమెరికా దాడి!

దౌత్యయత్నాలు విఫలమైతే సైనిక చర్యకు ట్రంప్ ప్రణాళిక

వాషింగ్టన్, మే 23: అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ఒప్పందానికి సంబంధించి ఏ క్షణంలోనైనా ప్రకటన రావొచ్చని వార్తలు వస్తుండగా మరోవైపు ఇరాన్‌పై మరోసారి దాడులకు అమెరికా సన్నద్ధమవుతుందనే నివేదికలు వెలువడుతున్నాయి. చివరి నిమిషంలో దౌత్య ప్రయత్నాలు విఫలమైతే సైనిక చర్యల దిశగా వెళ్లేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అమెరికా అధికారులను ఉటంకిస్తూ అక్కడి మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, రక్షణమంత్రి పీట్ హెగ్సెత్‌తోపాటు కీలక అధికారులతో ట్రంప్ శుక్రవారం ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో ఇరాన్‌పై తదుపరి తీసుకోవాల్సిన చర్యల గురించి అధ్యక్షుడు వారితో చర్చించినట్లు తెలుస్తోంది. ఇరాన్‌తో చర్చలు విఫలమైతే వెంటనే సైన్యాన్ని రంగంలోకి దించే విషయం గురించి వారు మాట్లాడుకున్నారని అధికార వర్గాలు తెలిపాయి. అయితే, దాడులకు సంబంధించి ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని వెల్లడించాయి. ఈ సమావేశం తర్వాత వైట్‌హౌస్ అధ్యక్షుడి కార్యక్రమాలకు సంబంధించి కీలక మార్పులు చేసినట్లు తెలుస్తోంది. మెమోరియల్ డే సందర్భంగా న్యూజెర్సీకి వెళ్లాలని ట్రంప్ తొలుత నిర్ణయించుకున్నారు. అయితే, దాన్ని రద్దు చేసుకున్న ఆయన వైట్‌హౌస్‌లోనే ఉండనున్నారు. ఇక, అమెరికాకు చెందిన పలువురు సైనిక, నిఘా అధికారులు కూడా తమ ప్రణాళికలను రద్దు చేసుకున్నారు.

నా కుమారుడి పెళ్లి వెళ్లడం లేదు: ట్రంప్

ఇరాన్‌పై దాడులకు అమెరికా సన్నద్ధమవుతుందనే వార్తల నేపథ్యంలో ట్రంప్ కీలక ప్రకటన చేశారు. తన కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ వివాహానికి హాజరుకావడం లేదన్నారు. ట్రంప్ జూనియర్, బెట్టినా ఆండర్సన్‌ల పెళ్లి చూడాలని తనకు ఎంతో ఆశగా ఉండటంలా అధ్యక్షుడు ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. అయితే, ప్రభుత్వ కార్యక్రమాల వల్ల తాను అక్కడికి వెళ్లలేకపోతున్నానని తెలిపారు. ఈ కీలక సమయంలో తాను వైట్‌హౌస్‌లోనే ఉండటం అత్యంత ముఖ్యమని భావిస్తున్నట్లు వెల్లడించారు.

అమెరికా 'గ్రీన్‌కార్డ్'కు స్వదేశం నుంచి దరఖాస్తు!

నిబంధనల్లో మార్పులు చేసిన ట్రంప్ ప్రభుత్వం

కొందరిని మినహాయిస్తున్నట్లు వెల్లడి

వాషింగ్టన్, మే 23: అమెరికాలో శాశ్వత నివాస హక్కు (గ్రీన్‌కార్డు) కోరే తాత్కాలిక వలసదారులు ఇకపై దరఖాస్తులు సమర్పించడానికి స్వదేశానికి వెళ్లాల్సి ఉంటుందని అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ (యుఎస్‌సిఐఎస్) స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ రూల్ అందరికీ కాదని తెలుస్తోంది. తాజాగా అగ్రరాజ్యం ఇందులో కొన్ని మినహాయింపులు ప్రకటించింది. 'అమెరికా జాతీయ ప్రయోజనాలు లేక ఆర్థిక ప్రయోజనాలు ముఖ్యం అనుకునే వలసదారులకు ఈ రూల్స్ నుంచి మినహాయింపులు ఇస్తాం. గ్రీన్‌కార్డ్ ఆశావహులు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా మా దేశానికి ప్రయోజనం ఉందని భావిస్తే.. వాటిని మేం పరిగణనలోకి తీసుకుంటాం. దాంతో వారు ప్రస్తుతం నిబంధనల ప్రకారమే కొనసాగే అవకాశం ఉంటుంది. మిగతా వారిని వారి మాతృదేశానికి వెళ్లి దరఖాస్తు చేసుకోమని సూచిస్తాం' అని యుఎస్‌సిఐఎస్ ప్రతినిధి జాక్ కహ్లర్ వెల్లడించారు. అవి ఈ దేశానికి ప్రయోజనం కలిగించే వ్యక్తుల నుంచి వచ్చిన దరఖాస్తులు అని ఎలా నిర్ణయిస్తారో మాత్రం వెల్లడించలేదు. ముందురోజు వెలువరించిన గ్రీన్‌కార్డు నిబంధనల ప్రకారం అసాధారణ పరిస్థితుల్లోనే ఇందుకు మినహాయింపు ఉంటుందని జాక్ కహ్లర్ వెల్లడించిన సంగతి తెలిసిందే. అలాంటి మినహాయింపు కోరుతూ దరఖాస్తు చేసుకునే వారి విషయంలో అధికారులు అన్ని పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, తగిన నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. కొత్త నిబంధనలతో చట్టంలోని లొసుగులను ఉపయోగించుకుంటూ ఈ వ్యవస్థను దుర్వినియోగం చేసే అవకాశాలు తగ్గిపోతాయని పేర్కొన్నారు.

సింధుజలాల వినియోగానికి రూ.22వేల కోట్లతో రెండు భారీప్రాజెక్టులు

శ్రీనగర్, మే 23: పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం ఆపరేషన్‌సింధూర్‌చేపట్టిన భారత్ సింధుజలాల నిలిపివేతను కూడా అమలుచేసి పాక్‌ను దిక్కుల్లోకి నెట్టినసంగతి తెలిసిందే. పహల్గామ్ ఉగ్రదాడి ప్రతీకారంగా భారత్ పాకిస్థాన్ తో ఉన్న 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని భారత్ తాత్కాలికంగా నిలిపివేసింది. పాకిస్థాన్ లో ఉగ్రవాదం పూర్తిగా అణిచివేసేంత వరకూ ఈ ఒప్పందాన్ని పునరుద్ధరించలేమని భారత్ స్పష్టం చేసింది. పశ్చిమ నదులపై ముఖ్యంగా చీనాబ్ నదిపై హక్కులను పూర్తిగా వినియోగించుకోవడానికి భారత్ భారీ ప్రాజెక్టులను వేగవంతం చేసింది. కేంద్ర ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్ లోని చీనాబ్ నదిపై సుమారు రూ. 3,200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన దుల్హస్తి స్టేజ్2 జలవిద్యుత్ ప్రాజెక్టు పర్యావరణ అనుమతులు లభించాయి. ఇది గతంలో ఉన్న 390 మెగావాట్ల దుల్హస్తి స్టేజ్ 1 ప్రాజెక్ట్ కు పొడిగింపుగా ఉంటుంది. చీనాబ్ నదిపై అత్యంత కీలకమైన, దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న 1,856మెగావాట్ల సవాల్ కోట్ ప్రాజెక్ట్ పనులను కేంద్రం వేగవంతం చేసింది. ఈ మేరకు నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ ఈ డ్యామ్, టన్నెల్ నిర్మాణానికి అంతర్జాతీయ బిడ్డర్లను ఆహ్వానించింది. ఈమొత్తం ప్రాజెక్ట్ వ్యయం సుమారు రూ.22,700 కోట్లు ఉండవచ్చని అంచనా. ఇక ప్రస్తుతం సింధూ నది జలాల ఒప్పందం నిలిపివేత నేపథ్యంలో దశాబ్దాలుగా పాకిస్థాన్ అభ్యంతరాల వల్ల ఆగిపోయిన సవాల్ కోట్, పాకల్ దుల్, రాతల్, కిరు వంటి మెగా ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసి జమ్మూ కాశ్మీర్ ఇంధన అవసరాలను తీర్చాలని భారత్ నిర్ణయం తీసుకుంది.

పశ్చిమాసియాలో ముసిరిన యుద్ధమేఘాలు

గగనతలం మూసివేసిన ఇరాన్

టెహ్రాన్, మే 23: అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తీవ్ర స్థాయికి చేరాయి. ఇరాన్‌పై కొత్త దాడులు చేసేందుకు అమెరికా సన్నద్ధమవుతోందన్న వార్తల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ పరిణామాల నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యగా ఇరాన్ తమ గగనతలాన్ని పూర్తిగా మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు నిలిచిపోవడంతో పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారింది. రాబోయే 24 గంటల్లో దౌత్యపరంగా కీలక పురోగతి లేకపోతే ఇరాన్‌పై భారీ సైనిక చర్యలకు ఆమోదం తెలిపేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొగ్గు చూపుతున్నారు. దాడులపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని

కూడా తెలుస్తోంది. ఈ ఉద్రిక్తతల కారణంగా అమెరికా సైనిక, నిఘా వర్గాలకు చెందిన పలువురు అధికారులు తమ మెమోరియల్ డే వారాంతపు ప్రణాళికలను రద్దు చేసుకున్నట్లు తెలిసింది. శనివారం పరిస్థితులు తీవ్రరూపం దాల్చడంతో న్యూజెర్సీలో తన వారాంతపు పర్యటనను రద్దు చేసుకున్న ట్రంప్ హుటాహుటిన వాషింగ్టన్‌కు తిరిగి వచ్చారు. ఈ సంక్షోభం తీవ్రతకు అద్దం పట్టేలా తన కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ వివాహానికి కూడా తాను హాజరుకాలేనని ట్రంప్ స్వయంగా ప్రకటించారు. ప్రభుత్వానికి సంబంధించిన పరిస్థితుల దృష్ట్యా నేను వాషింగ్టన్‌లోనే ఉండటం ముఖ్యమని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఇది ప్రస్తుతం నెలకొన్న గంభీర స్థితిని తెలియజేస్తోంది. గత ఏప్రిల్‌లో ట్రంప్ ప్రకటించిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ఇప్పటివరకు కొనసాగినప్పటికీ, ఇరు దేశాల మధ్య చర్చలు ముందుకు సాగడం లేదు. ఇరాన్ శుద్ధి చేసిన యురేనియం నిల్వలపై నెలకొన్న ప్రతిష్టంభనే దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ఇరాన్‌ను అణ్వాయుధం కలిగి ఉండటానికి అనుమతించబోమని, శుద్ధి చేసిన యురేనియం నిల్వలను దేశం విడిచి తరలించాలని అమెరికా పట్టుబడుతోంది. మరోవైపు తమ యురేనియం నిల్వలను విదేశాలకు తరలించే ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టం చేస్తోంది. ఈ నేపథ్యంలో పశ్చిమాసియాలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి.

మేజర్ అభిలాషబార్‌కు ఐక్యరాజ్యసమితి అరుదైన గౌరవం

మిలిటరీ జెండర్ అడ్వకేట్ అవార్డుకు ఎంపిక

న్యూయార్కు, మే 23: భారత రక్షణరంగంలో పనిచేసి యుఎన్ పీస్ కీపింగ్ ఫోర్స్ లో పనిచేసిన మేజర్ అభిలాష బరాక్‌కు అరుదైన గౌరవం దక్కింది. లెబనాన్‌లో ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక మిషన్‌లో పాల్గొన్న మేజర్ అభిలాషను ప్రతిష్టాత్మక మిలిటరీ జెండర్ అడ్వకేట్ అవార్డుకు సమితి ఎంపిక చేసింది. 2025 యునైటెడ్ నేషనల్ మిలిటరీ జెండర్ అడ్వకేట్ ఆఫ్ ద ఇయర్ అవార్డును గెలుచుకున్నట్లు యూఎన్ భారత విభాగం తెలిపింది. పశ్చిమ ఆసియా దేశాల్లోని మహిళలు, టీనేజీ అమ్మాయిల్లో జెండర్ అంశాల్లో చైతన్యం కలిగించిన నేపథ్యంలో అభిలాషకు ఆ గుర్తింపు వచ్చినట్లు యూఎన్‌లోని ఇండియన్ పర్మినెంట్ మిషన్ తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నది. లెబనాన్‌లో ఉన్న భారత బెటాలియన్‌లోని ఫిమేల్ ఎంగేజ్మెంట్ టీమ్‌కు ఆమె కమాండర్‌గా ఉన్నారు. లెబనాన్‌లోని యూఎన్ ఇంటీరియం ఫోర్స్‌లో ఆమె సేవలు అందిస్తోంది. భారతీయ ఆర్మీకి చెందిన మహిళా యుద్ధ హెలికాప్టర్ పైలట్‌గా ఆమెకు రికార్డు ఉన్నది. యూఎన్ పీస్‌కీపర్స్ అంతర్జాయతీ దినోత్సవం సందర్భంగా ఈనెల 29వ తేదీన ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో జరిగే ఈవెంట్‌లో అభిలాషను అవార్డుతో సత్కరించనున్నారు. యూఎన్ పీస్‌కీపర్స్ అవార్డు అందుకున్న మూడవ భారతీయ మహిళగా ఆమె గుర్తింపు పొందారు. గతంలో మేజర్ సుమన్ గవాని, మేజర్ రాధికా సేన్ కూడా యూఎన్ పీస్‌కీపర్స్ అవార్డు గెలుచుకున్నారు.

లడక్‌లో కుప్పకూలిన హెలికాప్టర్

లేహ్, మే 23: లడఖ్ లోని లేహ్ ప్రాంతంలో శనివారం భారత ఆర్మీకి చెందిన ఒక చీతా హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. సాంకేతిక లోపం కారణంగా అది కూలిపోయినట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్రమాదంలో ఆర్మీ అధికారులు ముగ్గురు త్రుటిలో ప్రాణాలతో బయటపడడం విశేషం. హెలికాప్టర్ పూర్తిగా ధ్వంసమైనప్పటికీ అధికారులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మృత్యుంజయుల సెల్ఫీ తీసుకుని విడుదలచేసిన వైనం అన్ని వర్గాలను ఆకర్షించింది. ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డ తర్వాత కూలిపోయిన హెలికాప్టర్ శిథిలాల ముందు నిలబడి అధికారులు చిరునవ్వుతో సెల్ఫీ క్లిక్‌మనిపించారు.

భారత్ పర్యాటకులకు థాయిలాండ్ వీసా ఆన్ అరైవల్

బ్యాంకాక్, మే 23: భారతీయ పర్యాటకులకు అత్యంత ఇష్టమైన విహారయాత్ర గమ్యస్థానాల్లో ఒకటైన థాయ్‌లాండ్, తన వీసా నిబంధనల్లో సంచలన మార్పులు చేసింది. పర్యాటకాన్ని ప్రోత్స హించేందుకు గతంలో ప్రవేశపెట్టిన 60 రోజుల ఉచిత వీసా పథకాన్ని భారత్ సహా 93 దేశాలకు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. వీసా కేటగిరీలను క్రమబద్ధీకరించి, సులభతరం చేయడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు థాయ్‌లాండ్ ప్రభుత్వం స్పష్టం చేసింది. థాయ్‌లాండ్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పరిధిలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కాన్సులర్ అఫైర్స్ ప్రకారం ఈ నెల 19న జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ కొత్త వీసా విధానాలకు ఆమోదం లభించింది. ఒక దేశం, ఒక వీసా మినహాయింపు హక్కుఅనే కొత్త మార్గదర్శక సూత్రం ఆధారంగా ఈ మార్పులు చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ కొత్త నిబంధనలు రాయల్ గెజిట్‌లో ప్రచురించిన 15 రోజుల తర్వాత అమల్లోకి వస్తాయి. ఈ మార్పులతో భారత పర్యాటకులకు ఇప్పటివరకు లభించిన

వీసా రహిత ప్రవేశ సౌకర్యం దూరమవుతుంది. జులై 2024లో భారత్‌కు 60 రోజుల ఉచిత వీసా పథకాన్ని థాయ్‌లాండ్ వర్తింపజేసింది. దీని ద్వారా ఎక్కువ రోజులు విహారయాత్రకు ప్లాన్ చేసుకునే వారికి థాయ్‌లాండ్ మరింత ఆకర్షణీయంగా మారింది. తాజా నిబంధనల ప్రకారం, భారతదేశాన్ని వీసా ఆన్ అరైవల్ (వీఓఏ) కేటగిరీకి మార్చారు. ఇకపై భారత పర్యాటకులు థాయ్‌లాండ్ చేరుకున్నాక అక్కడి ఇమ్మిగ్రేషన్ చెక్‌పాయింట్ల వద్ద అవసరమైన పత్రాలు సమర్పించి వీసా పొందాల్సి ఉంటుంది. ఈ కేటగిరీ కింద కేవలం 15 రోజులు మాత్రమే దేశంలో ఉండేందుకు అనుమతి లభిస్తుంది. సుదీర్ఘ సెలవులకు బదులుగా చిన్న పర్యటనలకు మాత్రమే ఇది అనుకూలంగా ఉంటుంది. మొదట పర్యాటకాన్ని, ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టేందుకు 60 రోజుల ఉచిత వీసా పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ విధానం వల్ల భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయని థాయ్‌లాండ్ ప్రభుత్వం గుర్తించింది. ముఖ్యంగా అక్రమ ఉపాధి, బినామీ వ్యాపారాలు, అంత ర్జాతీయ నేరాలు పెరిగాయనే ఆరోపణలు వెల్లు వెత్తాయి. పర్యాటకుల సంఖ్య కంటే నాణ్యమైన పర్యాటకులను ఆకర్షించడంపైనే ఇప్పుడు దృష్టి సారిస్తున్నామని, ఆర్థిక ప్రయోజనాలు, దేశ భద్ర తను సమన్వయం చేయడమే తమ లక్ష్యమని థాయ్‌లాండ్ పర్యాటక, క్రీడల శాఖ మంత్రి సురసక్ ఫంచరోయెన్‌వొరాకుల్ గతంలోనే సూచనప్రాయంగా తెలిపారు. వీసా ఆన్ అరైవల్ (వీఓఏ) కేవలం 4 దేశాలకు అజర్‌బైజాన్, బెలారస్, సెర్బియా, భారత్‌లకే పరిమితం. వీరికి 15 రోజుల బసకు అనుమతి ఉంటుంది.

సంక్షిప్తంగా..

ఇవాంకా ట్రంప్ హత్యకు కుట్ర?

వాషింగ్టన్, మే 23: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెద్ద కుమార్తె ఇవాంకా ట్రంప్ హత్యకు కుట్ర జరిగినట్లు తెలుస్తోంది. ఐఆర్‌జిసితో సంబంధాలున్న ఓ ఉగ్రవాది ఈ కుట్ర పన్నినట్లు అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది. 2020లో ఇరాన్ అగ్రశ్రేణి కమాండర్ ఖాసీం సులేమాని హత్యకు ప్రతీ కారంగా ఆమెను హతమార్చేందుకు ఈ పథక రచన చేశాడని పేర్కొంది. కానీ, అతడు ప్లాన్ అమలు చేసేలోపే అరెస్టు అయ్యాడని తెలియజేసింది. 32 యేళ్ల మహమ్మద్ బాఖర్ సాద్ దావూద్ అల్ సాదీ కొంతకాలం క్రితం తుర్కియేలో అరెస్టు అయ్యాడు. ఆ తర్వాత అతడిని అమెరికాకు తరలించారు. అతడిని విచారించిన దర్యాప్తు అధికారులు కీలక విషయాలను గుర్తించారు. మహమ్మద్ వద్ద ఇవాంక కుటుంబం నివసిస్తోన్న ఇంటి బ్లూప్రింట్ ఉందని వెల్లడించారు. ఫ్లోరిడాలోని ఆమె నివాసం ఫొటోను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లు తెలుస్తోంది.

తమిళనాడులో పదేళ్ల బాలిక కిడ్నాప్, హత్య

నేరాలు పెరిగాయంటూ డిఎంకె ధ్వజం

నిందితులను అరెస్టు చేశాం, కఠిన చర్యలు తప్పవు: సిఎం విజయ్

కోయంబత్తూరు, మే 23: తమిళనాడులోని కోయంబత్తూరు నగరంలోని సూలూరు ఏరియాలో కిరాణా సామాన్లు తేవడానికి వెళ్లిన పదేళ్ల బాలిక కిడ్నాప్‌కు గురైంది. ఆపై ఆ చిన్నారిని దుండగులు దారుణంగా హత్య చేశారు. చెరువు సమీపంలో మృతదేహం దొరికింది. ఈ ఘటనపై తమిళనాడు కొత్త సీఎం విజయ్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి అమానవీయ చర్యలను అస్సలు సహించబోమని స్పష్టం చేశారు. ఈ ఘోర ఘటన దిగ్భ్రాంతిని, వేదనను కలిగించింది. ఇలాంటి అమానవీయ నేరాలను సహించబోం. కుటుంబ సభ్యులకు నా సానుభూతి. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేశారు. సమగ్రంగా విచారణ జరిపి తక్షణమే చార్జ్‌షీట్ దాఖలు చేయాలని పోలీసులను

ఆదేశించాం. మహిళలు, పిల్లలపై ఇలాంటి ఘోరాలకు ఒడిగట్టే వారికి చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా తమిళనాడు ప్రభుత్వం కచ్చితంగా చర్యలు తీసుకుంటుందని విజయ్ స్పందించారు. ఈ హత్య రాష్ట్రంలో పెద్ద రాజకీయ దుమారం రేపింది. కొత్త ప్రభుత్వంపై ప్రతిపక్ష డీఎంకే తీవ్ర విమర్శలు చేసింది. సీఎం విజయ్ పదవి చేపట్టిన 12 రోజుల్లోనే నేరాలు పెరిగాయని ఉదయనిధి స్టాలిన్ ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని మండిపడ్డారు. మరోవైపు గత డీఎంకే ప్రభుత్వమే వ్యవస్థను నాశనం చేసిందని బీజేపీ విమర్శించింది. ఈ కేసులో కార్తీక్, మోహన్ రాజ్ అనే ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణను వేగవంతం చేయడానికి తమిళనాడు డీజీపీ స్వయంగా కోయంబత్తూర్ వెళ్లారు. సీఎం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు మృతదేహాన్ని తీసుకోబోమని కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. దీంతో మంత్రులు, ఎమ్మెల్యేలు ఆసుపత్రికి వెళ్లి బాధితులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.

నల్లకోటు న్యాయవాదుల్లో 40% మంది నకిలీలే!

బార్ కౌన్సిల్ ఛైర్మన్ సిజెఐకి నివేదిక

న్యూఢిల్లీ, మే 23: దేశంలో నల్ల కోట్లు వేసుకుని కోర్టుల్లో తిరుగుతున్న న్యాయవాదుల్లో దాదాపు 35 నుంచి 40 శాతం మంది నకిలీలేనని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) ఛైర్మన్, సీనియర్ అడ్వకేట్ మనన్ కుమార్ మిశ్రా సంచలన నివేదిక ఇచ్చారు. వీరంతా నకిలీ సర్టిఫికెట్లు కొనుగోలు చేసి లేదా సృష్టించి కోర్టుల్లో ప్రాక్టీస్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారం తమ దృష్టికి వచ్చిందని, దీనిపై చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ నకిలీ డిగ్రీల వ్యవహారాన్ని అడ్డుకోవడానికి బీసీఐ కసరత్తు ప్రారంభించింది. అడ్వొకేట్ల డిగ్రీ సర్టిఫికెట్లను పరిశీలించే ప్రక్రియను బీసీఐ మొదలుపెట్టగా దాదాపు 40 శాతం మంది తమ వెరిఫికేషన్ ఫారాలను పూరించలేదు. ఫారాలు నింపని వీరంతా నకిలీ న్యాయవాదులేనని బీసీఐ అనుమానిస్తోంది. ఈ విషయాన్ని ఇప్పటికే భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) దృష్టికి తీసుకెళ్లినట్లు మనన్ మిశ్రా వెల్లడించారు. సోషల్ మీడియాలో సంచలనంగా మారిన కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమం వెనుక ఉన్న నేపథ్యాన్ని కూడా బీసీఐ మనన్ కుమార్ వివరించారు. గత వారం ఒక పిటిషన్‌ను విచారిస్తున్న సమయంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ లాయర్ల డిగ్రీలపై అనుమానం వ్యక్తం చేశారు. నకిలీ డిగ్రీలతో కోర్టుల్లోకి వస్తున్న యువతను ఉద్దేశించే ఆయన కాక్రోచ్ వ్యాఖ్యలు చేశారని, దీనిపై సీబీఐ విచారణ కోరాలని భావిస్తున్నట్లు సీజేఐ చెప్పారని మిశ్రా స్పష్టం చేశారు.

రోడ్లపై నమాజ్ నిషేధానికి కేంద్ర మంత్రి మద్దతు

లక్నో, మే 23: బహిరంగ ప్రదేశాలు, రోడ్లపై నమాజ్ చేయడాన్ని నిషేధిస్తూ ఉత్తరాఖండ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ శనివారం పూర్తి మద్దతు ప్రకటించారు. మత పరమైన పండుగల సమయంలో శాంతిభద్రతలను కాపాడటానికే అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొ న్నారు. ఈ మేరకు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీని ఆయన ప్రత్యేకంగా అభినం దించారు. కొందరు వ్యక్తులు కావాలనే దేశంలో వాతావరణాన్ని పాడు చేయడానికి ప్రయత్నిస్తున్నారని గిరిరాజ్ సింగ్ మండిపడ్డారు. శాంతిభద్రతల దృష్ట్యా ఇటువంటి నిబంధనలు తెచ్చిన ముఖ్య మంత్రులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

బొగ్గుగనిలో గ్యాస్ పేలుడు: 82 మంది కార్మికులు మృతి

బీజింగ్, మే 23: చైనాలోని ఓ బొగ్గు గనిలో గ్యాస్ పేలుడు సంభవించడంతో పెద్ద ఎత్తున ప్రాణనష్టం వాటిల్లింది. ఉత్తర చైనా ప్రాంతంలో జరిగిన ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 82 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మరో తొమ్మిది మంది ఆచూకీ ఇంకా లభించలేదని అక్కడి ప్రభుత్వ అధికారిక మీడియా శనివారం వెల్లడించింది. షాంక్సీ ప్రావిన్స్‌లోని లూషెన్యు బొగ్గు గనిలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. గనిలో ఒక్కసారిగా ప్రమాదకరమైన కార్బన్ మోనాక్సైడ్ గ్యాస్ లీకైంది. ఆ విషవాయువు పరిమితికి మించి వేగంగా వ్యాపించడంతో పేలుడు సంభవించింది. ప్రమాదం జరిగిన సమయంలో గని లోపల వందల సంఖ్యలో కార్మికులు పని చేస్తున్నట్లు సమాచారం.

గ్యాంగ్‌స్టర్ ఉజైర్‌బలోచ్ విందులో క్రికెటర్ అఫ్రిది

కరాచి, మే 23: పాకిస్థాన్ మాజీ క్రికెట్ కెప్టెన్ షాహిద్ అఫ్రిదీ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. కరాచీకి చెందిన కరడుగట్టిన గ్యాంగ్‌స్టర్ రహమాన్‌డకైట్ సోదరుడు ఉజైర్ బలోచ్‌తో కలిసి ఆయన విందులో పాల్గొన్న పాత ఫోటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర దుమారం రేగు తోంది. ఈ ఫోటోపై నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఫోటో 2013లో కరాచీలో తీసినట్లు తెలుస్తోంది. ఇందులో అఫ్రిదీ, ఉజైర్ బలోచ్ మరికొందరితో కలిసి డిన్నర్ చేస్తూ కన్పిస్తున్నారు. ఉజైర్ బలోచ్ కరాచీలోని లియారీ గ్యాంగ్‌కు నాయకుడిగా పేరుగాంచాడు. హత్యలు, దోపి డీలు, బెదిరింపులు వంటి అనేక నేరారోపణలు ఎదుర్కొంటున్న అతడిని 2016లో పాక్ అధికారులు అరెస్ట్ చేశారు.

తులసి గబ్బర్డ్ రాజీనామాకు ట్రంప్ ఆమోదం

వాషింగ్టన్, మే 23: అమెరికా జాతీయ నిఘా సంస్థ (డిఎన్ఐ) డైరెక్టర్, భారత సంతతి మహిళ తులసి గబార్డ్ రాజీనామాను ఆమోదిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. తులసి రాజీనామాను ఆమోదించిన అధ్యక్షుడు ట్రంప్, ఆమె సేవలను ప్రశంసించారు. తులసి అద్భుతంగా పనిచేశారు, ఆమె లేని లోటు మాకు తెలుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రిన్సిపల్ డిప్యూటీ డైరెక్టర్ ఆరోన్ లూకాస్ తాత్కాలిక డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తారని వైట్‌హౌస్ ప్రకటించింది. తన భర్త అబ్రహం విలియమ్స్‌కు అరుదైన బోన్ క్యాన్సర్ సోకినందున, ఆయనకు తోడుగా ఉండేందుకు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు పంపిన తన రాజీనామా లేఖను సోషల్ మీడియాలో పంచుకున్నారు.

ఉగ్రవాది అంత్యక్రియలకు టాప్ ఉగ్రవాదనేతలు హాజరు..

ఇస్లామాబాద్, మే 23: ఉగ్రవాదానికి తమ దేశం కేంద్రం కాదని పాకిస్థాన్ చెప్పే మాటలు మరోసారి నీటిమూటలయ్యాయి. ప్రపంచంలోనే మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టులకు పాకిస్థాన్ సురక్షితమైన అడ్డాగా మారిందన్న ఆరోపణలకు బలం చేకూరుస్తూ, ఇస్లామాబాద్‌లోనే ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. హత్యకు గురయిన ఓ ఉగ్రవాది అంత్యక్రియలకు అనేక మంది టాప్ టెర్రరిస్టులు బహిరంగంగా హాజరై, పాకిస్థాన్ అసలు స్వరూపాన్ని ప్రపంచానికి చూపించారు. నిషేధిత అల్‌బద్ర్ ఉగ్రవాద సంస్థకు చెందిన టాప్ కమాండర్, డాక్టర్ అనే కోడ్‌నేమ్‌తో పనిచేసిన అర్జుమంద్ గుల్జార్ దార్ అలియాస్ హంజా బుర్హాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో గుర్తుతెలియని వ్యక్తుల కాల్పుల్లో మరణించాడు. శుక్రవారం అతని మృతదేహానికి ఇస్లామాబాద్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమెరికాచే ఉగ్రవాదిగా ప్రకటించబడిన హిజ్బుల్ ముజాహిదీన్ చీఫ్ సయ్యద్ సలావుద్దీన్‌తో పాటు అల్ బద్ర్ చీఫ్ బఖ్త్ జమీన్ ఖాన్ వంటి కీలక ఉగ్రవాదులు హాజరయ్యారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోలు, వీడియోలలో ఈ దృశ్యాలు స్పష్టంగా కనిపించాయి. ముఖ్యంగా బఖ్త్ జమీన్ ఖాన్ చుట్టూ ఏకే47 వంటి ఆధునిక ఆయుధాలతో ఉగ్రవాదులు కట్టుదిట్టమైన భద్రతా వలయాన్ని ఏర్పాటు చేయడం గమనార్హం. జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లా రత్నిపొరకు చెందిన బుర్హాన్, చట్టబద్ధమైన పత్రాలతో పాకిస్థాన్‌కు ప్రయాణించి అల్‌బద్ర్ సంస్థలో చేరాడు.

2019లో 40 మంది సీఆర్ పీఎఫ్ జవాన్లను పొట్టనపెట్టుకున్న పుల్వామా దాడిలో ఇతని పేరు తొలిసారిగా తెరపైకి వచ్చింది. కశ్మీర్‌లోని యువతను ఉగ్రవాదం వైపు మళ్లించడం, నియామకాలు చేపట్టడం, పాకిస్థాన్ నుంచి నిధులు సమకూర్చడంలో బుర్హాన్ కీలక పాత్ర పోషించాడని భారత భద్రతా ఏజెన్సీలు చెబుతున్నాయి. 2022లో భారత్ ఇతడిని ఉగ్రవాదిగా ప్రకటించింది.

త్రిసూరులో ఏనుగు భీబత్సం: అనేక వాహనాలు ధ్వంసం

త్రిస్సూర్, మే 23: కేరళలోని త్రిస్సూర్‌లో ఒక దేవాలయంలో జరిగే ఉత్సవం కోసం తీసుకు వచ్చిన ఏనుగు కట్టడినుంచి తప్పించుకుని రెండు కిలోమీటర్లు పెరుగెత్తింది. అంతేకాకుండా అడ్డుగా ఉన్న అన్నింటిని కూల్చివేస్తూ విధ్వంసం సృష్టించింది. రెండుకిలోమీటర్లమేర పరుగులుపెట్టిన ఈ ఏనుగు వాహనాలు, ప్రహరీగోడలు, వాటి గేట్లు నివాసిత ప్రాంతాల్లో ఆస్తులను కూడా ధ్వంసంచేసింది. ఆలయవేడుకల కోసం శివమ్ లక్ష్మీ అయ్యప్పన్ అనే ఏనుగును కొల్లంనుంచి తీసుకు నివచ్చారు. ఉదయం వేడుకలకు ముందే 9.15 గంటలకు చెంబుక్కవు టౌన్‌హాల్‌ప్రాంతంలో ఏనుగు భీభత్సం సృష్టించింది. ప్రతిరోజులాగా ఉదయం ఏనుగును స్నానంచేసేందుకు ఉపక్రమిస్తుండగా మావటిలనుంచి తప్పించుకుని ఒక్కసారిగా ఆవేశపూరితంగా మారింది. అక్కడినుంచి పరారవుతూ పార్కింగ్‌చేసి ఉన్న కార్లు, ఆటోరిక్షాలు, మోటారు సైకిళ్లను ధ్వంసంచేసి వాటిని తిరగబెడుతూ వెళ్లింది. చెంబుక్కవు పోస్టాఫీసు ఆవరణలో కూడా విధ్వంసం సృష్టించింది. చేవురు గాంధీనగర్ హౌసింగ్ కాలనీలో కూడా ప్రవేశించి నివాసితులను భయభ్రాంతులకు గురిచేసింది. ఎవ్వరికీ ప్రాణాపాయం లేనప్పటికీ ఏనుగు భారీ విధ్వంసం సృష్టించిందని, ఆస్తినష్టం రిగిందని అధికారులు చెపుతున్నారు. సంగీత అనే ఒక మహిళతోపాటు కారులోప్రయాణిస్తున్న ఒక బాలికకు కూడా ఏనుగుదాడిలో గాయాలయ్యాయి. పోలీసులు,

అటవీ అధికారులు, ఏనుగును కట్టడిచేసే స్క్వాడ్ బృందసభ్యులు, స్థానిక అధికారులు స్పాట్‌కువెళ్లి సుదీర్ఘ కసరత్తులు తర్వాత ఏనుగును తమ అధీనంలోకి తీసుకున్నారు. కాళ్లకు చైన్లు వేయడంద్వారా ఏనుగు ఆవేశాన్ని కట్టడిచేసారు.

24-5Pg6exHMNWJQE 10_24-5Pg6exHMNWJQE.qxd 23/May/26 11:10 PM Page 1

విజయవాడలో అర్ధరాత్రి కార్లతో బీభత్సం సృష్టించిన ఇద్దరు యువకులు అరెస్టు

విజయవాడ,మే 23,ప్రభాతవార్తప్రతినిధి: విజయవాడలో అర్ధరాత్రి రాత్రి కార్ల(థార్ వెహికిల్స్)తో బీభత్సం సృష్టించిన ఇద్దరు యువకులను అరెస్టు అరెస్ట్‌చేసినట్లు పోలీసులు ప్రకటించారు.. అరెస్టయిన వారిలో యువకుడు బొల్లా ఓంకు డ్రగ్ టెస్ట్ లో పాజిటివ్ ఉన్నట్లుగా గుర్తించినట్లు వెల్లడించారు.పాజిటివ్ రావడంతో బొల్లా ఓంపై మరో కేసు నమోదుచేసినట్లు వివరించారు.విజయవాడ పటమటలో గతరాత్రి వాహనాలతో యువకులు హల్ చల్. చేసారు. థార్ వాహనాలతో పరస్పరం ఢీకొంటూ.. స్థానికులను భయభ్రాంతులకు గురిచేసారు. యువతి విషయంలో ఈ ఇద్దరు యువకులు నడిరోడ్డుపై థార్ వెహికిల్స్‌తో ఢీకొట్టుకుని బీభత్సం సృష్టించారు. వేకువజాము నుంచి వాట్సాప్, ఫోన్‌లో రెచ్చగొట్టుకున్న వీరి గొడవ ఆర్ఆర్ గార్డెన్ వద్ద తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. రెండేళ్ల కిందట పరిచయమైన వీరిద్దరూ సన్నిహితంగా ఉండేవారు. బీబీఏ పూర్తి చేసిన ఓమ్ తండ్రి బోల్లా జితేంద్రకు చెందిన రియల్ ఎస్టేట్ సంస్థ చూస్తున్నాడు. రోహిత్ తాడేపల్లిలో బీబీఏ మొదటి ఏడాది చదువుతున్నాడు. అతని తండ్రికి ట్రాన్స్‌పోర్టు సంస్థ ఉంది. ఘటన సమయంలో రోహిత్ కారులో మరో స్నేహితుడు ఉన్నాడు అతను వారిస్తున్నా వినకుండా రోహిత్ ఆవేశంతో దాడికి దిగాడు.ఈ నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్న క్రమంలో డ్రగ్స్ పరీక్షల్లో ఒకరికి పాజిటివ్ రాగా, మరో జీపులో సిరంజ్, ఈ సిగరెట్ కిట్ లభించాయి.

శుక్రవారం రాత్రి పటమట పోలీసులు ఇద్దరి ఇళ్లల్లో సోదాలు చేశారు. గంజాయి, డ్రగ్స్ లభించలేదు.

కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. బీఎన్ఎస్ 285, 281, 292, 351(2) రెడ్ విత్ 3(5) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఏ1గా బోల్లా ఓమ్, ఏ2గా లింగమనేని రోహిత్‌లను చేర్చారు.

లింగాలలో నూతనంగా నిర్మించిన రహదారిని ప్రారంభిస్తున్న కలెక్టర్ ఇతర ప్రజాప్రతినిధులు

గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి కృషి :కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా

విజయవాడ, మే 23, ప్రభాతవార్త : రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో అధ్వాన్నంగా ఉన్న రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తుందని కెడిసిసి చైర్మన్ నెట్టెం రఘురామ్, మాజీ ఎమ్మెల్సీ టిడి.జనార్ధన్‌లు పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా వత్సవాయి మండలం లింగాల గ్రామంలో రూ.1.19కోట్లతో నూతనంగా నిర్మించిన మెటల్‌రోడ్‌ను శనివారం జిల్లాకలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యలతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి హాయాంలో రహదారులు అన్ని ఛిద్రం అయిపోయినా అప్పటి పాలకులు వాటికి కనీసం మరమత్తులు కూడా నిర్వహించలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రహదారు అభివృద్ధిపై దృష్టిసారించామని, ముందుగా రహదారులకు మరమత్తులు చేపట్టామన్నారు. గ్రామాల అభివృద్ధిలో రహదారులు ఎంతో కీలక భూమిక పోషిస్తాయని అభిప్రాయం వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో డ్వామా పిడి ఏ.రాము, నందిగామ ఆర్డీఓ అనీల్‌కుమార్, స్థానిక నాయకులు, అదికారులు పాల్గొన్నారు.వత్సవాయి మండలం బీమవరం, మక్కపేట గ్రామాల్లో శనివారం ఉదయం ఎన్‌టిఆర్ కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా బడిపిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్బంగా భీమవరం గ్రామంలో ఇంటింటి అవగాహన కార్యక్రమంలో పాల్గొని తల్లిదండ్రులతో మాట్లాడారు. బడిఈడు పిల్లలను బడిలో చేర్చి వారికి విద్యాబుద్దులు నేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలు, వసతులు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులకు ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహం ఇస్తుందని ప్రభుత్వ ప్రోత్సాహన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రయివేటు పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన 26మంది విద్యార్ధులను వారి తల్లిదండ్రులను కలెక్టర్ అభినందించారు.

జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లకు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఘన సన్మానం

ప్రతిభ కనబర్చిన ఆటగాళ్లను సన్మానిస్తున్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

అనంతపురం, మే 23, (ప్రభాతవార్త బ్యూరో) జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి, తమ కృషి, పట్టుదల, క్రమశిక్షణతో శ్రీ సత్యసాయి జిల్లా కదిరి ప్రాంతానికి, మన రాష్ట్రానికి, మన దేశానికే గౌరవం తీసుకొచ్చిన జూనియర్ క్రీడాకారులను కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ శనివారం సన్మానించారు. అంతే కాకుండా ముగ్గురు క్రీడాకారులకు ఒక్కొక్కరికి ఎమ్మెల్యే గారు తన స్వంత నిధులతో 50వేల రూపాయలు విలువ చేసే కిట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్ సి సభ్యులు కదిరి డియస్పీ శివ నారాయణస్వామి, కదిరి ఆర్డీవో తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ క్రీడలు అనేవి కేవలం గెలుపోటములకే పరిమితం కావు. అవి మనిషిలో ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, క్రమశిక్షణను, జట్టు భావనను పెంపొందిస్తాయి. ప్రతి విజయానికి వెనుక ఎన్నో గంటల సాధన, ఎన్నో త్యాగాలు, ఎన్నో కష్టాలు దాగి ఉంటాయి. ఆ కష్టాన్ని జయించి జాతీయ స్థాయిలో నిలవడం చిన్న విషయం కాదన్నారు.మన క్రీడాకారులు సాధించిన విజయాలు మరెందరో పిల్లలకు , యువతకు స్ఫూర్తిదాయకం. మీ పట్టుదల, మీ కృషి చూసి ఇంకా ఎంతో మంది పిల్లలు క్రీడల వైపు అడుగులు వేస్తారని తాను నమ్ముతున్నానని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా క్రీడాకారులకు కిట్ బ్యాగులను బహుకరించడం కేవలం ఒక బహుమతి మాత్రమే కాదు ,ఇది మీ ప్రతిభకు గుర్తింపు, మీ భవిష్యత్ ప్రయాణానికి ప్రోత్సాహం, ఇంకా మరిన్ని విజయాలను సాధించాలనే ఆశీస్సుల ప్రతీక. జాతీయ స్థాయిని దాటి అంతర్జాతీయ స్థాయిలో కూడా భారతదేశ జెండాను ఎగురవేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని కందికుంట వెంకట ప్రసాద్ పిల్లలకు ఆశీర్వాదాలు అందించారు. మీ విజయ ప్రయాణంలో మీ కుటుంబ సభ్యులు, సి ఆర్ సి సభ్యులు అందించిన సహకారం కూడా ఎంతో గొప్పదని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

వివాహేతర సంబంధం నేపథ్యంలో దారుణ హత్య

- ముగ్గురు నిందితులు అరెస్టు

వింజమూరు (నెల్లూరు), మే 23, ప్రభాతవార్త : వింజమూరు పంచాయతీ పరిధిలోని వింజెటమ్మ కొండ ఆలయ సమీపంలో పాలవాగు వద్ద మే 16న జరిగిన మేదరమెట్ల శ్రీకాంత్ (32) హత్య కేసును పోలీసులు ఛేధించారు. వివాహేతర సంబంధమే ఈ హత్యకు కారణమని కలిగిరి సీఐ పి.సుబ్బారావు వెల్లడించారు. శనివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీఐ మాట్లాడుతూ హత్యకు కారకులైన వాకాటి హరిబాబు, మూలి వెంగమ్మ ప్రదీప్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం నాగిరెడ్డిపాలెంకు చెందిన వెంగమ్మ వీర్నకల్లు గ్రామానికి చెందిన మేదరమెట్ల శ్రీకాంత్‌ను వింజెటమ్మ కొండ సమీపానికి రమ్మని ఫోన్ చేసి పిలిచింది. అక్కడ ముందుగానే వేచి ఉన్న వీర్నకల్లు గ్రామానికి చెందిన హరిబాబు, ఏఎస్‌పేట మండలం కాకర్లపాడుకు చెందిన ప్రదీప్‌లు శ్రీకాంత్‌పై దాడి చేసి కత్తితో పొడిచి హత్య చేశారు. అనంతరం అనుమానం రాకుండా మృతదేహాన్ని ముళ్ళపొదల్లో పడేసి అక్కడి నుంచి పరారయ్యారు. నాగిరెడ్డిపాలెంకు చెందిన వెంగమ్మతో మృతుడు శ్రీకాంత్‌కు గత మూడేళ్లుగా సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అదే సమయంలో వెంగమ్మకు వీర్నకల్లు గ్రామానికి చెందిన వాకాటి హరిబాబు, ఏఎస్‌పేట మండలం కాకర్లపాడుకు చెందిన ప్రదీప్‌తోనూ సన్నిహిత సంబంధాలు కొనసాగుతున్నాయి. ఈ వివాహేతర సంబంధాల నేపథ్యంలో తలెత్తిన విభేధాలతోనే పథకం ప్రకారం హత్య చేసినట్లు విచారణలో తేలిందన్నారు. జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల ఆదేశాల మేరకు, కావలి డీఎస్పీ సూచనల మేరకు వింజమూరు ఎస్సై మాదాల ఉమామహేశ్వరరావు, కలిగిరి ఎస్సై ఉమాశంకర్ ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్లూసన టీం సహాయంతో సమగ్రంగా దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించి అరెస్టు చేశామని సీఐ వెల్లడించారు. ఈ కేసును ఛేధించడంలో వింజమూరు ఎస్సై మాదాల ఉమా మహేశ్వరరావు, కలిగిరి ఎస్సై ఉమాశంకర్, సిబ్బంది కీలకంగా వ్యవహారించారని సీఐ అభినందించారు. వింజమూరు ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉమా మహేశ్వరరావు ఎంతో బాధ్యతాయుతంగా పని చేసి నిందితులను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు.

నేరంచేస్తే పోలీస్ చట్టం పవర్ చూపిస్తా

- నేరస్థుల్లో భయం సృష్టించేలా కఠిన చర్యలు

రౌడీషీటర్లకు కౌన్సిలింగ్‌లో ఎస్పీ సుబ్బరాయుడు

తిరుపతి,మే 23ప్రభాతవార్తప్రతినిధి: తిరుపతి జిల్లా ప్రశాంతతకు,పవిత్రతకు నిలయమని, ఇక్కడ ప్రజలకు యాత్రికులకు పూర్తిభద్రత కల్పించడమే పోలీసు ధ్యేయమని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు స్పష్టం చేశారు. పోలీస్ చట్టం పవర్, దాన్ని కఠినంగా అమలు చేస్తే ఎలా ఉంటుందో వివరిస్తూ అవగాహన కల్పించారు. సమాజంలో శాంతిభద్రత లను పరిరక్షి ంచడం, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడం, నేరస్థుల్లో మార్పు తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమానికి సుమారు 450 మంది హాజరయ్యారు. వారిలో రౌడీ షీటర్లు, గంజాయి విక్రేతలు, వినియోగదారులు, దొంగతనాలకు పాల్పడే వ్యక్తులు, ముఖ్యంగా మైనర్ బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడిన పోక్సో నిందితులు ఉన్నారు. శనివారం మధ్యాహ్నం తిరుపతి జిల్లా కేంద్రంలోని ఎంఆర్‌పల్లి పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న రౌడీ షీటర్లు, గంజాయి కేసుల్లో నిందితులు, దొంగతనాలకు పాల్పడే వ్యక్తులు, పోక్సో కేసుల ముద్దాయిలకు ప్రత్యేక మెగా కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు స్వయంగా పాల్గొని రౌఢీషీటర్లకు కౌన్సిలింగ్ చేశారు. ఇప్పటివరకు జిల్లాలో 257 ఎన్.డీపీఎస్ షీట్లు, 184 పోక్సో షీట్లు ఓపెన్ చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. అలాగే 13 మంది రౌడీ షీటర్ల పై పీడీ యాక్ట్ , గంజాయి..డ్రగ్స్ సరఫరా చేస్తున్న 17 మందిపై పీఐటీ ఎన్.డీపీఎస్ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపినట్లు తెలిపారు. "తిరుపతి వంటి పవిత్ర ప్రాంతంలో రౌడీయిజం, గంజాయి, మహిళలపై నేరాలు, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్నారు. ఒకసారి రౌడీ షీట్ ఓపెన్ అయితే ప్రతి కదలికపై పోలీసుల నిఘా ఉంటుంది. మళ్లీ నేరాలకు పాల్పడితే పీడీ యాక్ట్, ఎక్స్ టర్నమెంట్ వంటి కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు. అలాగే "మార్పు చెందితే పోలీస్ శాఖ మీకు అండగా ఉంటుంది. కానీ ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించే వారిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షి ంచేందుకు వెనుకాడం" అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గంజాయి వినియోగాన్ని గుర్తించే ఆధునిక యూరిన్ టెస్ట్ విధానంపై అవగాహన కల్పించారు. ఆధునిక టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా కేవలం ఐదు నిమిషాల్లో యూరిన్ టెస్ట్ ద్వారా గంజాయి వినియోగాన్ని గుర్తించవచ్చని, గత 30 రోజుల వరకు వినియోగ చరిత్ర బయటపడుతుందని చెప్పారు. పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారి ద్వారా గంజాయి సరఫరా గొలుసును గుర్తించి మూలాలను పూర్తిగా అణచివేస్తామని హెచ్చరించారు. తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రత, మహిళలు... చిన్నారుల రక్షణ, నేర నియంత్రణ విషయంలో అత్యంత కట్టుదిట్టంగా వ్యవహరిస్తోందని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణం కల్పించడం తమ బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకట్రావు,అదనపు ఎస్పీ రవిమనోహరచారి, శ్రీనివాస్ (క్రైమ్స్), డియస్పీలు భక్త వత్సలం, గీతా కూమారి, శ్రీలత, సిఐలు, ఎస్సైలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పిఎం ఇబస్ సేవా పథకం - గ్రీన్ మొబిలిటీ వేగవంతం

- ఎలక్ట్రిసిటీ ప్రజా రవాణాలో దేశానికి ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్: ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్

పిఎం ఇ బస్ సేవా పథకం కింద గ్రీన్ మొబిలిటీ వేగవంతం అంశంపై జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్

విజయవాడ, మే23, ప్రభాతవార్తప్రతినిధి: భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పీఎం ఈబస్ సేవ పథకం కింద విద్యుత్ మొబిలిటీ మౌలిక సదుపాయాల ఏర్పాటులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) వేగంగా ముందుకు సాగుతున్నదని గౌరవ ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ తెలిపారు. ప్రధాన మంత్రి ఈ బస్ సేవా పథకం లో భాగంగా రాష్ట్రంలో ఏపీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఈ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు అవసరమైన విద్యుత్ సౌకర్యాలకు మౌలిక వసతుల కల్పనకు సంబందించిన పనుల పురోగతిపై శనివారం స్థానిక విద్యుత్ సౌధలో ఏపీఎస్ఆర్టీసీఇంచార్జి ఎండి యం.టి. కృష్ణ బాబు తో కలిసి డిస్కంల సీఎండీలు శివశంకర్ లోతేటి, పృథ్వి తేజ్ ఇమ్మడి, పి. పుల్లా రెడ్డి, ఏపీట్రాన్స్‌కో, డిస్కంల సి ఈ లు , ఎస్ ఈ లు ఏపీఎస్ఆర్టీసీజోనల్ స్థాయి అధికారులతో వర్చువల్ గా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమం రాష్ట్రంలో సుస్థిర పట్టణ రవాణా వ్యవస్థల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ఆధునిక ప్రజా రవాణా సేవల విస్తరణకు కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హరిత రవాణా కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కాలుష్య నియంత్రణ, స్వచ్ఛ ఇంధన వినియోగం, ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించడం లక్ష్యంగా విద్యుత్ ఆధారిత ప్రజా రవాణా వ్యవస్థలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నామని ఆయన వివరించారు. పీఎం ఈబస్ సేవా పథకం టెండర్11 కింద కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆంధ్రప్రదేశ్‌కు 11 నగరాలు, 12 డిపోలను కలుపుకుని మొత్తం 750 విద్యుత్ బస్సులను మంజూరు చేసింది న్నారు. అదనంగా సి ఈ ఎస్ ఎల్ టెండర్III కింద ప్రత్యేక కేటాయింపుగా తిరుపతికి మరో 300 విద్యుత్ బస్సులు మంజూరైనట్లు తెలిపారు. దీంతో విద్యుత్ మొబిలిటీ రంగంలో దేశంలో ముందంజలో నిలిచే రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ కూడా అగ్రగామిగా అవతరిస్తోందన్నారు. మంజూరైన 750 బస్సుల్లో 621 బస్సులు 12 మీటర్ల విభాగానికి, 129 బస్సులు 9 మీటర్ల విభాగానికి చెందినవని తెలిపారు. విశాఖపట్నం, విజయవాడ, గుం టూరు, నెల్లూరు, కర్నూ లు, కాకినాడ, రాజమ హేంద్రవరం, కడప, అమరావతి, తిరుపతి, అనంతపురం వంటి ప్రధాన పట్టణాల్లో ఈ బస్సులను ప్రవేశపెట్ట నున్నట్లు తెలిపారు. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పర్యావరణహిత, ఆధునిక ప్రజా రవాణా సేవలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. విద్యుత్ బస్సుల నిరంతరాయ కార్యకలాపాలకు అవసరమైన బిహైండ్‌దిమీటర్ చార్జింగ్ మౌలిక సదుపాయాలను అన్ని డిపోల్లో సమాంతరంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ పనులకు కేంద్ర సాంక్షనింగ్ అండ్ స్టీరింగ్ కమిటీ గణనీయమైన ఆర్థిక సహాయాన్ని ఆమోదించిందన్నారు. మొత్తం రూ.89.99 కోట్ల అంచనాకు గాను రూ.79.98 కోట్లను సి ఎస్ ఎస్ సి మంజూరు చేసిందని తెలిపారు. ఈ పనుల్లో హైటెన్షన్ విద్యుత్ కనెక్టివిటీ వ్యవస్థలు, చార్జింగ్ స్టేషన్లు, విద్యుత్ నెట్వర్క్‌లు, డిపో స్థాయి పవర్ మేనేజ్‌మెంట్ సదుపాయాల అభివృద్ధి వంటి కీలక అంశాలు ఉంటాయని పేర్కొన్నారు. ఏపీ ట్రాన్స్‌కో, డిస్కంలతో సమన్వయం ద్వారా హైటెన్షన్ విద్యుత్ కనెక్టివిటీ పనుల్లో గణనీయమైన పురోగతి సాధించామని కె. విజయానంద్ తెలిపారు.

సింహపురి, గాజువాక, కాకినాడ, కర్నూలు, అనంతపురం ప్రాంతాల్లో బీటీఎం మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.17.86 కోట్లను విడుదల చేసిందన్నారు. ఈ నిధులను 2026 మార్చి 16న ఏపీ ట్రాన్స్‌కోతో పాటు ఈపీడీసీఎల్, ఎస్పీడీసీఎల్ వంటి సంబంధిత డిస్కంలకు బదిలీ చేశామని తెలిపారు. ఈ ప్రాంతాల్లో బీటీఎం పనుల అమలుకు లెటర్స్ ఆఫ్ అక్సెప్టెన్స్ కూడా జారీ చేయడం జరిగిందన్నారు.

విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టే షెడ్యూల్‌కు అనుగుణంగా చార్జింగ్ స్టేషన్లు సిద్ధంగా ఉండేలా 12 డిపోలలో ఎల్‌టీ వైపు మౌలిక సదుపాయాల పనులను కూడా సమాంతరంగా చేపట్టినట్లు తెలిపారు.

25న తాలీం-ఎ-హునూర్ ఫలితాలు

విజయవాడ, మే 23, ప్రభాతవార్త :ముస్లిం విద్యార్థులకు కార్పోరేట్ కళాశాలల్లో వసతితో పాటు, ఇంటర్ మీడియట్ విద్యను ఉచితంగా అందించేందుకు ఆంధ్రప్రదేశ్ వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన తాలీం-ఏ-హునూర్ టాలెంట్ టెస్ట్ ఫలితాలను ఈనెల 25వతేదీ రాష్ట్రమైనార్టీశాఖా మంత్రి ఎన్.యం.డి.ఫరూఖ్ చేతులమీదుగా విడుదల చేయనున్నట్లు వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. టాలెంట్ టెస్ట్ ప్రాధమకి కీని ఇప్పటికే సంబందిత వెబ్‌సైట్‌లో విడుదల చేసినట్లు చెప్పారు. పరీక్షను అత్యంత పారదర్శకత, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య రాష్ట్రవ్యాప్తంగా 27కేంద్రాల్లో నిర్వహించామని వివరించారు. విద్యార్థుల ఎంపిక పూర్తిగా మెరిట్ ఆధారంగానే జరుగుతుందని, ఫలితాలు విడుదలయిన అనంతరం తదుపరి ప్రక్రియకు సంబందించిన పూర్తి వివరాలను తెలియచేస్తామని అజీజ్ చెప్పారు.

రీసర్వేను పరిశీలిస్తున్న కూర్మనాథ్

రీసర్వేతో భూముల సమస్యలకు పరిష్కారం :

ల్యాండ్ రికార్డ్స్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్

హనుమాన్‌జంక్షన్(కృష్ణా), మే 23, ప్రభాతవార్త : రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే కార్యక్రమం సక్రమంగా అమలు చేస్తే భూముల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రాష్ట్రసర్వే సెటిల్ మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ పేర్కొన్నారు. కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వేలేరు, మల్లవల్లి, వీరవల్లి గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించి క్షేత్రస్థాయిలో రీసర్వే పనులను పరిశీలించారు. ఈసందర్బంగా గ్రౌండు ట్రూతింగ్, సర్వేయర్ లాగిన్‌లో జరుగుతున్న డేటా ఎం ట్రిలను డైరెక్టర్ పరిశీలించారు. మల్లవల్లి గ్రామంలో రైతుల సమక్షంలో సర్వే సిబ్బంది భూకమతాలను సర్వేచేసి డేటాను సేకరించారు. ఈసందర్బంగా సర్వేసిబ్బందితోనూ, రైతులతోనూ ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూరికార్డుల ప్రక్షాళన, రైతులకు ఖచ్చితమైన భూహక్కులు కల్పించటమే లక్ష్యంగా రాత్రింబవళ్ళు శ్రమిస్తున్న సర్వేసిబ్బందిని అభినందించారు. రీసర్వేలో రైతుల సందేహాలను అక్కడికక్కడే నివృత్తిచేయాలని కూర్మనాథ్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో మల్టీజోన్-1 ఆర్జేడి కూమార్, ఏడి లక్ష్మణరావు, తాహసీల్దార్ బి.మురళీకృష్ణ, తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

సత్యవరంలో ఈదురు గాలుల భీభత్సం

కొబ్బరి చెట్టు కూలి ఇద్దరు కూలీలు దుర్మరణం

పాయకరావుపేట రూరల్, మే 23, ప్రభాతవార్త మండలంలోని సత్యవరంలో శనివారం సాయంత్రం ఈదురు గాలులు భీభత్సం సృష్టించాయి. పెద్ద ఎత్తున వీచిన ఈ పెనుగాలులకు సత్యవరంలోని తమలపాకులు తోటలో కూలీ పనులు చేస్తోన్న అరట్లకోట గ్రామానికి చెందిన ఇద్దరు నిరుపేద కూలీలు దుర్మరణం చెందారు. దీంతో అరట్లకోట గ్రామంలో తీవ్ర విషాదచాయలు అలుముకున్నాయి. ఈ దుర్ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... మండలంలోని అరట్లకోట గ్రామానికి చెందిన గర్లంక ఎరకయ్య అలియాస్ ఓం శాంతి దొరబాబు (41), గెడ్డమూరి శంకర్ (55) లు శనివారం ఉదయం తమ తోటి కూలీలైన గెడ్డమూరి సన్యాసిరావు, వేముల రాంబాబు, చిట్టిపళ్ల రమణలతో కలసి తమ ప్రక్క గ్రామమైన సత్యవరంలోని సఖిలేటి కృష్ణ అనే రైతుకు చెందిన తమలపాకు తోటలో కూలి పని చేయడానికి వెళ్లారు. వీరు తమలపాకు తోటలో పని చేస్తూ ఉండగా సాయంత్రం నాలుగు గంటల సమయంలో సత్యవరం గ్రామంలో పెద్ద ఎత్తున వీచిన ఈదురు గాలులు భీబత్సం సృష్టించాయి. బలంగా వీచిన పెను గాలులకు కొబ్బరి చెట్టు కూలి వీరిపై పడటంతో అరట్లకోట గ్రామానికి చెందిన నిరుపేద కూలీలు గర్లంక ఎరకయ్య అలియాస్ ఓం శాంతి దొరబాబు, గెడ్డమూరి శంకర్ సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందారు. ప్రమాద విషయం తెలుసుకున్న వెంటనే సిఐ సాకేటి శంకరరావు, ఎస్ఐ మహమ్మద్ అలీ తమ సిబ్బందితో కలసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించామని ఏఎస్ఐ జెర్రిపోతుల గోవిందరావు తెలిపారు.బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చిన జనసేన నాయకులు గెడ్డం బుజ్జి : పెను గాలులు భీభత్సానికి కొబ్బరి చెట్టు కూలి మృతి చెందిన గర్లంక ఎరకయ్య (ఓం శాంతి దొరబాబు), గెడ్డమూరి శంకర్ కుటుంబ సభ్యులను జనసేన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి ఓదార్చారు. ప్రమాదం జరిగిన సంగతి తెలుసుకున్న గెడ్డం బుజ్జి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును పోలీసులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు.

మృతుల కుటుంబాలకు అండగా నిలిచి అన్నివిధాలా ఆదుకుంటామని బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు. ప్రమాదం జరిగిన సంగతి తెలిసిన వెంటనే తెలుగుదేశం పార్టీ అరట్లకోట గ్రామ శాఖ అధ్యక్షులు కట్టా శ్రీను, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మల గణేష్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

విత్తనాల బంతులతో సామాజిక వనాలు

గుంటూరు, మే 23 ప్రభాత వార్త ప్రతినిధి : విత్తనాల బంతులతో సామాజిక వనాలు పెంచుదామని తిరుపతి సర్కిల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. గుంటూరు అటవీశాఖ కార్యాలయంలో తిరుపతి, గుంటూరు సర్కిల్స్ పరిధిలోని బాపట్ల, ప్రకాశం, గుంటూరు, రాయచోటి, అన్నమయ్య, నెల్లూరు, తిరుపతి జిల్లాల డిఎఫ్ఒలు, సోషల్ ఫారెస్ట్రీ అధికారులతో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నంతో విత్తనాల బంతులు తయారు చేయడంపై అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలో ప్రభుత్వం 2.5 కోట్ల విత్తనాల బంతులు తయారు చేయడం జరుగుతుందని వివరించారు. దేశీయ అడవి విత్తనాలు సేకరించుదామని పిలుపునిచ్చారు. ఇందుకుగాను గ్రీన్ క్లైమేట్ టీం సూచించిన అన్ని ప్రాంతాలలోనూ సోమవారం ఉదయం నుంచి విత్తనాలు సేకరించడం అవసరమని గమనించాలని అన్నారు. ఔషధ గుణాలు కలిగిన విత్తనాలు సేకరించడం అవసరమని, అలాగే పక్షులు గూళ్ళు పెట్టే చెట్లు విత్తనాలు సేకరించుదామని అన్నారు. ఈ సమావేశంలో బాపట్ల డిఎఫ్ఒ రవిశంకర్, ప్రకాశం జిల్లా డిఎఫ్ఒ వినోద్ కుమార్, గుంటూరు జిల్లా డిఎఫ్ఒ హిమ శైలజ పాల్గొన్నారు.

ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండ

- సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన కోవూరు ఎమ్మెల్యే

కోవూరు (నెల్లూరు), మే 23, ప్రభాతవార్త : రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కాకుండా మానవతా దృక్పథంతో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు నెల్లూరు నగరంలోని విపిఆర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి కోవూ రు నియోజకవర్గంలో 24 విడతలుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశామ న్నారు..అనారోగ్య కారణాలతో బాధపడి ఆర్థిక ఇబ్బందులు కలిగిన వారికి మానవతా దృక్పథం తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటి పెద్దలాగా ఆత్మ బంధువు లాగా ముఖ్యమంత్రి సహాయనిధితో సపోర్ట్ చేయడం అభినందనీయమన్నారు..కోవూరు నియోజకవర్గంలో దాదాపు 900 మందికి దాదాపు రూ. 9 కోట్ల మేర సీఎం సహాయనిది అందజేశామన్నారు.నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి ద్వారా 130 మందికి రూ.1.7 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అత్యవసర సహాయం అందిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు నిరు పేదలకు ఆపన్నహస్తం అందజేస్తున్నారని అన్నారు.అనారోగ్యాల బారిన పడి ఆర్థికంగా ఇబ్బందుల పడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందన్నారు.పేదల పట్ల సిఎం చంద్రబాబు చేస్తున్న సహాయానికి కోవూరు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. తమకు కష్టకాలంలో ప్రభుత్వం నుండి ఈ సహాయం అందేలా కృషి చేసినందుకు వేమిరెడ్డి దంపతులకు లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అబద్ధం.. అరాచకం.. జగన్ సిద్ధాంతం

రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

గాజువాక,మే 23,ప్రభాతవార్త అబద్దాలే ఆయుధంగా, అరాచకాలే రాజకీయంగా జగన్ మోహన్ రెడ్డి ముందుకు సాగుతున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో విమర్శించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిపై ప్రజల్లో వస్తున్న సానుకూల స్పందనను మళ్లించేందుకే జగన్ మూడు నెలలకోసారి ప్రెస్‌మీట్లు పెడుతున్నారని మండిపడ్డారు. గడిచిన మూడు నెలల్లోనే రాష్ట్రానికి క్యారియర్, రాయల్ ఎన్‌ఫీల్డ్, ఎ ఎం సి ఎ వంటి ప్రతిష్ఠాత్మక పెట్టుబడులు వచ్చాయని, జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని గుర్తుచేశారు. రాయలసీమకు రూ. లక్ష కోట్లతో ఉద్యానవన హబ్ ప్రకటించామన్నారు. రాష్ట్రం అభివృద్ధి బాటలో దూసుకుపోతుంటే ఓర్వలేక జగన్ అసత్య ప్రచారాలు చేసి బెంగళూరుకు పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల ఫ్యాక్షన్, శవ రాజకీయాలకు ప్రజలు ఇచ్చిన తీర్పే 11 సీట్లని పల్లా పేర్కొన్నారు.బాబాయి వివేకా హత్య కేసుపై జగన్ వైఖరిలో తడబాటు స్పష్టంగా కనిపిస్తోందని,

నిజం బయట పడుతుందనే భయమే దీనికి కారణమని విమర్శించారు. రాష్ట్రంలో నడుస్తోంది రాజారెడ్డి రాజ్యాంగం కాదని, అంబేద్కర్ రాజ్యాంగమని స్పష్టం చేశారు.

24-5Pg7exHMNWJQE 11_24-5Pg7exHMNWJQE.qxd 23/May/26 11:39 PM Page 1

27 కాదు,, 28న బక్రీద్

తెలుగు రాష్ట్రాల్లో మారిన పండుగ తేదీ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే23: తెలుగు రాష్ట్రాల్లో బక్రీద్(ఈద్ అల్అధా) పండుగ తేదీ మారింది. దుల్ హిజ్జా నెలవంక దర్శనం ఆలస్యం కావడంతో మే 28న బక్రీద్ సెలవు దినంగా ప్రకటిస్తూ ప్రభుత్వాలు ఉత్తర్వులు జారీచేశాయి. దీంతో ఆ రోజున అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సహా విద్యాసంస్థలు, బ్యాంకులకు సెలవు ఉండనుంది. అయితే.. చంద్రుని దర్శనం ఆధారంగా సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లలో మాత్రం ఈ నెల 27న(బుధవారం) ఈ పండుగను జరుపుకోనున్నారు. తొలుత ప్రకటించిన దాని ప్రకారం.. మే 27న ఉండగా, దానిని మే 28(గురువారం) నాటికి మారుస్తూ ఇరు తెలుగు రాష్ట్రాలు అధికారిక ఉత్తర్వులు జారీచేశాయి. వాస్తవానికి ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పవిత్రమైన పండుగ బక్రీద్.. ఇస్లామిక్ క్యాలెండర్‌లోని చివరి నెల అయిన దుల్‌హిజ్జా 10వ రోజు వస్తుంది. ఆ ప్రకారం ముస్లిం పండుగలు చంద్రదర్శనంపై ఆధారపడి ఉంటాయి. అయితే.. ఈసారి దుల్ హిజ్జా నెలవంక దర్శనం ఒకరోజు ఆలస్యం కావడంతో పండుగ తేదీ మారినట్టు మతపెద్దలు ప్రకటించారు. మైనారిటీ సంక్షేమ శాఖల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, సిఫార్సులను పరిశీలించిన ప్రభుత్వం పండుగ సెలవును 28కి మార్చింది. నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్ 1881 ప్రకారం మే 28న సాధారణ సెలవు దినంగా ప్రకటిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు శనివారం ఉత్తర్వులు జారీచేశారు. మరోవైపు.. మే 28న సెలవు ఉంటుందని ఆంధ్రప్రదేశ్‌లోని చంద్రబాబు ప్రభుత్వం రెండు రోజుల క్రితమే ఉత్తర్వులు జారీచేసింది.

డల్లాస్ టెక్నాలజీ సెంటర్‌కు అదనపు స్థలం కేటాయింపు

విజయవాడ 23 ప్రభాతవార్త ప్రతినిధి: విశాఖపట్నం జిల్లా మధురవాడ హిల్ నం-2 లోని నాన్ ఐటీ సెజ్ పరిధిలో డల్లాస్ టెక్నాలజీ సెంటర్‌కు అదనంగా కేటాయించిన 227088 చదరపు మీటర్ల స్థలాన్ని స్వాధీనం చేయడానికి ఏపీఐఐసీకి అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసీ వీసీఎండీ, విశాఖజిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ ప్రక్రియను వేగవంతం చేయడం ద్వారా విశాఖపట్నం ఐటీ హిల్ నం-2 లో నిర్మించిన సుమారు 2.15 లక్షల చదరపు అడుగుల ఐటీ స్పేస్ వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. తిరుపతి జిల్లా రేణిగుంట మండలంలో రూ.74.79 కోట్ల పెట్టుబడితో రోజుకు 60000 లీటర్ల సామర్థ్యం గల ఐస్ క్రీమ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు హంగ్యో ఐస్‌క్రీమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎర్లీబర్డ్ నిబంధన కింద ప్రోత్సాహకాలు చెల్లించేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గుంటూరు జిల్లా యడ్లపాడు మండలంలో రూ.51.65 కోట్లతో ఐటీసీ లిమిటెడ్ ఏర్పాటు చేస్తున్న స్పైసెస్ ప్రాసెసింగ్ ప్లాంటుకు ప్రోత్సాహకాలు చెల్లించేందుకు ప్రభుత్వం అనుమతించింది. కాకినాడలో రూ.171.52 కోట్లతో ఏఏకే సౌత్ ఈస్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటు చేస్తోన్న ఎడిబుల్ ఆయిల్స్, ఫ్యాట్స్ తయారీ యూనిట్‌కు ప్రోత్సహాకాలు చెల్లించేందుకు ప్రభుత్వం ఆమోదించింది. ఎర్లీబర్డ్ స్కీం కింద స్థాపనకు అనుమతి పొందే కాలపరిమితిని మరో ఆరు నెలలు పొడిగిస్తూ ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ 4.0 ను ప్రభుత్వం సవరించింది.

టిటిడికి రూ.30 లక్షలు విరాళం

తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు శనివారం 30 లక్షలు విరాళంగా అందింది. తిరుపతికి చెందిన కోరా సౌమ్య 10,00,116, బిరుదాల సతీష్ కుమార్ రెడ్డి 10,00,116, పూరాబ్ సాయి 10 లక్షలు రూపాయలు ట్రస్టుకు అందజేశారు. దాతలు తిరుమలలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్య చౌదరికి విరాళం డీడీ, చెక్కులను అందజేశారు.

కోర్టుల్లో ఎలక్ట్రానిక్ ప్రాసెస్ వినియోగానికి నిబంధనలు ఖరారు

విజయవాడ మే 23 ప్రభాతవార్త ప్రతినిధి: దేశంలో 2024 జులైలో అమల్లోకి వచ్చిన మూడు నూతన చట్టాలకు అనుగుణంగా న్యాయస్థానాల విచారణ ప్రక్రియలో సాంకేతికతను వినియోగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ఎలక్ట్రానిక్ ప్రాసెస్సెస్ రూల్స్-2025ని నోటిఫై చేసింది . హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ శుక్రవారం దీనిపై జీవో జారీచేశారు.తద్వారా సమన్లు, వారంట్లు, వాటి అమలుకు సాంకేతికతను వినియోగించి ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఆదేశాలు జారీచేయొచ్చు. కోర్టు ద్వారా సమన్లు అందజేయడం సాధ్యంకాని పక్షంలో పోలీసులు సిబ్బందితో సదరు వ్యక్తి అధికారిక మెయిల్‌కు, ఇతర విధానాల ద్వారా డిజిటల్ సమన్లు పంపొచ్చు.

విజయవాడలో 25న ఎంఎస్ఎంఇ గ్రోత్ సమ్మిట్ - 2026

- రాష్ట్రంలో 38 ఎంఎస్ఎంఇ పార్కులకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

విజయవాడ,మే 23,ప్రభాతవార్తప్రతినిధి: విజయవాడలో ఈ నెల 25 తేదీనఎంఎస్ఎంఈ గ్రోత్ సమిట్ 2026 నిర్వహిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సదస్సుకు హాజరై రాష్ట్రంలో 38 ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన చేయనున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎంఎస్ఎంఈల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పరిశ్రమల శాఖ మంత్రి టి.జి. భరత్ సహా పలువురు మంత్రులు పారిశ్రామిక వేత్తలు సదస్సు లో పాల్గొననున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,500 మందికి పైగా ఎంఎస్ఎంఈ రంగానికి చెందిన పారిశ్రామికవేత్తలు, పీఎం విశ్వకర్మ లబ్ధిదారులు, విధానకర్తలు, ఆర్థిక సంస్థలు సాంకేతిక నిపుణులు హాజరుకానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ నియోజక వర్గంలో 175 ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేసే లక్ష్యం లో భాగంగా మూడో విడతలో ఈ 38 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్ గా సీఎం శంకుస్థాపన చేయనున్నారు. ఇప్పటికే మొదటి రెండు దశల్లో 100 పారిశ్రామిక పార్కులకు శంకు స్థాపన తో పాటు కొన్ని ప్రారంభం అయ్యాయి. వీటిలో 761 యూనిట్లకు కేటాయింపులు జరిగాయి. ఈ పారిశ్రామిక యూనిట్ల ద్వారా రూ.1479 కోట్ల మేర పెట్టుబడులు వచ్చాయి. దాదాపు 24 వేల మంది కి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాయి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో కుప్పం, మంగళగిరి, పిఠాపురంలో గ్రామీణ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేలా రూట్యాగ్ స్మార్ట్ విలేజ్ సెంటర్ ఎక్స్‌టెన్షన్ కేంద్రాలను సీఎం ప్రారంభించనున్నారు. రూ.200 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని 45 పారిశ్రామిక క్లస్టర్లలో ఉమ్మడి సౌకర్యాల కేంద్రాల ఏర్పాటుకు నిధులను కూడా ముఖ్యమంత్రి విడుదల చేయనున్నారు. ఈ సమ్మిట్ లో యువతకు, మహిళలకు అవగాహన కల్పించే అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించనుంది. మొత్తంగా

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చేలా, అందరికీ సమాన అవకాశాలు కల్పించేలా ప్రణాళిక చేసిన ఈ ఎంఎస్ఎంఈ గ్రోత్ సమిట్ 2026ఖి రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో ఒక మైలురాయిగా నిలిచే అవకాశం ఉంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో కుప్పం, మంగళగిరి, పిఠాపురంలో గ్రామీణ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేలా రూట్యాగ్ స్మార్ట్ విలేజ్ సెంటర్ ఎక్స్‌టెన్షన్ కేంద్రాలను సీఎం ప్రారంభించనున్నారు. రూ.200 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని 45 పారిశ్రామిక క్లస్టర్లలో ఉమ్మడి సౌకర్యాల కేంద్రాల ఏర్పాటుకు నిధులను కూడా ముఖ్యమంత్రి విడుదల చేయనున్నారు. ఈ సమ్మిట్ లో యువతకు, మహిళలకు అవగాహన కల్పించే అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించనుంది. మొత్తంగా ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చేలా, అందరికీ సమాన అవకాశాలు కల్పించేలా ప్రణాళిక చేసిన ఈ ఎంఎస్ఎంఈ గ్రోత్ సమిట్ 2026ఖి రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో ఒక మైలురాయిగా నిలిచే అవకాశం ఉంది.ప్రతి ఇంటికి ఒక పారిశ్రామిక వేత్తను తయారు చేయాలన్న గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి లక్ష్యం మేరకు ఎంఎస్ఎంఈ పని చేస్తుందని రాష్ట్ర సూక్ష్మ చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ముఖ్యమంత్రి అధ్యక్షతన విజయవాడ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ కళావేదికల ఒజరిగే ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ కార్యక్రమ ఏర్పాట్లను శనివారం మంత్రి పలు శాఖల అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు ఎంఎస్ఎంఈ ద్వారా ఎన్నో వినూత్న కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ఈ క్రమంలోనే సోమవారం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గ్రోత్ సమ్మిట్‌ను అన్ని శాఖల అధికారులు విజయవంతం చేయాలని మంత్రి సూచించారు. ఎంఎస్ఎంఈ ఔత్సాహికులకు ఈ కార్యక్రమంలో ఎలా సమీకృతం చేస్తూ ముందుకు తీసుకువెళ్లాలనే అంశంపై మంత్రి చర్చించారు. గ్రోత్ సమ్మిట్ విషయంలో తీసుకోవాల్సి పలు జాగ్రత్తలను మంత్రి అధికారులకు సూచించారు. ట్రాఫిక్, పార్కింగ్, సీఎం షెడ్యూల్ గురించి సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఏపీ పరిశ్రమల శాఖ సెక్రటరీ డాక్టర్ యువరాజ్, వీసీ ఎండీ ఏపీఐఐసీ దినేష్‌కుమార్, ఏపీఎంఎస్ఎంఈ డవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈవో విశ్వ, విజయవాడ ఆర్డీవో, ఐ పీఆర్ శాఖ, పోలీస్ శాఖ నుంచి ఏడీసీపీ మురళీకృష్ణ , డీఎస్పీ మానస, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

భగ్గుమన్న రాజకీయ కక్షలు

సూర్యాపేట మండలం యర్కారంలో బిఆర్ఎస్ నేత మధు దారుణ హత్య

గోనెసంచిలో కట్టి కల్వర్టు వద్ద పడేసిన మృతదేహం

ఓ హత్య కేసులో కీలక సాక్షిగా మధు

చింతలపాటి మధు (ఫైల్)

సూర్యాపేట బ్యూరో, ప్రభాతవార్త : సూర్యాపేట మండలం యర్కారంలో మరోసారి రాజకీయ కక్షలు భగ్గుమన్నాయి. బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, యర్కారం మాజీ సర్పంచ్ మోనిక భర్త చింతలపాటి మధు (42) దారుణ హత్యకు గురికావడం జిల్లాలో సంచలనంగా మారింది. పాత ఫ్యాక్షన్ విభేదాలు, రాజకీయ కక్షలే ఈ హత్యకు కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో మధు సూర్యాపేటలోని తన నివాసం నుంచి పని నిమిత్తం బయటకు వెళ్లాడు. అనంతరం అతను ఫోన్ ఎత్తకపోవడంతో భార్య మోనిక పలుమార్లు సంప్రదించే ప్రయత్నం చేసింది. ఫోన్ అందుబాటులో లేకపోవడంతో ఆమె రూరల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడానికి ప్రయత్నించగా, ఘటన పట్టణ పరిధికి సంబంధించినదిగా భావించిన పోలీసులు టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.మోనిక టౌన్ పోలీసులను ఆశ్రయించడంతో వారు వెంటనే రంగంలోకి దిగి ఫోన్ సిగ్నల్ ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టారు.

ఇదిలా ఉండగా మధు శుక్రవారం సాయంత్రం వరకు పార్టీ కార్యాలయం వద్ద ఉన్నట్లు సమాచారం. అనంతరం సాయంత్రం 6:00 గంటల సమయంలో అతని స్నేహితుడు చింతా సైదులు ఫోన్‌చేసి తాళ్లగడ్డలో తాటిపాముల జానయ్య ఇంటికి రావాలని, కలిసి మద్యం సేవిద్దామని పిలిచినట్లు తెలిసింది. దీంతో మధు అక్కడికి వెళ్లగా, ఇద్దరూ కలిసి మద్యం సేవించినట్లు సమాచారం. కొద్దిసేపటి తర్వాత అక్కడికి చేరుకున్న ప్రత్యర్థులు పదునైన ఆయుధాలతో మధుపై కిరాతకంగా దాడిచేసి హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. హత్య అనంతరం మృతదేహాన్ని గోనె సంచిలో కట్టి సూర్యాపేట-జనగాం రోడ్డులో యర్కారం గ్రామ శివారులోని కల్వర్ట్ వద్ద పడేసినట్లు గుర్తించారు. శనివారం అర్ధరాత్రి తర్వాత పోలీసులు గాలింపు చర్యల్లో భాగంగా కల్వర్ట్ సమీపంలో గోనె సంచిలో ఉన్న మృతదేహాన్ని గుర్తించారు. శనివారం రాత్రి రెండు గంటల సమయంలో పోలీసులు మధు భార్య మోనికకు సమాచారం అందించి సంఘటనా స్థలానికి తీసుకెళ్లారు. అక్కడ మృతదేహాన్ని చూసిన మోనిక అది తన భర్త మధుదేనని గుర్తించింది. అనంతరం పోలీసులు మృతదేహాన్ని సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిమిత్తం మార్చురీలో భద్రపరిచారు. మార్చురీలో ఉన్న మధు మృతదేహాన్ని జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహ, మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకల్ల జగదీశ్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సందర్శించి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. మృతుడు మధు గతంలో చనిపోయిన ఒంటెద్దు వెంకన్న హత్య కేసులో ప్రధాన సాక్షిగా ఉన్నాడు.

మధు హత్య కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

చింతలపాటి మధు హత్య ఘటనపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మధు మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లా డారు. మధు హత్య పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమని, ఈ ఘటనలో పోలీసుల పాత్రపై కూడా అనుమానాలు ఉన్నాయని ఆరో పించారు.

మధు హత్య కేసును సీరియస్‌గా తీసుకున్నాం : జిల్లా ఎస్పీ నరసింహ

సూర్యాపేట మండలం ఎర్కారం గ్రామానికి చెందిన చింతలపాటి మధు మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రిలో జిల్లా ఎస్పీ కె. నరసింహ సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, మధు కనిపించడం లేదని ఆయన భార్య మోనిక టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో వెంటనే కేసు నమోదు చేసి డీఎస్పీ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టామని తెలిపారు.యల్కారం స్టేజి సమీపంలోని కల్వర్టు కింద గోనెసంచిలో మృతదేహాన్ని గుర్తించి, కుటుంబ సభ్యులతో ధృవీకరించిన అనంతరం హత్య కేసుగా నమోదు చేసినట్లు చెప్పారు. ఈ కేసును అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నామని, ఇప్పటికే ఐదు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు కొనసాగిస్తున్నామని వెల్లడించారు.

తెలంగాణ యాదగిరిగుట్ట అభివృద్ధికి రూ. 100 కోట్లు

వేద పాఠశాల, దీక్షాపాల మండపం నిర్మాణాలకు శ్రీకారం

కంచి కామకోటి పీఠాధిపతి సమక్షంలో వైభవంగా పూజలు

హైఅలర్ట్, భారీ పోలీస్ బందోబస్తు

శనివారం యాదగిరిగుట్టలో వేదపాఠశాలకు శంకుస్థాపన దృశ్యం, చిత్రంలో కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతీస్వామి, తెలంగాణ సిఎం రేవంత్, మంత్రులు కోమటిరెడ్డి, కొండా సురేఖ

యాదాద్రి భువనగిరి బ్యూరో, యాదగిరిగుట్ట, మే 23 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం యాదగిరిగుట్టలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో అట్టహాసంగా నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని రూ.100 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వేద పాఠశాల, దీక్షాపాల మండపం, వాయువ్య దిశలో షెడ్లు, మెట్ల మార్గం పైకప్పు నిర్మాణం తదితర పనులకు సంబంధించి జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వైభవం, అధికారిక హంగులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సిఎం రాక నేపథ్యంలో యాదగిరిగుట్ట మొత్తం ఉదయం నుంచే పోలీస్ ఆధీనంలోకి వెళ్లింది. ఉదయం 6.30 గంటల నుంచే భారీ సంఖ్యలో భద్రతా సిబ్బంది వైకుంఠద్వారం, పాత బస్టాండ్, తులసి కాటేజీ, కొండపైన టెంపుల్‌సిటీ, కొత్త బస్టాండ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, రింగ్‌రోడ్డు తదితర ప్రాంతాలను తమ నియంత్రణలోకి తీసుకున్నారు. ఉదయం 7 గంటల నుంచే యాదగిరి గుట్టలో హైఅలర్ట్ ప్రకటించి ప్రతి వాహనం, ప్రతివ్యక్తిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సీఎం హెలి కాప్టర్ కొండపై హెలిప్యాడ్ వద్ద దిగుతారని భావించిన అధికారులు, భద్రతా సిబ్బంది ముందస్తు ఏర్పాట్లు చేశారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి నేరుగా టెంపుల్‌సిటీకి చేరుకోవడంతో అధికారులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. కొండపై ఉన్న అధికారులు హుటాహుటిన టెంపుల్ సిటీకి చేరుకుని సిఎంకు ఘనస్వాగతం పలికారు. కొద్దిసేపు హెలిపాడ్ వద్దనే నిరీక్షించిన సిఎం అనంతరం భూమిపూజ జరిగే ప్రాంతానికి చేరుకున్నారు. భూమిపూజ కార్యక్రమం కోసం దేవస్థానం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. 200 మంది కూర్చునేలా భారీ షెడ్డును నిర్మించి, వీఐపీలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయ కులు, భక్తులు, సామాన్య ప్రజల కోసం ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేశారు.

ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, కూర్చునే సదుపాయాలు, వైద్యసహాయం తదితర ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచే వేదపండితులు చతుర్వేద పారాయణాలతో ఆధ్యాత్మిక వాతా వరణాన్ని సృష్టించారు. వేదఘోషల మధ్య సిఎం రేవంత్‌రెడ్డి కార్య క్రమ ప్రాంగణానికి చేరుకోగా భక్తులు, ప్రజాప్రతినిధులు హర్షధ్వా నాలతో స్వాగతం పలికారు. ఉదయం 9 గంటల 37 నిమిషాలకు కర్కాటక లగ్న పుష్కరాంశ సుముహూర్తంలో భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, డిప్యూటీ చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎంపిలు వేం నరేందర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, నకిరేకల్ శాసనసభ్యుడు వేముల వీరేశం, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిఎంఒ కార్యదర్శి శ్రీనివాసరాజు, దేవదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామ య్యర్, దేవాదాయ కమిషనర్ ఎం.హనుమంతరావు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అక్షాంశ్‌యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి ఉన్నతాధి కారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. భూమిపూజ కార్యక్రమానికి విజయేంద్ర సరస్వతి స్వామీజీ ప్రత్యేకంగా హాజరై వేదమంత్రో చ్ఛారణల నడుమ పూజలు నిర్వహించారు. కంచి కామకోటి పీఠానికి చెందిన 200 మంది విద్యార్థులు వేదపారా యణాలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆధ్యాత్మిక శోభను తీసుకు వచ్చారు. గణపతి పూజ, కలశ స్థాపన, శంకుస్థాపన, నవగ్రహ పూజలు మంగళవాయిద్యాల నడుమ గంటన్నరపాటు వైభవం గా సాగాయి. సిఎం రాకకు ముందుగానే భూమిపూజ జరిగే ప్రాంతంలో రెండు అడుగుల లోతువరకు తవ్వకాలు పూర్తిచేసి పూజాకార్యక్రమాలకు సిద్ధం చేశారు. అనంతరం చేపట్టనున్న నాలుగు ప్రధాన నిర్మాణాలకు సంబంధించి ప్రత్యేక శిలాఫలకాలను ఏర్పాటుచేశారు.

వాటికి విజయేంద్ర సరస్వతి స్వామీజీ చేతుల మీదుగా తిలకందిద్ది ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు సమాచారం. యాదగిరిగుట్టను దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు పేర్కొన్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలుచేయడంతో కొంతసేపు భక్తులకు ఇబ్బందులు ఎదురైనప్పటికీ, పోలీస్ శాఖ సమన్వయంతో పరిస్థితిని అదుపులో ఉంచింది.

మొత్తం కార్యక్రమం ఆధ్యాత్మిక, రాజకీయ, అధికారిక హంగులతో ఘనంగా ముగిసింది.

యాదాద్రిలో హెలిపాడ్ గందరగోళంతో అధికార యంత్రాంగం పరుగులు

కొండ కింద వేచిచూసిన అధికారులు

గుట్టపై దిగిన సిఎం హెలికాప్టర్

యాదాద్రి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా చోటుచేసుకున్న సమన్వయలోపం జిల్లా వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి పర్యటన కోసం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసినప్పటికీ, హెలిపాడ్ విషయంలో స్పష్టమైన సమాచారం అధికారులకు అందకపోవడంతో యాదాద్రిలో కొంతసేపు హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ముఖ్యమంత్రి హెలికాప్టర్ ఎక్కడ దిగుతుందనే విషయంలో చివరి నిమిషంలో ఏర్పడిన గందరగోళం అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టిం చింది. ముందస్తు ఏర్పాట్లు భారీగా.. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం రెండు రోజుల ముందుగానే విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. కొండ కింద ఉన్న హెలిపాడ్ వద్ద భద్రతా తనిఖీలు నిర్వహించి, సీఎం కాన్వాయ్ కోసం ప్రత్యేక రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ పర్యవేక్షణలో వందలాది మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. దేవస్థానం అధికారులు, రెవెన్యూ, పోలీసు, ఆర్టీసీ, విద్యుత్, వైద్య శాఖల అధికారులు అప్రమత్తంగా విధుల్లో నిమగ్నమయ్యారు. సీఎం రాక సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికార పార్టీ నాయకులు కూడా కొండ కింద హెలిపాడ్ వద్దకు చేరుకుని స్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. ప్రోటోకాల్ ప్రకారం సీఎం హెలికాప్టర్ అక్కడ దిగుతుందని అందరికీ సమాచారం అందడంతో అన్ని ఏర్పాట్లు అదే కేంద్రంగా జరిగాయి.

ఒక్కసారిగా మారిన పరిస్థితి..

అయితే నిర్ణీత సమయానికి యాదాద్రికి చేరుకున్న సీఎం హెలికాప్టర్ కొండ కింద కాకుండా టెంపుల్ సిటీపై ఉన్న హెలిపాడ్ వైపు మళ్లింది. కొద్ది సేపటికే అక్కడ ల్యాండ్ కావడంతో అధికారులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. సీఎం హెలికాప్టర్ దిశ మారిందనే సమాచారం మొదట భద్రతా సిబ్బందికి కూడా స్పష్టంగా అందలేదని తెలిసింది. హెలికాప్టర్ పైభాగంలో దిగిందన్న విషయం తెలిసిన వెంటనే కొండ కింద ఉన్న అధికారులు పరస్పరం ఫోన్లు చేసుకుంటూ అసలు పరిస్థితిని తెలుసుకునే ప్రయత్నం చేశారు. కొంతసేపు సీఎం ఎక్కడ దిగారు..? అన్న సందిగ్ధ పరిస్థితి నెలకొంది. కొందరు అధికారులు హెలికాప్టర్ తిరిగి కిందకు వస్తుందని భావించగా, మరికొందరు పైభాగానికి వెళ్లేందుకు హుటాహుటిన ఏర్పాట్లు చేసినట్లు సమాచారం.

హెలికాప్టర్‌లోనే సిఎం వేచి..

టెంపుల్ సిటీ హెలిపాడ్ వద్ద సీఎంకు స్వాగతం పలికేందుకు ఎవరూ సిద్ధంగా లేకపోవడం పరిస్థితిని మరింత ఇబ్బందికరంగా మార్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన వెంట వచ్చిన మంత్రులు, ఉన్నతాధికారులు దాదాపు పది నిమిషాలకు పైగా హెలికాప్టర్‌లోనే వేచి ఉండాల్సి వచ్చినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న వెంటనే అధికారులు టెంపుల్ సిటీ వైపు పరుగులు తీశారు. కొండ కింద ఉన్న కాన్వాయ్ వాహనాలు, భద్రతా బలగాలు వేగంగా పైభాగానికి చేరుకున్నాయి. తర్వాత సీఎంకు అధికారిక స్వాగతం పలికి ఆలయ కార్యక్రమాలను ప్రారంభించారు.

ఓటర్లను అక్రమంగా తొలగిస్తే అడ్డుకొంటాం

కేబినెట్ విస్తరణలో నా జోక్యం ఉండదు

సిఎంతో నేను కలిసి పనిచేయడం కొందరికి ఇష్టం లేదు

మీడియాతో 'ఇష్టాగోష్టి'లో పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్

హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త: ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో ఓటర్లను అక్రమంగా తొల గించడానికి ఏదైనా కుట్రలు చేస్తే అడ్డు కొంటామని ప్రతి వయోజనుడికి ఓటు హక్కును కలిగి ఉండేలా చూసేందుకు కాంగ్రెస్ కార్యకర్తను క్షేత్రస్థాయిలో అప్రమత్తతో ఉంటారని పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ అన్నారు.

గాంధీభవన్‌లో శని వారం విలేఖరులతో ఇష్టాగోష్టిగా ఆయన మాట్లా డుతూ పశ్చిమ బెంగాల్‌లో 31లక్షల ఓట్లు చేర్చి 93 లక్షల ఓట్లు తొలగించారనీ ఇటీవల ఆ రాష్ట్రంలో 30లక్షల ఓట్ల తేడాతో మమతబెనర్జీ పార్టీ ఓడిందని తెలిపారు. ఫ్యూచర్ సిటీ దేశానికే దిక్సూచిగా మారుతుందనీ బిఆర్ఎస్‌కు దూరదృష్టి లేదనీ ఆరోపించారు.

హైదరాబాద్ పరిధిని పెంచ లేదు సీటీ విస్తరిస్తే అభివృద్ధి జరుగుతుందనీ అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి అవసరం లేదని హరీశ్‌రావు అంటున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణపై కేంద్రం సవితితల్లి ప్రేమ చూపి స్తోందనీ స్టాలిన్ లాగే మేము గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ల పేర్లను ఎఐసిసికి పంపించాం త్వరలోనే వర్కింగ్ ప్రెసిడెంట్లను ప్రకటిస్తామని తెలిపారు. కేబినెట్ విస్తరణ సీఎం చూసుకుం టారని విస్తరణలో నా జోక్యం ఏముండదనీ తెలిపారు. పిసిసి అధ్యక్షుడి మార్పు విషయంలో అధిష్ఠానానిదే తుది నిర్ణయం నేను సరైన వ్యక్తిని అనే నాకు పదవి ఇచ్చారనీ తెలి పారు. ఎఐసిసి దృష్టిలో నేను బెస్ట్, కెసి వేణుగోపాల్ నన్ను అనేకసార్లు అభినందిం చారని గుర్తించారు. నేను, సిఎం కలిసి పనిచేయడం కొందరికి మింగు డుపడడం లేదనీ ఆయన ఆవేదన చెందారు. నా పనితీరుని బేరీజు వేయాల్సి ంది మా ముఖ్య మంత్రి, నా కార్యకర్తలు అని అన్నారు.

28 నుండి చర్లపల్లి-తిరుపతి మధ్య కొత్త ఎక్స్‌ప్రెస్ రైలు

రెగ్యులర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన దక్షిణ మధ్యరైల్వే

హైదరాబాద్ మే 23, ప్రభాతవార్త : హైదరాబాద్ నుంచి తిరుమల శ్రీవెంకటేశ్వ రస్వామి దర్శనానికి వెళ్లే భక్తులకు రైల్వే శాఖ శుభవార్త చెప్పింది. చర్లపల్లి-తిరుపతి మధ్య రెగ్యులర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును కొత్తగా ప్రారంభిస్తున్నట్లు దక్షి ణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈ కొత్త రైలు నల్గొండ-కడప మార్గంలో ప్రయాణిస్తుందని తెలిపింది. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వారికి తిరుపతి చేరుకోవడం సులభమ వుతుంది. ఇప్పటివరకు హైదరాబాద్ నుంచి తిరుపతికి పద్మావతి ఎక్స్‌ప్రెస్ వరంగల్-విజయవాడ మార్గంలో, వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మహబూబ్‌నగర్-గుత్తి మార్గంలో, నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్, వందే భారత్ రైళ్లు నల్గొండ-గుంటూరు మార్గంలో నడుస్తున్నాయి. ఇప్పుడు ప్రవేశపెట్టిన కొత్తరైలు ప్రత్యామ్నాయ మార్గంలో అందుబాటులోకి రానుండటం గమనార్హం. ఈ సర్వీస్ ఈ నెల 28న ప్రారంభం కా నుంది. ఇప్పటివరకు చర్లపల్లి-తిరుపతి మార్గంలో ప్రత్యేక రైలుగా నడిచిన సర్వీసును ఇకనుంచి రెగ్యులర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌గా కొన సాగిస్తారు. తిరుపతి నుంచి గురువారం సాయంత్రం నాలుగున్నర గంటలకు బయలుదేరి రేణిగుంట, రాజంపేట, కడప, ఎర్రగుంట్ల, ప్రొద్దుటూరు, నంద్యాల, గిద్ద లూరు, మార్కాపురం రోడ్, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ మీదుగా మరుసటిరోజు ఉదయం 8.25 గంటలకు చర్లపల్లికి చేరుకుం టుంది.

చంచల్‌గూడ జైలుకు డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్

హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త: ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో ఎసిబికి పట్టుబడ్డ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ (అర్బన్ లాండ్ సీలింగ్) మర్రి వంశీమోహన్‌ను శనివారం ఉదయం రిమాండుకు తరలించారు. శుక్రవారం నాడు వంశీమోహన్ ను అక్రమాస్తుల కేసులో ఎసిబి అరెస్టు చేయడం తెలిసిందే. రాత్రి బాగా పొద్దుపోయే వరకు కొనసాగిన సోదాల్లో ఆరు కోట్ల 22 లక్షల రూపా యలకు పైగా ఆస్తులు వెలుగు చూడడం విదితమే. బహిరంగ మార్కెట్లో దీని విలువ 200 కోట్ల రూపాయల వరకు వుంటుందని అధికారులు చెబుతున్నారు. ఈ కేసులో శనివారం ఉదయం వంశీమోహన్‌ను ఎసిబి అధికారులు నాంపల్లి ఎసిబి కోర్టుల న్యాయమూర్తి ఇంట్లో హాజరు పర చగా నిందితుడికి రెండు వారాల రిమాండు విధించారు.

24-05pg 12 ONG_24-05pg10.qxd 23/May/26 11:57 PM Page 1

వినేశ్ కుస్తీకి గ్రీన్ సిగ్నల్

ఢిల్లీ హైకోర్టులో ఊరట

న్యూఢిల్లీ: భారత రెజ్లింగ్ సమాఖ్యతో కుస్తీపట్లలో వినేశ్ ఫోగట్ విజయం సాధించింది. ఢిల్లీ హైకోర్టులో ఆమెకు ఊరట లభించింది. ఆసియా క్రీడల సెలెక్షన్ ట్రయల్స్‌లో పాల్గొనేందుకు న్యాయస్థానం రూట్ క్లియర్ చేసింది. ప్రధాన న్యాయమూర్తి డి.కె. ఉపాధ్యాయ, జస్టిస్ తేజస్ కరియాలతో కూడిన ద్విసభ్య బెంచ్.. వినేశ్‌ను ఆసియా క్రీడల ట్రయల్స్‌లో పాల్గొనేందుకు అనుమతించింది. కుస్తీ గోదాలోకి తిరిగి రీఎంట్రీ ఇవ్వాలనుకున్న వినేశ్ ఫోగట్... యూపీలోని గోండాలో జరిగిన జాతీయ ఓపెన్ రెజ్లింగ్ పోటీల్లో పాల్గొనేందుకు రెడీ అయింది. పోటీల కోసం యూపీకి సైతం వెళ్లింది. అయితే రెజ్లింగ్ సమాఖ్య వినేష్‌ను అడ్డుకుంది. పారిస్ ఒలింపిక్స్ ఫైనల్లో డిస్క్వాలిఫై అయిన వినేష్... రెజ్లింగ్ సమాఖ్య విధివిధానాలను పాటించలేదని నేపాన్ని నెగ్గి ఆమెపై వేటు వేసింది. దీని వెనక రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషన్ ఉన్నాడని ఆరోపించిన వినేశ్‌కు మద్దతుగా పలువురు మాజీ రెజ్లర్లు నిలిచారు.

రెజ్లింగ్ సమాఖ్యకు చెంపదెబ్బ

రెజ్లింగ్ సమాఖ్య తీరుపై ఢిల్లీ హైకోర్టును వినేశ్ ఫోగట్ ఆశ్రయించింది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి డి.కె. ఉపాధ్యాయ, జస్టిస్ తేజస్ కరియాలతో కూడిన ద్విసభ్య బెంచ్ ముందు వాదనలు జరిగాయి. తల్లైన రెజ్లర్ల విషయంలో డబ్ల్యూఎఫ్ఐ నిబంధనలు అనుచితంగా ఉన్నాయని పేర్కొన్న ధర్మాసనం వినేశ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ తీర్పునిచ్చింది. ఎంపిక ప్రక్రియను వీడియో రికార్డు చేయాలని రెజ్లింగ్ సమాఖ్యను కోర్టు ఆదేశించింది. భారత స్పోర్ట్స్ అథారిటీ, భారత ఒలంపిక్ సంఘానికి చెందిన స్వతంత్ర ప్రతినిధులు ట్రయల్స్‌ను పర్యవేక్షి ంచాలని పేర్కొంది. మే 30, 31 తేదీల్లో ఆసియా క్రీడల సెలెక్షన్ ట్రయల్స్ జరగనున్నాయి. ఆసియా క్రీడలతో పునరాగమనం చేయాలనుకున్న వినేశ్ ఫోగాట్ కల నిజమవ్వనుంది.

ఫోగట్ కుస్తీమే సవాల్

మహిళా రెజ్లింగ్‌కు పేరు తెచ్చిన వినేశ్ ఫోగట్...రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్‌షిప్ మెడలిస్ట్. ఆసియా క్రీడల్లో స్వర్ణం, సిల్వర్ మెడల్స్.. కామన్‌వెల్త్ క్రీడల్లో మూడు స్వర్ణాలు, ఏషియన్ ఛాంపియన్ షిప్‌లో మెడల్స్‌తో మెరిశారు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో ఏకంగా ఫైనల్ చేరింది. అయితే ఫైనల్‌కు ముందు నిర్వహించిన వెయిట్‌లో వంద గ్రాములు ఎక్కువగా ఉందని వినేశ్ ఫోగట్‌పై అనర్హత వేటు పడింది. దీన్ని ఛాలెంజ్ చేసిన ఫోగట్... అదే ఏడాది అగస్టులో రెజ్లింగ్‌కు గుడ్‌బై చెప్పింది. రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి 2024లో హర్యానాలోని జులానా నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2023లో డబ్ల్యుఎఫ్ఐ అప్పటి అధ్యక్షుడు భూషణ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలపై మహిళారెజ్లర్లకు మద్దతుగా ఫోగట్ నిలిచింది.

వైభవ్‌పైనే ఫోకస్

నాలుగో బెర్త్ కోసం ముంబైతో రాజస్థాన్ కీలక పోరు

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో నేడు రెండు మ్యాచ్‌లు జరగనున్నాయి. వాంఖడే స్టేడియం వేదికగా జరిగే తొలి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్, ముంబై ఇండియన్స్ తలపడనుండగా.. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగే రెండో మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ పోటీ పడతాయి. ప్లే ఆఫ్‌లోని నాలుగో బెర్త్ ఎవరిదిన్నది ఈ మ్యాచ్‌లు తేల్చనున్నాయి. రాజస్థాన్, ముంబై మ్యాచ్‌తో ఇది తేలనుంది. దీంతో ఈ మ్యాచ్ తీవ్ర ఆసక్తి రేపుతున్నా... అందరి చూపు 15 ఏళ్ల కుర్రాడి పైనే.

ముంబై: రాజస్థాన్ రాయల్స్ నాలుగో బెర్త్ అందుకుంటుందా? లేదా? అన్నది ముంబై ఇండియన్స్ తేల్చనుంది. ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమించిన ముంబై... సొంతగడ్డపై రాజస్థాన్‌రాయల్స్‌తో తలపడనుంది. ఈమ్యాచ్ గెలుపు ఓటములు ముంబైకు నామమాత్రమే. అదే రాజస్థాన్‌కు వస్తే ఈ మ్యాచ్‌లో గెలిస్తే 16 పాయింట్లతో నాలుగో జట్టుగా ముందంజ వేస్తుంది. లేదంటే కోల్‌కతా నైట్‌రైడర్స్–ఢిల్లీ మ్యాచ్ డిసైడ్ చేస్తుంది.

ఐపీఎల్ మొదటి దశ లీగ్ స్టేజ్‌లో చక్కని విజయాలు అందుకున్న రాజస్థాన్ రాయల్స్ వరుసగా హ్యాట్రిక్ ఓటములతో ప్లే ఆఫ్ అవకాశాలను క్లిష్టం చేసుకుంది. తప్పక గెలవాల్సిన లక్నోను ఓడించి రేసులో నిలిచింది. లక్నో ఉంచిన 220 పరుగుల భారీ లక్ష్యాన్ని కూడా రాజస్థాన్ అలవోకగా ఛేధించింది. ఈ క్రెడిట్ వైభవ్ సూర్యవంశీకే దక్కుతుంది. దీంతో మరోసారి వైభవ్ గెలిపిస్తాడన్న ధీమా రాజస్థాన్ ఫ్యాన్స్‌లో ఉంది.

రాజస్థాన్ బ్యాటింగ్‌కు ప్రధాన బలం ఓపెనర్లు యశస్వీ జైస్వాల్, వైభవ్ సూర్యవంశీలే. వీరు క్రీజ్‌లో ఓ పది ఓవర్లు ఉన్నా రాయల్స్‌కు తిరుగుండదు. గత మ్యాచ్‌లో స్వభావానికి భిన్నంగా వైభవ్ క్రీజ్‌లో నిలిచేందుకు ప్రాధాన్యత ఇచ్చాడు. ఈ ఆలోచన దోరణే బిగ్ ఇన్నింగ్స్ ఆడేందుకు ఉపయోగపడింది. ముంబైపై మ్యాచ్‌లోనూ వైభవ్ క్రీజ్‌లో నిలబడితే ముంబై బౌలర్లకు చక్కలే. ఇక యశస్వీ జైస్వాల్, ధృవ్ జురెల్ మరోసారి బ్యాటింగ్‌లో మెరవాల్సి ఉంటుంది. రియాన్ పరాగ్ చక్కని ఫామ్‌లో ఉండడం, సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా అనుభవం ప్లస్ కానుంది. ఇక అర్చర్ రూపంలో ఆరంభంలోనే వికెట్లు తీయగల బౌలర్ ఉన్నాడు. అతనికి తోడు పెరీరా, సందీప్, యష్ రాజ్...ప్రత్యర్థి జట్టును కట్టడిచేయాల్సి ఉంటుంది. గత మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై 27 పరుగుల తేడాతో నెగ్గిన రాజస్థాన్ రాయల్స్.. దాన్ని రిపీట్ చేసి ప్లే ఆఫ్‌లో ప్రవేశించడంపై ఫోకస్ పెట్టింది.

హెడ్ టు హెడ్

ఇరు జట్లలో ముంబై ఇండియన్స్‌దే కాస్తంత పైచేయి. 32 మ్యాచ్‌ల్లో తలపడగా ముంబై 16 మ్యాచ్‌ల్లో, రాజస్థాన్ 15 మ్యాచ్‌ల్లో గెలుపొందాయి. అయితే వాంఖడేలో తలపడ్డ గత 9 మ్యాచ్‌ల్లో అయిదింటిలో రాజస్థాన్ రాయల్స్ విజయం సాధించింది.

రాజస్థాన్ రాయల్స్: యశస్వీ జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ, ధృవ్ జురెల్, రియాగ్ పరాగ్(కెప్టెన్), ఫెరీరా, రవీంద్ర జడేజా,రవి సింగ్, జోఫ్రా అర్చర్, యష్ రాజ్, మఫాకా, సందీప్ శర్మ, నంద్రే బర్గర్

ముంబై ఇండియన్స్: ర్యాన్ రికల్టన్, రోహిత్ శర్మ, నమన్ ధీర్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, విల్ జాక్స్, కార్బిన్ బాష్, దీపక్ చాహర్, జస్‌ప్రీత్ బుమ్రా, ఘజన్‌ఫర్, శార్దుల్ ఠాకూర్

పంజాబ్ నెగ్గింది.. రాయల్స్ ఓడితేనే ఛాన్స్?

లక్నో: తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జోరు చూపింది. లక్నో సూపర్ జెయింట్స్‌ను దాని సొంతగడ్డపై ఏడు వికెట్ల తేడాతో ఓడించింది. ఈ విజయంతో పంజాబ్ పాయింట్ల సంఖ్య 15కు చేరింది. అయినా ప్లే ఆఫ్ బెర్త్ కోసం రాజస్థాన్–ముంబై మ్యాచ్ ఫలితం కోసం వెయిట్ చేయాల్సిన పరిస్థితి. రాజస్థాన్ రాయల్స్ గెలిస్తే మాత్రం పంజాబ్ ప్లే ఆఫ్‌కు ముందే నిష్క్రమిస్తుంది.

197 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్‌ను ఆరంభంలోనే షమీ బెంబేలెత్తించాడు. ఇన్నింగ్స్ తొలి బంతికే ప్రియాన్ష్ ఆర్యను డకౌట్‌గా, రెండో ఓవర్లో కూపర్ కొన్నోలీ(18)ని క్లీన బౌల్డ్‌గా అవుట్‌చేశాడు. 22 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన పంజాబ్‌ను మరో ఓపెనర్ ప్రభ్ సిమ్రాన్ సింగ్(39 బంతుల్లో 69; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు)తో కలిసి కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(51 బంతుల్లో 101 నాటౌట్; 11 ఫోర్లు, 5 సిక్స్‌లు) గెలుపు దిశగా నడిపించాడు. ఇద్దరూ లక్నో బౌలర్లపై విరుచుకు పడుతూ మూడో వికెట్‌కు 140 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని అందించారు. ప్రభు సిమ్రాన్‌ను అర్జున్ అవుట్ చేయగా, శ్రేయాస్ చివరి వరకు క్రీజ్ లో నిలిచాడు. దీంతో పంజాబ్ 18 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి గెలుపందుకుంది.

అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన లక్నోకు పవర్‌ప్లేలోనే పంజాబ్ బౌలర్లు గట్టి షాక్ ఇచ్చారు. తొలి మ్యాచ్ ఆడుతున్న అర్షిన్ కులకర్ణి డకౌట్ కాగా, నికోలస్ పూరన్(2) మరోసారి నిరాశపరిచాడు. దీంతో 20 రన్స్‌కే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. కష్టాల్లో ఉన్న జట్టును ఆయుష్ బదోనీ తన మెరుపు బ్యాటింగ్‌తో ఆదుకున్నాడు. ముఖ్యంగా మార్కో జాన్సెన్ వేసిన పవర్‌ప్లే ఆఖరి ఓవర్లో 4, 6, 6, 2, 4 లతో ఏకంగా 24 పరుగులు సాధించాడు. కేవలం 18 బంతుల్లోనే 43 రన్స్ చేసిన బదోనీని చాహల్ కంగుతినిపించాడు. మరో ఎండ్‌లో ఓపెనర్ జోస్ ఇంగ్లిస్ పంజాబ్ బౌలర్లను వణికించాడు. నలుమూలలా షాట్లు ఆడుతూ కేవలం 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. మొత్తంగా 44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సులతో 72 పరుగులు చేశాడు. చివర్లో వచ్చిన ఇంపాక్ట్ ప్లేయర్ అబ్దుల్ సమద్ బౌండరీలతో విరుచుకుపడటంతో లక్నో 20 ఓవర్లలో 196 రన్స్ చేసింది.

ఎట్టకేలకు అర్జున్ తెండూల్కర్ షో

లక్నో: క్రికెట్ దిగ్గజం సచిన్ తెండ్కూలర్ తనయుడు అర్జున్ తెండూల్కర్‌కు ఎట్టకేలకు ఈ ఐపీఎల్ సీజన్‌లో ఆడడమే కాక అదరగొట్టాడు. లెఫ్టార్మ్ పేసర్ అయిన అర్జున్ పూర్తి కోటా 4 ఓవర్లు వేశాడు. 9 ఎకానమీతో 36 పరుగులిచ్చి ఓ వికెట్ పడగొట్టాడు. చివరి మ్యాచ్‌లో లక్నో తుది జట్టులోకి వచ్చిన అర్జున్ బ్యాటింగ్ లో 5 బంతులు ఎదుర్కొని 5 పరుగులు చేశాడు. ఆతర్వాత బౌలింగ్‌లో సత్తా చాటాడు. తొలి ఓవర్ మొదటి రెండు బంతులను డాట్స్ చేసిన అర్జున్... ఆ ఓవర్లో నాలుగు సింగిల్స్ మాత్రమే ఇచ్చి ఆకట్టుకున్నాడు. రెండో ఓవర్‌లో లయ తప్పి మాత్రం 15 పరుగులిచ్చినా.. మూడో ఓవర్లో జోరు మీదున్న ప్రభుసిమ్రాన్‌ను అద్భుత బంతితో ఎల్బీగా అవుట్ చేశాడు.

అర్జున్ తెండూల్కర్‌కు ఈ సీజన్‌లో ఇదే తొలి మ్యాచ్. కాగా ఇప్పటివరకు 6 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడాడు. మొత్తంగా 4 వికెట్లు తీశాడు. 2021 ఐపీఎల్ వేలంలో అర్జున్‌ను ముంబై ఇండియన్స్ 20 లక్షల బేస్ ధరకు దక్కించుకుంది. 2022లో 30 లక్షలకు ముంబై రిటేన్ చేసుకుంది. 2023 సీజన్‌లో కోల్‌కతాపై తొలి మ్యాచ్ ఆడే అవకాశం దక్కింది. సన్‌రైజర్స్‌పై తొలివికెట్ సాధించి జట్టు విజయంలో కీ రోల్ పోషించాడు. 2024 సీజన్‌లో ఒకే ఒక మ్యాచ్ ఆడాడు. 2025లో లక్నో సూపర్ జెయింట్స్‌కు మారినా ఈ సీజన్‌లో కానీ అర్జున్‌కు ఆడే అవకాశం రాలేదు.

75వేల మద్దతు స్థాయిని బ్రేక్ చేసిన బిట్‌కాయిన్

న్యూఢిల్లీ, మే 23: క్రిప్టోకరెన్సీ మార్కెట్‌లో బిట్‌కాయిన్ అత్యంత కీలకమైన 75వేల మద్దతు స్థాయిని శనివారం బ్రేక్ చేసింది. అంతర్జాతీయ క్రిప్టో మార్కెట్ మానిటరింగ్ సంస్థ ట్రేడింగ్ వ్యూ లైవ్ చార్ట్ ఆధారాల ప్రకారం బిట్‌కాయిన్ ప్రస్తుతం 74,678 వద్ద ట్రేడవుతోంది. ఇటీవలి కాలంలో సాధించిన గరిష్ఠ స్థాయిల నుంచి ఇది ఒక గమనించదగ్గ పతనంగా అంచనావేస్తున్నారు. గడచిన రోజులుగా బిట్‌కాయిన్ 77,000 నుంచి 78,000 రేంజ్‌లో గట్టి పట్టు సాధించడానికి ప్రయత్నించింది. మార్కెట్లో కొనుగోళ్ల మద్దతు గట్టిగానే కనిపించింది. శనివారం మాత్రం భారీ పతనం చవిచూసింది. ఈ మధ్యాహ్నం తర్వాత మార్కెట్ సెంటిమెంట్ ఒక్కసారిగా మారిపోయింది. 76,500 స్థాయిల వద్ద ఉన్న సపోర్ట్‌ను బ్రేక్ చేస్తూ ధర నేరుగా 74,250 వరకు పడిపోయింది. ప్రస్తుతం అక్కడ నుంచి స్వల్పంగా కోలుకుని 74,678 వద్ద కొనసాగుతోంది. గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితి మధ్య బిట్‌కాయిన్ ఒడుదొడుకులను ఎదుర్కొంటోంది. ఈ తాజా పతనానికి ప్రధానంగా మూడు కారణాలు కనిపిస్తున్నాయి.

అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక పరిణామాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు. పెద్ద పెద్ద సంస్థలు, ఇన్వెస్టర్లు తమ పెట్టుబడుల వ్యూహాలను మార్చుకోవడం. ఇటీవలి కాలంలో బిట్‌కాయిన్ దిగువ స్థాయిల నుంచి భారీగా పుంజుకోవడంతో, ట్రేడర్లు ఈ స్థాయిలో లాభాల

స్వీకరణకు మొగ్గు చూపడం వంటి కారణాలను చెప్పుకొస్తున్నారు. సాధారణంగా బిట్‌కాయిన్ పతనమైతే దాని ప్రభావం మొత్తం క్రిప్టో మార్కెట్‌పై పడుతుంది. లైవ్ వాచ్‌లిస్ట్ డేటా ప్రకారం బిట్‌కాయిన్ పతనం కారణంగా ఇథీరియం మైనస్ రేంజ్‌లోకి వెళ్లగా, మిగిలిన ప్రధాన ఆల్ట్‌కాయిన్స్ కూడా తీవ్ర విక్రయాల ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. దీనివల్ల గ్లోబల్ క్రిప్టో మార్కెట్ క్యాపిటలైజేషన్ కూడా కొంత మేర కుంచించుకుపోయింది.

ప్రస్తుత మార్కెట్ సెంటిమెంట్ కాస్త ప్రతికూలంగా ఉన్నప్పటికీ, సుదీర్ఘ కాలంలో డిజిటల్ అసెట్ గా బిట్‌కాయిన్‌కు ఉన్న క్రేజ్ కొనసాగుతుందని ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. స్వల్పకాలిక ట్రేడర్లు మార్కెట్ స్థిరీకరణ కోసం వేచి చూడాలని, ఇటువంటి సమయంలో ఎలాంటి భావోద్వేగ లేదా తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, రిస్క్ మేనేజ్‌మెంట్‌ను కఠినంగా పాటించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

సెంట్రల్ బ్యాంకులో ఆఫర్ ఫర్ సేల్

8శాతం వాటా విక్రయం

న్యూఢిల్లీ, మే 23: లాభదాయకతలేని ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకుల్లో వాటాలను తగ్గించుకునేప్రక్రియను కేంద్రం వేగవంతంచేసింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఒకటైన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కూడా ఆఫర్ ఫర్‌సేల్ పద్ధతిలో వాటాల్ని అమ్మేస్తుంది. శుక్రవారం రోజే నాన్ రిటైల్ ఇన్వెస్టర్లకు అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే ఇక్కడ ఇన్వెస్టర్ల నుంచి ఊహించని స్థాయిలో అదిరిపోయే రెస్పాన్స్ వస్తుండటంతో అదనంగా వాటా విక్రయించేందుకు సిద్ధమైంది. ముందుగా 4శాతం వాటానే విక్రయించాలని నిర్ణయించి మరో 4శాతం గ్రీన్ షూ ఆప్షన్ లేదా ఓవర్ సబ్‌స్క్రిప్షన్ ఆప్షన్ కింద ఉంచింది. ఇప్పుడు మంచిరెస్పాన్స్ లభించగా మిగతా 4శాతం వాటాను కూడా ఓఎఫ్ఎస్ కింద అంటే మొత్తం 8శాతం వాటాలను ఆఫర్‌ఫర్‌సేల్‌కింద విక్రయిస్తోంది. నాన్ రిటైల్ ఇన్వెస్టర్లకు షేర్లను విక్రయించేందుకు ఓఎఫ్ఎస్ ప్రక్రియ చేపట్టింది. ఇక్కడ మొత్తంగా 32.58 కోట్ల షేర్లను రిజర్వ్ చేయగా ఇలా అందుబాటులో ఉన్న షేర్లు 2 రెట్లకు మించి రెస్పాన్స్ వచ్చింది. మొత్తం 76.86 కోట్ల షేర్లకు బిడ్స్ దాఖలయ్యాయి. ముందురోజు క్లోజింగ్ ధర రూ. 33.92 తో చూస్తే చాలా తక్కువ ధరకే రూ. 31 నే ఫ్లోర్ ధరగా నిర్ణయించింది. మార్కెట్లో ఉన్న ధర కంటే కాస్త తక్కువకే షేర్లను కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పిస్తోంది. వారాంతంలో మాత్రం షేరు ధర దాదాపు 8 శాతం తగ్గి రూ. 31.22 వద్ద స్థిరపడింది. ఈనెల 25 రెగ్యులర్ ఇన్వెస్టర్లు లేదా రిటైల్ ఇన్వెస్టర్లకు ఓఎఫ్ఎస్ అందుబాటులో ఉంటుంది. సోమవారం రోజు షేర్లకు బిడ్స్ దాఖలు చేసేందుకు వీలుంటుంది. ముందుగా 4 శాతం వాటా 36.20 కోట్ల షేర్లు అందుబాటులో ఉంచగా, ఇప్పుడు మరో 4శాతం అంటే మొత్తంగా 72.41కోట్ల షేర్లను అందుబాటులోకి తెచ్చింది.

పెట్టుబడులకు లాంగ్‌టర్మ్ ఫండ్స్ మేలు

ముంబయి, మే 23: పెట్టుబడులకోసం స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రియల్ ఎస్టేట్, గోల్డ్, ఆర్బీఐ సేవింగ్స్ బాండ్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉంటాయి. బ్యాంక్ ఎఫ్‌డీలు, పోస్టాఫీస్ పథకాలు వంటివి రిస్క్ లేకుండానే మంచి రిటర్న్లు ఇస్తాయి. గోల్డ్, రియల్ ఎస్టేట్ వంటివి అనిశ్చితిలో ఉంటాయి. రిటర్న్లు నిలకడగా ఉండవు. వీటికి ప్రత్యామ్నాయంగా స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్లు ఉన్నాయి. ఇక్కడ పెట్టుబడులు పెట్టే వారి సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. రిస్క్ ఫ్యాక్టర్ ఎక్కువగానే ఉంటుంది. దానికి తగ్గట్లుగానే రాబడి కూడా ఆకర్షణీయంగా ఉంటుంది. ఇక్కడ చాలా వరకు లాంగ్ రన్ పెట్టుబడుల కోసమైతేనే ఇన్వెస్ట్ చేయడం మంచిది. స్వల్ప కాలంలో రిస్క్ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంటుంది. ఇప్పుడు మే నెలలో పెట్టుబడులు పెట్టేందుకు టాప్ మ్యూచువల్ ఫండ్స్ కొన్ని మార్కెట్‌కు వచ్చాయి. వీటి పెర్ఫామెన్స్ తెలుసుకునేందుకు ఇన్వెస్టర్లు మూడేళ్ల రాబడుల్ని ప్రాతిపదికగా తీసుకుంటారు.

యాక్సిస్ స్మాల్ క్యాప్ ఫండ్ 2013 నవంబరులో లాంఛ్ అయింది. గత మూడేళ్ల వ్యవధిలో ఇక్కడ సగటున వార్షిక ప్రాతిపదికన 24.5 శాతం రిటర్న్లు అందించింది. 2009 డిసెంబరులో లాంఛ్ అయిన ఎస్బీఐ స్మాల్ క్యాప్ ఫండ్ సగటున వార్షిక ప్రాతిపదికన 23.4 శాతం రాబడి అందించింది. కోటక్ స్మాల్ క్యాప్ ఫండ్ చూస్తే సగటున గత మూడేళ్లలో వార్షికంగా 25.1 శాతం రాబడి ఇచ్చింది. నిప్పన్ ఇండియా స్మాల్ క్యాప్ ఫండ్ వార్షిక ప్రాతిపదికన సగటున 31.6 శాతం రాబడి అందించింది.

టిసిఎస్ కొత్త విధానంపై ఉద్యోగుల్లో ఆందోళన

ముంబయి, మే 23: వరస లేఆఫ్స్‌తో టెక్ రంగంలో తీవ్రస్థాయి అనిశ్చితి నెలకొంది. ప్రస్తుతం దేశంలో అతిపెద్ద ఐటీ కంపెనీల్లో ఒకటైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ నిర్ణయం ఉద్యోగుల్లో ఆందోళన పెంచుతోంది. వేరియబెల్ పే విధానాన్ని మార్చి, ఆఫీస్ హాజరుతో లింక్ చేయడంపై ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 6లక్షల మంది ఉద్యోగులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇప్పటి వరకు వేరియబుల్ పే రూపంలో నెలవారీగా లేదా క్వార్టర్లీ వారీగా అందుతున్న మొత్తాన్ని ఇప్పటి నుంచి మంత్లీ పర్ఫామెన్స్ పేగా మార్చారు. దీంతో ఉద్యోగులు ఆఫీస్ హాజరు, ప్రాజెక్ట్ డిప్లాయ్‌మెంట్ ఆధారంగా నిర్ణయించనున్నారు. దీని కారణంగా ఆఫీస్ తక్కువగా వచ్చే ఉద్యోగులకు టేక్‌హోమ్ సాలరీ తగ్గే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు, ఈ ఏడాది టీసీఎస్ సాధారణంగా 5 శాతం నుంచి 8 శాతం వరకు జీతాలను పెంచినట్లు సమాచారం. మంచి పనితీరు కనబరిచిన ఉద్యోగులకు ఎప్లస్ కేటగిరీలో చేర్చి, 10 శాతం నుంచి 13 శాతం వరకు పెంచినట్లు తెలుస్తోంది. తక్కువ రేటింగ్ పొందిన వారికి కేవలం 2 శాతం నుంచి 3 శాతం వరకు మాత్రమే పెరిగినట్లు తెలుస్తోంది.

రూ.2 వాటా రూ.250కి కొనుగోలు

విప్రో బైబాక్ తేదీ ఖరారు

బెంగళూరు, మే 23: దేశంలోని అతిపెద్ద ఐటీ సంస్థ విప్రో ఇటీవల ఏప్రిల్‌లో 2025–26 ఆర్థిక సంవత్సరం క్యూ4 ఫలితాల్ని ప్రకటన సందర్భంలోనే షేర్ హోల్డర్లకు ఒక బంపర్ ఆఫర్ ప్రకటించింది. రూ.15 వేల కోట్ల విలువైన షేర్ బైబ్యాక్ ఆఫర్ చేయగా ఇప్పుడు దీనికి రికార్డ్ డేట్ ప్రకటించింది. 2026, జూన్ 5 ను రికార్డ్ డేట్‌గా నిర్ణయించింది. ఆతేదీ లోపు విప్రో షేర్లను కలిగి ఉంటే షేర్ బైబ్యాక్‌కు అర్హత సాధిస్తారు. విప్రో షేర్లను ఆ తేదీ లోపు కొనుగోలు చేసి డీమ్యాట్ ఖాతాలో ఉంచుకుంటే బైబ్యాక్‌కు అర్హత సాధిస్తారు. అర్హులైన షేర్ హోల్డర్లు ఇందులో టెండర్ ఆఫర్ ద్వారా పాల్గొనే అవకాశం లభిస్తుంది. ఈ మేరకు రికార్డు తేదీ గురించి స్టాక్ ఎక్స్ఛేంజీలకు విప్రో సమాచారం అందించింది. రూ. 2 ఫేస్ వాల్యూ (ముఖ విలువ) కలిగిన ఒక్కో షేరును రూ. 250 చొప్పున తిరిగి కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించింది. మొత్తం 60 కోట్ల షేర్లను టెండర్ ఆఫర్ ప్రాసెస్ ద్వారా విప్రోనే తిరిగి షేర్ హోల్డర్ల దగ్గరి నుంచి కొనుగోలు చేస్తుంది.

విప్రో షేరు ధర వారాంతపు సెషన్‌లో రూ. 203 వద్ద ముగియగా.. దాని కంటే సుమారు 25 శాతం వరకు అధిక ధర చెల్లించి తిరిగి షేర్లను కొనుగోలు చేస్తుండటం విశేషం. ఈ లెక్కన షేర్ హోల్డర్లకు స్వల్ప కాలంలో మంచి లాభాలు వచ్చే అవకాశం ఉంటుంది. జనవరి మార్చి త్రైమాసికంలో విప్రో లాభం కూడా 2 శాతం తగ్గింది. మరోవైపు ఐటీ స్టాక్స్‌లో ఒకవైపు తీవ్ర అమ్మకాల ఒత్తిడి పెరిగిన సమయంలో విప్రో ఇలా బైబ్యాక్ ప్రకటించడం గొప్ప విషయంగా మార్కెట్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. కంపెనీ తన సొంత వాటాలను బహిరంగ మార్కెట్ నుంచి లేదా ప్రస్తుత వాటాదారుల నుంచి నేరుగా తిరిగి కొనుగోలు చేసే ప్రక్రియనే షేర్ బైబ్యాక్ అంటారు. షేర్ బైబ్యాక్ ద్వారా కంపెనీ తన వద్ద ఉన్న మొత్తం షేర్ల సంఖ్యను తగ్గిస్తుందని చెప్పొచ్చు. ఇలా మార్కెట్లో షేర్ల సంఖ్య తగ్గడం వల్ల ఒక్కో షేరుపై వచ్చే ఆదాయం పెరుగుతుంది. ఇంకా కంపెనీనే అధిక ధర చెల్లించి తిరిగి కొనుగోలు చేయడం వల్ల వాటికి డిమాండ్ పెరిగి.. షేరు ధర మళ్లీ పెరిగే అవకాశం ఉంటుంది. డివిడెండ్ ద్వారా కంపెనీ తన లాభాల్ని షేర్ హోల్డర్లతో పంచుకునేందుకు ప్రత్యామ్నాయంగా షేర్ బైబ్యాక్ ఆప్షన్ ఎంచుకుంటుంది.

మైక్రోసాఫ్ట్‌ను వీడుతున్న మెహదీ

శాన్‌ఫ్రాన్సిస్కో, మే 23: ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌లో 35 ఏళ్లుగా పనిచేస్తున్న కీలక నిపుణుడు, కన్స్యూమర్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ యూసఫ్ మెహదీ తన పదవి నుంచి వైదొలుగుతున్నారు. ఉద్యోగులకు పంపిన ఒక అంతర్గత మెమోలో ఆయన తన నిర్ణయం వెల్లడించారు. మైక్రోసాఫ్ట్ చరిత్రలో అత్యంత సుదీర్ఘకాలం పని చేసిన వారిలో మెహదీ ఒకరు. వచ్చే ఏడాది జూన్ వరకు, మైక్రోసాఫ్ట్ తదుపరి ఆర్థిక సంవత్సరం ముగిసే వరకు ఆయన కంపెనీలో కొనసాగుతారు. ఈ సమయంలో ఏఐ ఆధారిత ఏజెంట్ల కోసం విండోస్‌ను పునర్ నిర్వచించడం, మైక్రోసాఫ్ట్ 365 వృద్ధి, వన్ కోపైలట్ విజన్‌ను ముందుకు తీసుకెళ్లడంపై దృష్టి సారిస్తానని తెలిపారు. సున్నితమైన మార్పు ప్రక్రియ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇంటర్న్‌గా ప్రస్థానం మొదలుపెట్టిన మెహదీ మైక్రోసాఫ్ట్ చరిత్రలో అనేక కీలక భాగమయ్యారు. విండోస్ 95, సెర్చ్ ఇంజిన్ బింగ్, ఎక్స్‌బాక్స్ వన్, విండోస్ 10, ఇటీవలి కోపైలట్ ప్లస్ పీసీల ఆవిష్కరణలలో ఆయన కీలకపాత్ర పోషించారు. మైక్రోసాఫ్ట్‌లో 35 ఏళ్ల అసాధరణ ప్రయాణం తర్వాత నా తదుపరి సాహసయాత్రను ప్రారంభించడానికి ఇదే సరైన సమయమని నిర్ణయించుకున్నట్లు మెహదీ తన మెమోలో పేర్కొన్నారు. సీఈఓ సత్య నాదెళ్ల నేతృత్వంలో మైక్రోసాఫ్ట్ ఏఐపై భారీగా దృష్టి సారిస్తున్న తరుణంలో జరుగుతున్న నాయకత్వ మార్పులలో భాగంగానే యూసఫ్ మెహదీ నిష్క్రమణను విశ్లేషకులు చూస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps